ప్రపంచానిక ఆఖరు ఘడియలు
రూ॥140/- పేజీలు:154
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★

సిబిఎస్‌ఇ పోర్టల్‌పై సైబర్ దాడి...

అవసరమైతే సాయుధ బలగాలు..
‘ఆపరేషన్ సిందూర్ 2.0’కూ రె‘డీ’

‘విశ్వగురువు’ ఏ ఒక్క పరీక్షనూ సరిగ్గా నిర్వహించడం లేదు 07

సంపుటి 09, సంచిక: 180 | ఆదివారం | 31-05-2026 | కరీంనగర్ Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00



ఉచిత విద్యుత్ రద్దుచేసినా..
మోటార్లకు మీటర్లు పెట్టినా..

వచ్చే ఎన్నికల్లో పోటీ చేయం

ఉచిత విద్యుత్ రద్దుచేయకపోతే, మీటర్లు పెట్టకపోతే బిఆర్‌ఎస్ పోటీనుంచి తప్పుకుంటుందా? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్

- రాజకీయ లబ్ధికోసమే కెసిఆర్, బిఆర్‌ఎస్ రైతుల ముసుగులో లైఫ్‌లైన్ కోసం యత్నిస్తున్నారు
- రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం
- కేంద్రం కేవలం ఎంఎస్‌పి ప్రకటించి వదిలివేసింది
- రాష్ట్రం కొనుగోలు చేసిన ధాన్యాన్ని కొనాలి.. లేనిపక్షంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బిజెపి నేతల ఇళ్లముందు పోస్తాం
- జర్నలిస్టులతో ‘ఇష్టాగోష్ఠి’లో సిఎం

తెలంగాణకు మహారాష్ట్ర నుంచి మోదీ వెయ్యి ఎకరాలు ఇప్పించలేరా?

ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు ముంపు కోసం తెలంగాణకు చెందిన 5 మండలాలను మోదీ ఎపికి ఇప్పించారు. ఇప్పుడు తుమ్మిడి హట్టి కోసం మహారాష్ట్ర నుంచి వెయ్యి ఎకరాలు తెలంగాణకు ఇప్పించ లేరా? చర్చల ద్వారా జల వివాదాలను రాష్ట్రాలు పరిష్కరించుకోవాలని మోదీ చెబుతున్నారు. మరి తాము మహారాష్ట్ర సిఎం అపాయింట్‌మెంట్ కోరినా రావడం లేదు. అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మోదీపై వత్తిడి చేయవచ్చు కదా?

– సిఎం రేవంత్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేసినా, మోటర్‌లకు విద్యుత్ మీటర్లు పెట్టినా వచ్చే ఎన్నికల్లో తాము పోటీచేయబోమని, తాము ఉచిత విద్యుత్ రద్దు చేయకపోతే, మీటర్లు పెట్టక పోతే బిఆర్‌ఎస్ పోటీ నుంచి తప్పుకుంటుందా? అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సవాలు విసి రారు. రాజకీయ లబ్ధి కోసమే కెసిఆర్ , బిఆర్‌ఎస్ రైతుల ముసుగులో లైఫ్‌లైన్ కోసం ప్రయత్నిస్తు న్నారని విమర్శించారు. రైతులు వాళ్ళను నమ్మ రని, స్వయంగా బాల్క సుమనే తాము రైతుల కోసం ధర్నా చేస్తే పది మంది రైతులు కూడా లేర న్నారని చెప్పారు. రైతులకు 24 గంటలు నాణ్య మైన ఉచిత విద్యుత్‌ను అందించేందుకు, పారద ర్శక విధానంలో ప్రభుత్వం విభాగాలు జవాబుదా రీతనంతో ఉండేందుకే రైతు డిస్కమ్ పేరుతో మూడవ డిస్కమ్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలి పారు. అసలు ఉచిత విద్యుత్ పేటెంటే కాంగ్రెస్ పార్టీదని, 1999 మ్యానిఫెస్టోలోనే ఈ అంశాన్ని పెట్టామని గుర్తు చేశారు. రైతుల నుంచి ప్రతి గింజా ధాన్యం కొనుగోలు

తరువాయి 8లో

సిపిఐ రాష్ట్ర కార్యాలయానికి మాజీ మావోయిస్టు అగ్రనేతలు

ప్రజాపక్షం/ హైదరాబాద్

అటవీబాట వీడి, జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టులను కమ్యూనిస్టులంతా మాతృ సంస్థ అయిన సిపిఐలో చేరాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివ రావు మరోసారి ఆహ్వానం పలికారు. మాజీ మావోయిస్టులు దేవ్‌జీ(టిప్పిరి తిరుపతి),మల్లా రాజిరెడ్డి(సంగ్రామ్), పుల్లూరి ప్రసాద్ రావు (చంద్రన్న) శనివారం సిపిఐ రాష్ట్ర కార్యాల యంలో సిపిఐ రాష్ట్ర నాయకత్వాన్ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సిపిఐ నేతలతో సమావేశమయ్యారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ కగార్ అపరేషన్‌కు వ్యతిరే కంగా సిపిఐ, సిపిఐ(ఎం), తదితర వామపక్షపా ర్టీలతో పాటు ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్య శక్తులు, మేధావులు అనేకమంది అనేక రూపా లలో ఆందోళన వ్యక్తం చేయడంతో పాటు అడ వుల్లో ఉన్న మావోయిస్టులు ప్రాణాలు కాపాడబ డాలని కోరుకున్నారు. ఎన్‌కౌంటర్ పేరుతో ఏమి చేస్తారో తెలియని భయానక పరిస్థితుల్లో పాత్రికే యులు సహా అందరూ ఆందోళన వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యం లోనే జన జీవన స్రవంతిలో కలిసి ఈ ముగ్గురు నేతలు కమ్యూనిస్టు పార్టీగా, కమ్యూనిజం పట్ల అభిమానం కలిగిన వారుగా సిపిఐ కార్యాలయా నికీ రావాలనుకున్నారని, అయితే అప్పుడు సమయం కుదరకపోవడంతో ఇప్పుడు వచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా తమ కార్యాలయా నికి వచ్చిన ఆ ముగ్గురికీ

తరువాయి 8లో

కర్నాటక సిఎల్‌పి నేతగా డికె

3వ తేదీన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం

బెంగళూరు : కర్ణాటక తదుపరి ముఖ్యమం త్రిగా డికె శివకుమార్ పగ్గాలు చేపట్టను న్నారు. శనివారం సాయంత్రం బెంగళూ రులో జరిగిన కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశంలో సిఎల్‌పి నేతగా డికె శివకు మార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ సిఎం సిద్ధరామయ్య డికె పేరును ప్రతిపా దించగా ఎమ్మెల్యేలంతా సమర్థించారు. దీంతో కర్ణాటక కాంగ్రెస్ సిఎల్‌పి నేతగా డికె శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎఐసిసి పరిశీలకులు కెసి వేణుగోపాల్, రణదీప్ సుర్జేవాలా ప్రకటించారు. అయితే కేవలం పది నిమిషాల్లోనే సిఎల్‌పి భేటీ ముగియడం గమనార్హం. సిఎల్‌పి నేతగా ఎన్నికైన తరువాత డికె శివ కుమార్ గవర్నర్ గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్‌ను కలి శారు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు. ఈ నేపథ్యంలో గవ ర్నర్ వారిని ఆహ్వానించారు. ఈ మేరకు శివకుమార్‌కు లేఖ రాశారు. జూన్ 3వ తేదీన సాయంత్రం 4.05 గంటలకు లోక్‌భ వన్ ఆవరణలో డికె పమాణ స్వీకారం చేయనున్నారు. కాగా, డికె శివకుమార్ శని వారం ఉదయం లోక్‌భవన్‌లో గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్‌తో భేటీ అయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబం ధించిన ఏర్పాట్లపైనే వీరిద్దరి మధ్య ప్రధా నంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఎందు కంటే, గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్ ఆది వారం ధర్మస్థలలో జరిగే ఉపరాష్ట్రపతి పర్య టనకు హాజరుకావాల్సి ఉంది. ఇందుకోసం ఆయన శనివారమే బెంగళూరు వెళ్తు న్నారు. గవర్నర్ అందుబాటులో ఉండరనే ఉద్దేశంతోనే,

తరువాయి 12లో

పట్టపగలే చిమ్మచీకట్లు!

రాజస్థాన్‌లో ఇసుక తుఫాన్ బీభత్సం

జైపూర్ : రాజస్థాన్‌లో ఇసుక తుఫాను బీభత్సం సృష్టించింది. చురు, బికనేర్ ప్రాంతాలను ఇసుక తుపాను అతలాకుతలం చేసింది. సునామీ తరహాలో భారీ ఈదురు గాలులతో నివాస ప్రాంతాలను ఇసుక ముంచెత్తింది. ఇసుక తుఫానుకు వాహ నదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తుఫాను ధాటికి పట్టపగలే చిమ్మచీకట్లు కమ్ముకున్నాయి. ఇసుక తుపాను అనంతరం కొన్నిచోట్ల భారీ వర్షం కురిసింది. రాజ స్థాన్‌లోని చురు, బికనేర్ ప్రాంతాల్లో వాతావరణం అకస్మా త్తుగా మారిపోయింది. ఆకాశాన్ని భారీ ధూళి మేఘాలు కమ్మేయడంతో పట్టపగలే రాత్రిని తలపించింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో భయంకరమైన ఇసుక తుఫాను విరు చుకుపడింది. సుడిగాలిలా చెలరేగిన భారీ ధూళి మేఘాలు ఆకాశాన్ని పూర్తిగా కప్పేశాయి. విపరీతమైన వేగంతో గాలులు వీయడంతో వాహనాల

తరువాయి 8లో

ఉదయమే రాష్ట్ర అవతరణోత్సవాలు

ప్రజాపక్షం/హైదరాబాద్

మండుటెండల కారణంగా ఈసారి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉదయం పూట నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారు లను ఆదేశించారు. జూన్ 2న పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే వేడుకలను ఉదయం 8.30 గంటలకే ప్రారం భించేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. జాతీయ పతాకావిష్కరణతో పాటు అవతరణ ఉత్సవ కార్యక్ర మాలను గంటన్నర వ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా వేడుకలకు హాజ రయ్యే అతిథులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

హరీశ్‌రావు బిఆర్‌ఎస్‌లో ఉండరు

- కల్వకుంట్ల కుటుంబం అరెస్టు మోదీ చేతిలోనే ఉంది
- నేను, మహేశ్‌గౌడ్ కాంబిషన్‌లోనే 2029ఎన్నికలకు పోతాం
- సిబిఎస్‌ఇ ఫలితాలపై కెటిఆర్ ఎందుకు మాట్లాడడం లేదు
- గ్లోబరీనా కెటిఆర్ బినామీ కాబట్టే మౌనం
- ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

08

బిఆర్‌ఎస్ నేత బాల్క సుమన్ అరెస్ట్

- సింగరేణిపై వివాదాస్పద వ్యాఖ్యలు : కేసు నమోదు
- తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత

ప్రజాపక్షం/హైదరాబాద్

బిఆర్‌ఎస్ మాజీ ఎంఎల్‌ఎ బాల్క సుమన్‌ను హైదరాబాద్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. తెలంగాణ భవన్ వద్ద సుమన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉదయం నుంచి హైడ్రామా తరవాత ఎట్టకేలకు పోలీసులు సుమన్‌ను ఉద్రిక్త వాతావరణంలో అదుపులోకి తీసుకుని నాంపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఇటీవల సింగరేణిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యల కారణంగా పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. తనను జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ నిర్ణయించారని ఎంఎల్‌ఎ బాల్క సుమన్ అన్నారు. అరెస్ట్‌కు ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తనపై రాజకీయ కక్ష సాధిస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తనపై 250కి పైగా కేసులు పెట్టారని,

తరువాయి 8లో

- ఇరాన్‌తో ప్రాథమికంగా కుదిరిన అవగాహనా ఒప్పందంపై రెండు గంటలు చర్చలు.. నిర్ణయం శూన్యం
- అణ్వాయుధం ఉండకూడదు, మందుపాతరలు తీసేయాలని డిమాండ్
- ట్రంప్ వ్యాఖ్యలు సత్యాసత్యాల సమ్మేళనం
- హామీలపై నమ్మకం లేదు, కార్యాచరణ కావాలి : ఘాలిబాఫ్

ట్రంప్ ఊగిసలాట

వాషింగ్టన్/టెహ్రాన్ : ఇరాన్‌తో ప్రాథమికంగా కుది రిన అవగాహనా ఒప్పంద పత్రం (ఎంఒయు) ప్రతి పాదనపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రెండు గంటలసేపు సిత్యుయేషన్ రూమ్‌లో ముఖ్య సహాయ కులతో సంభాషణలు జరిపారు. కానీ ఎలాంటి నిర్ణయం లేకుండానే ఈ సమావేశం ముగిసిందని వైట్‌హౌస్ వర్గాలు శనివారం మధ్యాహ్నం ప్రకటిం చాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించి ఇరాన్‌ను విశ్వసించి ఓడరేవులపై దిగ్బంధనం ఎత్తివే యాలా? వద్దా? ఎంఒయు ముసాయిదాపై ముందుకు వెళ్ళాలా? వద్దా? అని ట్రంప్ ఎటూ పాలుపోని సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ చర్చల్లో నిలబడలేక ట్రంప్ క్రమంగా పట్టు సడలి దిగ జారిపోతున్నారని మీడియాలో ఒక వర్గం వ్యాఖ్యా నించింది. చిట్టచివరగా ఒక కృతనిశ్చయం తీసుకోవ డంపై ట్రంప్ ఆలోచిస్తున్నారని ఈ విషయాలపై వ్యాఖ్యానించడానికి ఎలాంటి అధికారాలు లేని వైట్ హౌస్ సీనియర్ అధికారి ఒకరు చెప్పినట్లు పిటిఐ వార్తాసంస్థ పేర్కొంది. ఇరాన్ అణ్వాయుధాన్ని అడ్డు కోవడానికి ట్రంప్ గీసుకున్న రెడ్‌లైన్స్‌కు అనుగు ణంగా సంతృప్తి చెందితేనే ఒప్పందాన్ని ఆయన ఖరారు చేస్తారన్నారు. తాత్కాలిక ఒప్పందంపై అమెరి కా–ఇరాన్ సంప్రదింపుకర్తలు కొన్ని నిబంధనలకు కట్టుబడ్డారని అసోసియేటెడ్ ప్రెస్ సహా కొన్ని ఇతర అంతర్జాతీయ మీడియా సంస్థలు ప్రచారం చేసిన మరునాడు ఉన్నతస్థాయి సంభాషణలను ట్రంప్ ధృవీకరించారు. ‘‘హోర్ముజ్ జలసంధిలో ఇరువైపులా నౌకల రాకపోకలకు ఎలాంటి సుంకాలు వసూలు చేయకూడదు, ఇది అంతర్జాతీయస్వేచ్ఛావాణిజ్య ప్రాంతంగా ఉండాలి,ఎప్పటికీ అణ్వాయుధాన్ని లేదా అణుబాంబును కలిగి ఉండబోమని ఇరాన్ అంగీకరించాలి,అంతర్జాతీయంగా నౌకల రాకపోకల నిమిత్తం జలసంధిని తప్పనిసరిగా తెరవాలి,జలసం ధిలో పెట్టిన మందుపాతరలు తొలగించాలి’’ అని సోషల్ మీడియాలో ట్రంప్ కోరారు. శుద్ధిచేసిన యురేనియంను నాశనం చేసేందుకు అమెరికాను ఇరాన్ అనుమతించాలని అప్పటివరకూ విదేశీ బ్యాంకుల నుండి

తరువాయి 12లో

సియుఇటి(యుజి) పరీక్షలో సాంకేతిక లోపం

కొన్ని కేంద్రాల్లో పరీక్ష ఆలస్యం : ఎన్‌టిఎ

న్యూఢిల్లీ : దేశంలో నిర్వ హించిన మరో పరీక్ష వివా దాస్పదమైంది. ఇప్పటికే నీట్ పరీక్ష పేపర్ లీక్, 12వ తరగతి బోర్డు పరీ క్షకు ఆన్‌స్క్రీన్ మార్కింగ్ సిస్టమ్ (ఒఎస్‌ఎం)ను ప్రవే శపెట్టడంతో విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొం టుండడంపై ప్రతిపక్ష పార్టీలు కేంద్రాన్ని నిలదీస్తున్నాయి. ఈ తరుణంలో శనివారం భారతదేశ వ్యాప్తంగా అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించే సియుఇటి(యుజి)– 2026 పరీక్ష సాంకేతిక లోపం కార ణంగా కొన్ని కేంద్రాలలో ఆలస్యమైందని జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టిఎ) తెలిపింది. ఈ సమస్యను పరిష్కరించా మని, ఏ అభ్యర్థికీ నష్టం జరగకుండా ఉండేందుకు పూర్తి అదనపు సమయంతో పరీక్ష

తరువాయి 8లో

భారీ ఉగ్రకుట్ర భగ్నం

- దావూద్ నెట్‌వర్క్, ఐఎస్‌ఐ ముఠాకు చెందిన 9 మంది అరెస్ట్
- ముష్కరుల నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు, హ్యాండ్ గ్రెనేట్లు, పేలుడు పదార్థాల స్వాధీనం

న్యూఢిల్లీ : ఢిల్లీ పోలీసులు శనివారం భారీ ఉగ్రకుట్నను భగ్నం చేశారు. అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీరం నెట్ వర్క్, పాక్ గూఢచార సంస్థ ఐఎస్‌ఐతో సంబంధమున్న 9 మందిని అరెస్టు చేశారు. ఆ ముష్కరుల నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు, హ్యాండ్ గ్రెనేడ్లు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. వీరు దేశ రాజధానిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, రక్షణ స్థావరాలతో సహా ప్రముఖ మతపరమైన ప్రదేశాలపై ఉగ్రదాడులు చేయడానికి కుట్ర పన్నినట్లు గుర్తించారు.

దేశ రాజధానిలో ఉగ్రదాడులకు ప్లాన్

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, దేశ రాజధాని ఢిల్లీలో ఉగ్రదాడులు చేయాలనే లక్ష్యంలో ఐఎస్‌ఐ ఇదంతా చేసింది. ఈ ఉగ్రవాదుల ముఠా

తరువాయి 12లో

ప్రధాని మోదీతో మార్కో రుబియో (ఫైల్)

- మోదీ దాచిన నిజాన్ని బయటపెట్టిన అమెరికా
- భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం
- ఐదేండ్లలో అగ్రికల్చర్, పాడి, పౌల్ట్రీ,ఐటీ రంగాలు కుదేలు
- రోడ్డున పడనున్న కోట్లాది మంది రైతులు

రూ. 47,75,000 కోట్ల దిగుమతులకు

రహస్య డీల్..!

ప్రజాపక్షం/హైదరాబాద్

రానున్న ఐదేళ్లలో రైతుల పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) అనే పదమే మనకు వినిపించదు. రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ఖరీదు చేసే అవస రమే లేదు. మా పంట ఉత్పత్తులు కొనండి అనే రైతుల నుంచి ఎలాంటి డిమాండ్ రానేరాదు..అవును ఇదంతా నిజమే! అసలు రైతు అనే వాడే ఉండడు. రైతే కాదు ఐటి ఉత్పత్తుల తయారీదారులు, హార్డ్‌వేర్ తయారీ దారులు, పౌల్ట్రీ పరిశ్రమలు, పాడి పరిశ్రమలు కూడ దాదాపు కనుమరుగవుతాయి. దీని కంతటికి కారణం ఇటీవల దేశ ప్రధాని నరేంద్రమోదీ అమెరికాతో అవగాహన కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందమే కారణం. దీని కార ణంగానే కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మొక్కజొన్నలను దేశ వ్యాప్తంగా ఏ రాష్ట్రంలో కూడా కొనుగోలు చేయ లేదు. మన తెలంగాణ రాష్ట్రంలో కూడా పత్తి పరిస్థితి ఇలాగే ఉంది. ఐదేళ్లలో అమెరికా నుంచి రూ.47,75,000 కోట్ల విలువైన గూడ్స్‌ను భారత్ ఖరీదు చేయాలని వాణిజ్య ఒప్పంద సారాంశం. ఈ విషయం అమెరికా స్వయంగా ప్రకటించింది. ఇటీవల అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబియో మోదీని కలిశాడు. కలిసిన తర్వాత ట్విట్టర్‌లో ఒక పోస్ట్ చేశాడు. ఇందులో కొన్ని ఫోటోలు కూడా పెట్టాడు. ఈ వాణిజ్య ఒప్పందం కోసం అమెరికన్ అధికారులు ఎంత కష్ట పడ్డారు, అవన్నీ చెప్తూ వాళ్లని

తరువాయి 8లో

భూగర్భ జలాలు అడుగంటుతున్నాయ్

- హనుమకొండ జిల్లా నడికూడలో 11.60 మీటర్ల లోతుకు నీరు
- సంగెం తీగరాజు పల్లెలో 12.39మీటర్లకు పడిపోయిన వాటర్ లెవల్

ప్రజాపక్షం/హనుమకొండ

వేసవి ఉష్ణోగ్రత్తలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఓ వైపు ఎండలు, మరో వైపు జనావసరాలు, వ్యవసాయ అవసరాల కోసం బావులు, బోరుబావుల నుంచి నీటిని తోడేస్తుండ టంతో భూగర్భజలాలు క్రమంగా తగ్గుతున్నాయి. పలు చోట్ల భూగర్భ జలాలు అడగంటుతు న్నాయి. వరంగల్ జిల్లాలో సగటున 6.27మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉండగా, ఈ ఏడాది ఫిబ్రవరి నెల(4.86)తో పోల్చితే 1.41 మీటర్లు భూగర్భ జలాలు తగ్గాయి. వరంగల్ జిల్లా సంగెం మండలంలోని తీగరాజు పల్లెలో

తరువాయి 12లో

చరిత్రను మోసిన శ్రమజీవులు..



ప్రాచీన నాగరికతలను గుర్తుచేసే తొలి దృశ్యం మన కళ్లముందు నిలిచేది వారి భవ్య నిర్మాణాలే. ఆకాశాన్ని తాకే పిరమిడ్లు, సుశ్రుతమైన నగర ప్రణాళికలు, నదులను నియంత్రించిన కాలువలు, శతాబ్దాలుగా నిలిచిన దేవాలయాలు. కానీ ఈ గొప్ప నిర్మాణాల వెనుక ఉన్న నిజమైన శక్తి ఎవరు? రాజుల ఆజ్ఞలా? దేవతల కృపలా? కాదు. వాటి వెనుక నిలిచింది సాధారణ కార్మికుడి శ్రమ. చరిత్ర పుస్తకాలు తరచూ పాలకుల పేర్లను మాత్రమే గుర్తుపెడతాయి. కానీ, నిజానికి నగరాలను నిర్మించింది, నీటిని మళ్లించింది, రాళ్లను మోసింది సామాన్య ప్రజలే. వారి చేతులే ప్రాచీన ప్రపంచానికి శరీరాన్ని ఇచ్చాయి. ఈజిప్టు నాగరికతను తీసుకుంటే, పిరమిడ్లు ఇప్పటికీ మానవ మేధస్సుకు సవాలుగా నిలుస్తున్నాయి. అయితే ఇవి వేలాది బానిసల చేత నిర్మాణమైందనేది అపోహ. వాస్తవానికి, ఈ నిర్మాణాలలో పాల్గొన్నవారు శిక్షణ పొందిన ఈజిప్టియన్ కార్మికులే. వారు సమాజ సేవగా లేదా కాలానుగుణంగా పని చేశారు. వారికి ఆహారం, వేతనం, నివాస సౌకర్యాలు ఉండేవి. రాయి ముక్కలను కొట్టి, తరలించి, అమర్చిన ప్రతీ క్షణం వారి శారీరక శ్రమతో పాటు గణిత, ఇంజనీరింగ్ అవగాహన కూడా దాగి ఉంది. పిరమిడ్లు ఫరోల సమాధులే కావచ్చు, కానీ అవి కార్మికుల నైపుణ్యానికి నిలువెత్తు సాక్ష్యాలు.

మెసపోటేమియా నాగరికతలో నదీ నియంత్రణే జీవనాధారం. టైగ్రిస్–యూఫ్రేటిస్ నదులు వరదలతో పాటు సంపదను కూడా తెచ్చేవి. కానీ ఆ సంపదను ఉపయోగపడేలా చేయడం కార్మికుల పని. కాలువలు తవ్వడం, డైక్స్ నిర్మించడం, నీటిపారుదల వ్యవస్థలను శుభ్రపరచడం వంటి పనులన్నిటికీ నిరంతర శ్రమ అవసరం. ఒక కాలువ పనిచేయకపోతే పంటలు నాశనం, నగరాలు ఆకలితో అలమటించేవి. కాబట్టి మెసపోటేమియా నాగరికత నిలబడిందంటే, అది కార్మికుల చెమటతోనే.

సింధు లోయ నాగరికత అయితే శ్రమకు మరో రూపాన్ని చూపిస్తుంది. వ్యవస్థబద్ధత. మోహెంజోదారో, హరప్పా వంటి నగరాలు ఫైర్‌బేక్‌డ్ ఇటుకలతో నిర్మించబడ్డాయి. ఒకే కొలతల ఇటుకలు, సూటిగా వెళ్లే వీధులు, అత్యాధునిక మురుగునీటి కాలువలు, ప్రజా స్నానాల గృహాలు వంటివన్నీ యాదృచ్ఛికంగా ఏర్పడలేదు. ఇటుకలు తయారు చేసిన కార్మికులు, వాటిని అమర్చిన నిర్మాణ కార్మికులు, నగర ప్రణాళికను అమలు చేసిన శ్రమజీవుల సమన్వయం వల్లే ఇది సాధ్యమైంది. ఇక్కడ రాజభవనాల కన్నా ప్రజా మౌలిక వసతులకే ప్రాధాన్యం ఇవ్వడం, కార్మిక శ్రమ విలువను స్పష్టంగా చూపిస్తుంది.

ఈ మూడు నాగరికతల్లో ఒక సత్యం స్పష్టంగా కనిపిస్తుంది. అదేమిటంటే, భవనాలు రాళ్లతో కట్టబడ్డా, వాటిని నిలబెట్టింది మనుషుల శ్రమే. చరిత్రలో శ్రమజీవుల పేర్లు మిగలకపోయినా, వారి పని మిగిలింది. ప్రతి దేవాలయంలో, ప్రతి కాలువలో, ప్రతి నగర వీధిలో.. వారి అడుగుల ముద్ర ఉంది. అందుకే, ప్రాచీన చరిత్రను అర్థం చేసుకోవాలంటే రాజుల కిరీటాలకన్నా, కార్మికుల చేతుల్ని చూడాలి. ఎందుకంటే నాగరికతలను కలలు కన్నవారు పాలకులైతే, వాటిని నిజం చేసినవారు శ్రమజీవులే.

నాగరికతను నిలబెట్టిన సామాన్యుల జీవనశ్రమ

ప్రాచీన నాగరికతలను మనం సాధారణంగా రాజభవనాలు, దేవాలయాలు, యుద్ధాలు, శిలాశాసనాల ద్వారానే గుర్తిస్తాం. కానీ ఈ భవ్య రూపాల వెనుక ఒక నిశ్శబ్దమైన, నిరంతర ప్రవాహం ఉంది.అదే సామాన్యుల దైనందిన జీవితం. వ్యవసాయం, మత్స్యకార్యం, పశుపోషణ వంటి సాధారణంగా కనిపించే వృత్తులే నాగరికతల సాంస్కృతిక కొనసాగింపుకు మూలస్తంభాలయ్యాయి. ప్రతి సమాజంలోనూ రైతు ఉదయం భూమిని దున్నడం, విత్తనాలు చల్లడం, పంట కోయడం వంటి చర్యల్లో నిమగ్నమవుతాడు. అవి ఆహార ఉత్పత్తి చర్యలు. అదే సమయంలో, కాలచక్రానికి అనుగుణంగా ఏర్పడిన సంస్కృతి చిహ్నాలు కూడా. పంటకాల్లాలు పండుగలయ్యాయి..వర్షాలు ప్రార్థనలయ్యాయి.. కోత ఉత్సవాలు సామూహిక ఆనందాలయ్యాయి... ఈ విధంగా వ్యవసాయం మతం, ఆచారం, కళ్లీ కలగలసి, ఒక జీవన విధానంగా మారింది. అదే విధంగా, నదులు, సముద్రాల ఒడ్డున నివసించిన ప్రజల జీవితం మత్స్యకారంతో ముడిపడి ఉండేది. చేపల వేటకు వెళ్లడం, పడవలు తయారు చేయడం, వలలు నేయడం వంటి పనులు తరతరాలుగా సంక్రమించిన నైపుణ్యాలు. ఈ వృత్తుల ద్వారా ఆహారం మాత్రమే కాదు, కథలు, పాటలు, విశ్వాసాలు కూడా తరలాయి. నదులు ప్రవహించినట్లే, సంస్కృతి కూడా ఒక తరం నుంచి మరో తరానికి ప్రవహించింది. పశుపోషణ మరో కీలక ఆధారం. గోవులు, గొర్రెలు, మేకలు కేవలం ఆహారానికి మాత్రమే గాక, వస్త్రాలకు, వ్యవసాయానికి, మారక వాణిజ్యానికి కూడా అవసరమయ్యాయి. పశువులతో ముడిపడిన పూజలు, ప్రతీకలు, కథలు అనేక నాగరికతల్లో కనిపిస్తాయి. ఇవి మనిషి–ప్రకృతి మధ్య ఉన్న సన్నిహిత సంబంధానికి నిదర్శనాలు. ఈ సాధారణ జీవన కార్యకలాపాలే సమాజాన్ని నిలబెట్టాయి. యుద్ధాలు వచ్చినా, రాజులు మారినా.. పొలం దున్నడం ఆగలేదు, చేపల వేట నిలవలేదు, పశుపోషణ కొనసాగింది. అందుకే నాగరికతలు పూర్తిగా కూలిపోకుండా, రూపం మార్చుకుని ముందుకు సాగగలిగాయి. చరిత్రలో సామాన్యుల పేర్లు అరుదుగా నమోదయ్యాయి. కానీ వారి జీవన విధానం, వారి ఆచారాలు, వారి శ్రమే సంస్కృతిని నిలిపాయి. వారు లేకపోతే దేవాలయాల్లో పూజలు ఉండేవి కావు, నగరాల్లో జీవం ఉండేది కాదు. అందుకే, సాంస్కృతిక నిరంతరత్వం అనేది రాజుల నిర్ణయాల వల్ల కాదు.. సామాన్యుల దైనందిన శ్రమ వల్ల సాధ్యమైంది. నాగరికతకు ప్రాణం పోసింది వారు. ఇది చరిత్రలో తరచూ కనిపించని సత్యం, కానీ మారని నిజం.

'ఇయర్‌లోబ్' ప్రయోజనం ఏమిటి?

మన చెవిలో కనిపించే మృదువైన దిగువ భాగాన్ని శాస్త్రీయ భాషలో 'ఇయర్‌లోబ్' అంటారు. ఇది చెవిలోని కార్టిలేజ్ భాగంలా గట్టిగా కాకుండా, మృదువైన కొవ్వు, చర్మంతో ఏర్పడిన నిర్మాణం. కాగా, ఈ ఇయర్‌లోబ్‌కు నిజంగా ప్రత్యేకమైన జీవశాస్త్ర ప్రయోజనం ఉందా? లేదా అనే ప్రశ్న చాలాకాలంగా శాస్త్రవేత్తలను వేధిస్తున్నది. కొంతమంది శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం ఇయర్‌లోబ్‌కు స్పష్టమైన లేదా అవసరమైన జీవశాస్త్ర కార్యం లేదు. చెవి పైభాగంలో ఉన్న పిన్నా, చెవి రంధ్రం, లోపలి శ్రవణ వ్యవస్థ అనేవే చెవిలో ప్రధానంగా శబ్దాన్ని స్వీకరించే భాగాలు. ఇవే శబ్ద తరంగాలను మెదడుకు పంపుతాయి. ఈ ప్రక్రియలో ఇయర్‌లోబ్‌కు ప్రత్యక్ష పాత్ర దాదాపుగా ఏమీ ఉండదు. అయితే ఇయర్‌లోబ్ పూర్తిగా పనిలేనిదని చెప్పడం కూడా కష్టమే. ఈ భాగంలో రక్తనాళాలు, నాడి ముగింపులు (నెర్వ్ ఎండింగ్స్) ఎక్కువగా ఉంటాయి. అందువల్ల స్పర్శకు ఇది చాలా సున్నితంగా స్పందిస్తుంది. కొన్ని పరిశోధకులు దీనిని సామాజిక లేదా భావోద్వేగ పరమైన పరస్పర చర్యల్లో చిన్న పాత్ర పోషించే నిర్మాణంగా చూస్తారు. ఉదాహరణకు, మానవ సంబంధాలలో స్పర్శ లేదా సన్నిహిత సమయంలో ఈ భాగం స్పందించవచ్చు. మరొక కోణం కూడా ఉంది. జీవ పరిణామ శాస్త్రం ప్రకారం మన శరీరంలోని కొన్ని నిర్మాణాలు గతంలో ఉపయోగకరంగా ఉండి, ఇప్పుడు పెద్దగా అవసరం లేకపోయినా ఇంకా కొనసాగుతుంటాయి. ఇలాంటి నిర్మాణాలను కొన్నిసార్లు 'వెస్టిజియల్ స్ట్రక్చర్స్' అని పిలుస్తారు. కొంతమంది శాస్త్రవేత్తలు ఇయర్‌లోబ్‌ను కూడా ఈ వర్గానికి చెందినదిగా భావించే అవకాశం ఉందని సూచిస్తారు, అయితే దీనిపై పూర్తిగా ఏకాభిప్రాయం లేదు. ఇది పూర్తిగా పనిలేని భాగం అని ఖచ్చితంగా ఎవరూ నిర్ధారించలేదు. మన శరీర నిర్మాణం ఎలా పరిణామం చెందిందో అర్థం చేసుకోవడానికి ఇది ఆసక్తికరమైన ఉదాహరణగా నిలుస్తుంది.

– బిఎస్ఎస్ మైత్రేయి

ఈ ఏడాది దేశానికి గడ్డుకాలం

కష్టాలు కలిసికట్టుగా వస్తాయన్నది నానుడి. వ్యక్తుల జీవితాల్లో అయినా, దేశ ప్రస్థానంలో అయినా ఇది యదార్థం అన్నట్లుంది ఈ ఏడాది మన దేశం పరిస్థితి. జిడిపి వృద్ధిలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో నాల్గవ స్థానానికి చేరాం. మరికొద్ది సంవత్సరాల్లో మూడోస్థానానికి చేరతాం అని ఊకదంపుడు ఉపన్యాసాలతో, ప్రపంచంలో కేంద్రస్థానానికి చేరుతున్నాం – అదే 2047 వికసిత్ భారత్ గమ్యం అని – నరేంద్ర మోదీ ప్రభుత్వం తమ వైఫల్యాలను ఆకర్షణీయ నినాదాలతో కప్పిపుచ్చుకుంటూ ప్రజలను భ్రమల్లో ముంచుతున్నది. 12 సంవత్సరాల బిజెపి పరిపాలన దేశాన్ని ముందుకు తీసుకుపోకపోగా – ఒక అడుగు ముందుకు, రెండడుగులు వెనక్కు అన్నట్లుగా సాగుతోంది. దేశ జనాభాలో మెజారిటీ, సంపద సృష్టించే కార్మిక–కర్షకులు ఇతర శ్రమజీవులు తమ హక్కులు, న్యాయమైన కోర్కెలకోసం ఎన్ని ఆందోళనలు చేసినా చెవికెక్కించుకోని ప్రభుత్వం వ్రేళ్లపై లెక్కించదగిన కార్పొరేట్లకు ఎర్రతివాచీ స్వాగతాలతో – పన్నుల తగ్గింపు, బ్యాంకులకు ఎగవేసిన లక్షల కోట్ల రుణా లు రద్దు, ప్రభుత్వరంగం ధ్వంసం, మౌలిక వసతుల కాంట్రాక్టులు అప్పగింత వగైరా బహుమానాలతో దేశాభివృద్ధిని మహా కోటీశ్వరుల సృష్టిలో పరుగులు పెట్టిస్తున్నది. ప్రజాస్వామ్యం, పౌరస్వేచ్ఛల విషయంలో ప్రజలపై ఉక్కుపాదం మోపుతోంది. మతం పేరుతో సమాజాన్ని విభజిస్తున్నది. ప్రతిదానికీ 'దేశభక్తి' అద్ది విమర్శకుల గొంతు నొక్కుతున్నది. మరోవైపున, అమెరికా, ఇజ్రాయెల్ అనుకూల విధానం వల్ల వాటి దుందుడుకు, యుద్ధోన్మాద చర్యల ను కనీసం తప్పుపట్టలేని దుస్థితిలో దేశాన్ని పడేసింది మోదీ ప్రభుత్వం. ఇంధన సంక్షోభం, ఆర్థిక వ్యవస్థపై ద్రవ్యోల్బణ ఒత్తిడి గత మూడు మాసాల్లో ఈ ప్రభుత్వ డొల్లతనాన్ని బట్టబయలు చేసింది. కష్టాల్లో ఉన్న దేశాన్ని ఈ సంవత్సరం వర్షపాతం లోటుతో కరువు వెన్నంటే ప్రమాదం పొంచి ఉన్నట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండి) తాజా నివేదిక వెల్లడించింది.

ఇరాన్‌పై అమెరికా దురహంకార యుద్ధం తెచ్చిపెట్టిన ఇంధన సంక్షోభం కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ గత మూడు మాసాలుగా తీవ్రమైన ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు చవిచూస్తున్నది. అన్ని రంగాలు ఒత్తిడిలో ఉన్నాయి. నిరుద్యోగం పెరుగుతున్నది, ధరలు పెరిగి నిజవేతనాలు క్షీణించాయి. జీవన వ్యయం రోజురోజుకీ పెరుగుతున్నది. ఇప్పుడు మూడేళ్ల విరామం తర్వాత వర్షలోటు హెచ్చరిక అదనపు ఆందోళన కలిగిస్తోంది. మన దేశ వ్యవసాయంలో 70 శాతం వర్షాధారమే అయినందున ఇది మరింత ఆందోళనకరం. భూగర్భ జలాలు, ఉపరితల జలవనరులకు కూడా వర్షమే ఆధారం. ప్రస్తుతం తటస్థ ఎల్‌నినో – దక్షిణ ప్రాంత పరిస్థితులు ఈక్వటోరియల్ పసిఫిక్ ప్రాంతంలో ఎల్‌నినో పరిస్థితుల దిశగా పరివర్తన చెందుతున్నాయి. నైరుతి రుతుపవనాల సీజన్‌లో ఎల్‌నినో పరిస్థితులు అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఐఎండి తాజా వాతావరణ జోశ్యాలు చెబుతున్నాయి. ఏప్రిల్ 13 నాటి అంచనాలో ఐఎండి వర్షపాతం దీర్ఘకాల సగటులో 92 శాతంగా – అంటే దాదాపు సాధారణంగా అంచనా వేసింది. అయితే మారిన పరిస్థితుల ప్రకారం ఇప్పుడు దేశం మొత్తంమీద 2శాతం తక్కువ వర్షపాతాన్ని అంచనా వేసింది. అంటే దేశం దుర్భిక్షం బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మోదీ జమానాలో ఐఎండి 2016 నుంచి తన నివేదికల్లో "దుర్భిక్షం" అనే మాటను వాడటం విర మించుకుంది. "లోటు, ఎక్కువ లోటు వర్షపాతం" అనే పదాలు వాడుతోంది. పదాలు మార్చినంతమాత్రాన ప్రభావం, ప్రభుత్వ బాధ్యత తగ్గదు కదా? లోటువర్షపాతం ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తుంది, ఆర్థిక వ్యవస్థపై ప్రతికూలత చూపుతుంది కాబట్టి ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవటం అవసరం.

మే 26వ తేదీకి దేశంలోకి ప్రవేశిస్తాయని భావించిన రుతుపవనాలు ఇంకా సముద్రంలోనే ఉన్నాయి – మరో వారం రోజులు పడుతుందని అంచనా. ఎల్‌నినో కొత్త కాదు అనేక పర్యాయాలు ఆ స్థితిని, దుర్భిక్షాన్ని దేశం చూసింది. అందువల్ల ప్రభుత్వం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవటం ప్రారంభించాలి – ఎందుకంటే రుతుపవనాల కదలిక, లోటు వర్షపాతం ఈ జూన్ నుంచే మొదలవుతోంది.

తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి, వాతావరణంలో తీవ్రమైన వ్యత్యాసాలను వాతావరణ శాఖ అంచనా వేసింది. జూన్‌లో తక్కువ వర్షాలతోపాటు కొన్ని ప్రాంతాల్లో ఎండవేడిమి, వడగాడ్పులు కొనసాగనున్నాయి. ఐఎండి నివేదిక ప్రకారం, "రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు, ముఖ్యంగా హైదరాబాద్‌సహా మధ్య తెలంగాణ, పరిసర జిల్లాలు సాధారణంకన్నా 30 శాతం అదనంగా వర్షం పొందుతాయి. కాగా ఉత్తర చివర, దక్షిణ చివర జిల్లాలు చాలావాటిలో 20–30 శాతం మధ్య వర్షపాతం లోటు ఉంటుంది. ఈ అసమ వర్షపాతంవల్ల వ్యవసాయం, జలయాజమాన్యం, రిజర్వాయర్‌ల నిర్వహణ తదితర విషయాల్లో తీవ్రమైన సవాళ్లు ఎదురవుతాయి. అందువల్ల కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్రప్రభుత్వం కూడా అప్రమత్తమై ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి సత్వర చర్యలు చేపట్టాలి. ●

మోదీ పుష్కరకాల పాలనలో దేశం తీసికట్టు

ఉజ్జిని రత్నాకర్ రావు
9490952646

దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీఏ తొలి ప్రభుత్వం 2014 మే 26న బాధ్యతలను చేపట్టింది. వరుస విజయాలతో 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకుంది. 2014లోమోదీ అధికారంలోనికి వచ్చినప్పుడు ఐదేళ్లలో ప్రజలకు ప్రశాంతమైన, పారదర్శకమైన జీవితాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. అయితే తొలిసారి కేంద్రంలో అధికారంలోనికి రావడానికి ముందు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు పర్చలేకపోయారు.

పెరుగుతున్న నిరుద్యోగం..

అధికారంలోనికి వచ్చిన వెంటనే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ చేపడతామని ఇచ్చిన హామీ నెరవేర్చకపోగా నిరుద్యోగుల ఆశలపై నీళ్ల చల్లారు. దేశంలో నిరుద్యోగిత రేటు కనీవినీ ఎరగని స్థాయికి చేరింది. యువతలో నిరుద్యోగిత రేటు 15 శాతానికి చేరినట్టు ఎంఒ ఎస్పిఐ తాజా రిపోర్టు తెలిపింది. డిగ్రీ పూర్తయిన 84 శాతం మందికి ఉద్యోగాలు లేవని, ఇంజనీరింగ్ పట్టభద్రుల్లో ప్రతి 10 మందిలో 8 మంది కొలువులు రావట్లేదని, 'అన్ స్టాప్ టాలెంట్ రిపోర్ట్ 2026' లో వెల్లడైంది. గత 12 ఏళ్లలో 24 కోట్లు ఉద్యోగ ఖాళీలను నింపాలి. అయితే 7 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ మాత్రమే జరిగినట్టు నివేదిక చెప్తున్నది. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య ఏమిటని ఇండియా టుడే సిఓటర్ సంస్థ ఇటీవల సర్వే నిర్వహిస్తే.. నిరుద్యోగమే తొలి సమస్యని 76 శాతం మంది అభిప్రాయపడ్డారు. ఉద్యోగం రాకపోవడంతో 2024 ఒక ఏడాదిలోనే 14,778 నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్న ట్టు ఎన్సిఆర్బి తాజా నివేదిక పేర్కొంది(రోజుకు 40 మంది). మరో వైపు నీట్ లాం టి ఎగ్జామ్స్ కూడా లీకేజీలు లేకుండా నిర్వహించలేని దుస్థితి చూస్తున్నాం.

నోట్ల రద్దు ఫలితమేది?

దేశ సంపద కొంతమంది చేతుల్లో బందీ అయింది. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి. లక్షలాది కోట్ల రూపాయలు విదేశీ బ్యాంకులలో దాచుకుంటున్నారు. అట్టి డబ్బులు అన్ని వెలికి తీసి ప్రతి కుటుంబానికి రూ. 15 లక్షల చొప్పున వారి ఖాతాలో జమ చేస్తామని, నల్లధనాన్ని అరికడతామని గొప్పలు చెప్పిన నరేంద్ర మోదీ..2016లో అర్ధరాత్రి ఆగమేఘాలపై పెద్ద నోట్లను రద్దును చేసినప్పుడు 50 రోజులు గడువు కోరారు. అప్పుడు ప్రారంభమైన దేశ ఆర్థిక వ్యవస్థ పతనం, కోవిడ్ కాలంలో మరింత క్షీణించింది. మన దేశం అన్ని రంగాల్లో వెనుకబాటు పట్టడం తోపాటు దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే పరిస్థితి దాపురించింది. నిన్న మొన్నటి వరకు దేశం మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతున్నదని, జిడిపి, బిలియనీర్ల సంఖ్య పెరుగుతున్నదని గొప్పలు చెప్పుకొని జబ్బలు చరుచుకున్న కేంద్ర పాలకులు యూటర్న్ తీసుకున్నా రు.

అథః పాతాళానికి రూపాయి...

2014లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 58.66 కాగా, ఇప్పుడు 96.95కు చేరుకుంది. అంటే 12 ఏళ్లలో డాలర్‌తో రూపాయి విలువ65.27 శాతం మేర క్షీణించింది. దేశం నుంచి విదేశాలకు వెళ్లే వస్తు ఉత్పత్తుల(ఎగుమతులు)కంటే విదేశాల నుంచి దేశంలోనికి వస్తున్న వస్తూత్పత్తులే(దిగుమతులు) ఎక్కువగా ఉండటంతో వాణిజ్య లోటు పెరిగిపోతున్నది. అంతేగాక దేశంలోని ఫారెక్స్ నిలువలు(విదేశీ మారకం లేదా డాలర్లు) తరిగిపోతున్నాయి. ముఖ్యంగా అమెరికా ఇరాన్‌పై యుద్ధం మొదలైన దగ్గర్నుంచి వేగంగా క్షీణిస్తున్నాయి. యుద్ధం మొదలవకముందు 728.494 బిలియన్ డాలర్లుగా ఉన్న ఫారెక్స్ నిల్వలు..ఇప్పుడు 688.894బిలియన్ డాలర్లకు పడిపోయాయి. దాదాపు గడచిన 3నెలల కాలంలో 39.6 బిలియన్ డాలర్లు హరించుకపోయా యి.

దేశంలో పెట్రో మంటలు..

నరేంద్ర మోదీ ప్రధానిగా పగ్గాలు చేపట్టినప్పటి నుంచి పెట్రోలు, డీజిల్ ధరలు భారీగా పెరిగాయి. 12 ఏండ్ల వ్యవధిలో లీటర్ పెట్రోల్, డీజిల్ ధరలు వరుసగా 47.33 శాతం, 86.98శాతం మేర పెరిగాయి. 2014లో లీటర్ పెట్రోల్ రూ.73.5 ఉంటే ప్రస్తుతం రూ.115.58కు చేరింది.అప్పుడు లీటర్ డీజిల్ రూ.55.48గా ఉంటే ఇప్పుడు రూ.103.74 కు పెరిగింది. పెట్రో ధర పెంపుతో రవాణా చార్జీలు 30 శాతం మేర పెరిగినట్లు ట్రావెల్ ఏజెన్సీలు చెప్తున్నాయి. ఇక గ్యాస్ సిలిండర్ ధరలు కూడా భారీగా పెరిగాయి. 14 కిలోల గృహ వినియోగదారు సిలిండర్ 2014లో రూ.414 లుండగా, 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ రూ.1,692గా ఉంటే ప్రస్తుతం వాటి ధరలు వరుసగా రూ.965కు (పెరుగుదల 133.09%), రూ.3,315కు (పెరుగుదల 95.92%) ఎగబాకాయి.

ప్రజలపై పన్నుల మోత..

గత యుపిఎ ప్రభుత్వం ప్రజలపై విపరీత పన్నుల భారం మోపిందని పదేపదే విమర్శిస్తున్న మోదీ ప్రభుత్వం.. ఈ 12 ఏండ్ల ఎన్డీఏ సర్కార్ పాలనలో సామాన్యుడి జీవితార్జనలోని సింహ భాగం పన్నులకే పోతున్నట్టు అర్థమవుతున్నది. రోజువారీగా ప్రజలు వినియోగించే ప్రతి వస్తువుకు పన్ను కడుతున్నాం. 2014 లో నరేంద్ర మోదీ తొలిసారిగా ప్రధానమంత్రి పగ్గాలు చేపట్టినప్పుడు కేంద్రానికి పన్నుల రూపంలో రూ.17.94 లక్షల కోట్ల ఆదాయం వస్తే, 2026 నాటికి అది రూ. 35 లక్షల కోట్లు దాటింది.

పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు..

నిత్యావసర వస్తువుల ధరలను స్థిరీకరించి ధరల పెరుగుదలను అరికడతామని చెప్పిన మోదీ..ఎన్డీఏ 12 ఏళ్ల పాలనలో నిత్యావసరాల ధరలు 30 శాతం నుంచి 300 శాతం వరకు పెరిగాయని లోకల్ సర్కిల్స్ ఇటీవల నిర్వహించిన సర్వేలో వెల్లడించింది. బియ్యం, వంటనూనె, పప్పులు, గోధుమపిండి, చెక్కర, పాలు, చింతపండు తదితర నిత్యావసరల ధరలు ఆకాశనంటుతున్నాయి. పెరిగిన ఖర్చులతో రోజువారీ ఖర్చులను భరించలేక పోతున్నామంటూ 64 ఽశాతం మంది ప్రజలు 'సిఓటర్ నిర్వహించిన ఓ సర్వేలో వాపోయారు'. ఒకవైపు చాలీచాలని జీతం..మరోవైపు నిత్యావసరాలు ధరలు పెరిగిపోవడంతో ప్రతినెల కొత్తగా అప్పులు చేయాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు.

ఇదేనా మోదీ 12 ఏండ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన అచ్చేదిన్? ఏమి కొనాలి, ఏం తినాలి అనే స్థాయికి దేశం దిగజారింది. నిరుద్యోగం, అధిక ధరలు, ద్రవ్యోల్బణం, ఉపాధి లేమితో లక్షలాది కుటుంబాలు కునారిల్లుతున్నాయి. పుండు మీద కారం చల్లినట్టు మోదీ పొదుపు సూత్రాలు ప్రజల్లో మరిన్ని భయాలు సృష్టిస్తున్నాయి.2014లో కేంద్రంలో గద్దె ఎక్కిన మోదీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఈ 12 ఏళ్ల పాలనలో ఏమి సాధించిందో ఇకనైనా తెలపాలి.

అప్పుల భారత్:

మోదీ అధికారం చేపట్టిన నాటికి విదేశీ రుణం 446 బిలియన్ డాలర్లు ఉంటే.. ఇప్పటివరకు ఎన్డీఏ ప్రభుత్వం 191లక్షల కోట్లు అప్పు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 17.20 లక్షల కోట్లు అప్పులు చేస్తామని ప్రకటించింది. 2014–15లో 62,78,553 కోట్ల రూపాయల అప్పు ఉంటే, నేడు 2026–27 కు 2,08,72,510 లక్షల కోట్లకు చేరడం అప్పుల భారతిగా మారడం ఎన్డీఏ అచ్చే దీనిలో భాగమే. నాడు ప్రతి భారతీయుడుపై రూ.48,296 అప్పు ఉంటే ఇప్పుడు రూ. 1,48,000 ఉన్నది.

అప్పుల ఊబిలో అన్నదాతలు..

లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ దిగ్గజాలకు రాయితీలు కల్పిస్తూ.. దేశానికి వెన్నెముకైనా రైతాంగాన్ని ఆదుకొనుటలో ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. పంటలకు ఎంఎస్పి ప్రకటనే తప్ప.. రైతాంగం పంటలను అమ్ముకునే పరిస్థితి లేదు. అమ్మ బోతే అడవి.. కొనబోతే కొరివి అన్నట్లుగా రైతాంగ పరిస్థితి ఉన్నది. రైతాన్ని ఆదుకునే చర్యలు లేవనే చెప్పాలి. 12 ఏళ్ల ఎన్డీఏ పాలనలో దేశంలో ఆర్థిక సమస్యలు, కుటుంబ కలహాలు, నిరుద్యోగం తదితర సమస్యలతో ఆత్మహత్యలు పెరిగినట్టు నివేదిక తెలుపుతుంది. ఆత్మహత్య చేసుకున్న అన్నదాతలు 1.42 లక్షల మంది.. ఒక్క 2024లోనే 1,70,746 మంది ఆత్మహత్యకు పాల్పడినట్టు నివేదిక వెల్లడించింది.

ప్రగతి సూచికలో వెనుకబడి ఉన్నాం..

ఆర్థిక, సామాజిక, విద్య, వైద్యము, పారిశ్రామిక తదితర రంగాల్లో . .ద్రవ్యోల్బణము, నిరుద్యోగిత, ఉత్పాదకత, పౌర స్వేచ్ఛ, లింగ సమానత్వం, పత్రికా స్వేచ్ఛ, పాస్ పోర్టు, భద్రత వంటి 50కి పైగా సూచికల్లో మోడీ హయాంలో ఇండియా అట్టడుగు స్థానంలో నిలిచినట్టు ఆయా నివేదికలు ఇచ్చిన ర్యాంకులను బట్టి అర్థమవుతుంది. ఆకలి సూచీలో అతిపేద దేశాల కంటే అడుగుస్థానంలో భారత్ నిలిచింది. ప్రజాస్వామ్య సూచీలో 46వ ర్యాంకుకు దిగజారింది. హెల్త్ అండ్ సర్వైవల్ ఇండెక్స్ లో 2014లో 114 నుండి ప్రస్తుతం 143వ స్థానానికి పడిపోయింది. ఆనందమయ దేశాలలో 116వ ర్యాంకుకు పతనమైంది. పత్రికా స్వేచ్ఛలో 151 వ స్థానం నుంచి 157 వ ర్యాంకు పడిపోయింది.

మోదీ మాటలకు, చేతలకు పట్టింపు ఏదీ

దేశాన్ని మరిన్ని కష్టాల గోతిలోకి నెట్టారు. కానీ ఇంకా సమయం అడుగుతూనే ఉన్నారు. తీరా ఇప్పుడు దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు వికసిత్ భారత్ 2047 వరకు గడువు కోరుతున్నారు. ప్రధాని మోదీ స్వభావాన్ని 12ఏండ్లుగా గమనిస్తే ఒక విషయం స్పష్టంగా అర్థమవుతుంది. విజయం ఆయన ఖాతాలో, వైఫల్యాలను ఇతరుల ఖాతాలో జమ చేయడం ఆయన థియరీ. పశ్చిమాసియా సంక్షోభం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా, యుద్ధంతో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు మోదీ సరియైన చర్యలు తీసుకోలేదు.

దేశంలో ఏదైనా సంక్షోభం వస్తే చేతులెత్తేయడం, నీటుగా దేశభక్తి ముసుగు తొడిగి మోదీ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.

ఆత్మ నిర్భర్ భారత్, గతి శక్తి, స్వచ్ఛభారత్, మేక్ ఇన్ ఇండియా, వికసిత్ భారత్ వంటి నినాదాలతో దేశం పరుగులు పెడుతున్నదని లేని గొప్పలు చెప్పుకోవడం పరిపాటిగా మారింది. సమస్యలు, సంక్షోభాలు ఏర్పడితే చాకచక్యంగా వ్యవహరించి తప్పించుకుంటారు.

మోదీ పాలన లో కార్పొరేట్ దిగ్గజాలు భారీ సంపదను పోగేసుకుంటున్నాయి. కానీ దేశంలో సుమారు 80 శాతం ఉన్న పేద, మధ్యతరగతి ప్రజల తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు ఏమీ మెరుగుపడలేదని పలు గణాంకా లు స్పష్టం చేస్తున్నాయి. బిజెపి పాలనలో సామాన్యుడి బతుకు ఛిద్రం. అందువల్లనే మన దేశాభివృద్ధి, ఆర్థిక వ్యవస్థ గాలి బుడగలా తయారయింది.

విద్యా, వైద్య రంగాలు మౌలికం

ఏ దేశ పురోగతి అయినా ఆ దేశ పౌరులకు అందుతున్న విద్య, వైద్య సదుపాయాల నాణ్యతపైనే ఆధారపడి ఉంటుంది. రాజ్యాం గం నిర్దేశించిన సంక్షేమ రాజ్య స్థాపనలో ఈ రెండు రంగాలు అత్యంత ప్రాధాన్యమైన సేవా రంగాలుగా గుర్తించబడ్డాయి. అయితే, మారుతున్న సామాజిక, ఆర్థిక పరిణామాల నేపథ్యంలో నేడు విద్యా రంగం తీవ్ర వ్యాపారీకరణ వైపు అడుగులు వేస్తోంది. మరోవైపు కార్పొరేట్ వైద్యం సామాన్యుడికి అందుబాటులోలేని భారంగా మారుతోంది. ఈ తరుణంలో, సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ విద్యా,వైద్య రంగాలలో రావలసిన మౌలిక మార్పులపై ఒక నిష్పాక్షిక విశ్లేషణ చూద్దాం.

1. విద్యలో వ్యాపారీకరణ: సేవ నుండి వ్యాపారంగా మారుతున్న తీరు

భారతీయ సంస్కృతిలో విద్యను ఒక పవిత్రమైన సేవగా, జ్ఞాన దానంగా భావిస్తారు. కానీ, గత కొన్ని దశాబ్దాలుగా విద్యా రంగంలో వచ్చిన ప్రైవేటీకరణ క్రమంగా వ్యాపారీకరణకు దారితీసిందనేది నిపుణుల వాదన. నేడు నాణ్యమైన చదువు అనేది ఒక హక్కుగా కాకుండా, కొనుగోలు చేయగల శక్తి ఉన్నవారికి మాత్రమే దక్కే ఒక వస్తువుగా మారుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రైవేట్ విద్యాసంస్థలు మౌలిక వసతులు, ఆధునిక సాంకేతికతను అందిస్తున్నప్పటికీ, వాటి ఫీజుల భారం మధ్యతరగతి, పేద కుటుంబాలకు పెద్ద సవాలుగా మారింది. ర్యాంకులు, మార్కుల వేటలో విద్యార్థుల మానసిక వికాసం, నైతిక విలువలు వెనుకబడిపోతున్నాయి. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే నియంత్రణ చట్టాలు సరిపోవు. ప్రభుత్వ విద్యా రంగాన్ని కార్పొరేట్ స్థాయికి దీటుగా బలోపేతం చేయాలి. పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, నాణ్యమైన ఉపాధ్యాయ శిక్షణ, మౌలిక వసతులను పెంపొందించినప్పుడే సామాన్యుడికి ఉచిత, నాణ్యమైన విద్య అందుతుంది.

2. ప్రభుత్వ వైద్యం – నమ్మకం:

ఆరోగ్యకరమైన సమాజమే దేశానికి అసలైన సంపద. ప్రస్తుత తరుణంలో వైద్య రంగం ఎంతో సాంకేతిక పురోగతిని సాధించినప్పటికీ, పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యం ఒక పెద్ద ఆర్థిక భారంగా మారింది. చిన్నపాటి అనారోగ్యానికి కూడా ప్రైవేట్ ఆసుపత్రులలో వేల రూపాయలు ఖర్చు చేయాల్సి రావడం, కొన్ని సందర్భాల్లో కుటుంబాలు అప్పులపాలు కావడం మనం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో, సామాన్యుడికి ఏకైక ఆశ్రయం ప్రభుత్వ వైద్య రంగమే. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరగడం అనేది నేటి అత్యవసర అవసరం.ఇందుకోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీ) నుండి జిల్లా స్థాయి ఆసుపత్రుల వరకు మౌలిక వసతులను ఆధునీకరించాలి. ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రభుత్వ ఆసుపత్రుల నాణ్యతను నిరంతరం పెంచుతూ, పారదర్శకమైన విధానాలను అమలుచేసినప్పుడే సమతుల్యమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. పౌరుల చైతన్యం, పాలకుల నిబద్ధతతోనే ఈ మార్పులు సాకారమవుతాయి.

కాళేశ్వరం కృష్ణమూర్తి,
9705196097.

12 ఏళ్ల రాష్ట్రం... నెరవేరని ఉద్యమ ఆకాంక్షలు

తెలంగాణ అంటే కేవలం భౌగోళికంగా ఏర్పడిన ఒక రాష్ట్రం కాదు. అది కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలు, లక్షలాది కుటుంబాల పోరాటాలు, 1200 మంది అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న ఆత్మగౌరవ స్వరాష్ట్రం. మన నీళ్లు – మన నిధులు – మన నియామకాలు అనే నినాదంతో సాగిన ఉద్యమ ఫలితంగా ఏర్పడిన తెలంగాణకు జూన్ 2, 2026 నాటికి 12 సంవత్సరాలు పూర్తవుతున్నా, ఉద్యమ ఆశయాలు పూర్తిస్థాయిలో నెరవేరాయా అనే ప్రశ్న ప్రజల మనసుల్లో మిగిలే ఉంది. రాష్ట్ర సరిహద్దులు మారాయి. జిల్లాల పునర్విభజన జరిగింది. పాలకులు మారా రు. కానీ సామాన్య ప్రజల జీవన ప్రమాణాల్లో ఆశించిన స్థాయిలో మార్పు వచ్చిందా అనే ఆత్మపరిశీలన అవసరం. తెలంగాణ తెచ్చింది మేమే, ఇచ్చింది మేమే అని రాజకీయ పార్టీలు చెప్పుకున్నా, ఉద్యమ సమయంలో ప్రజలకు ఇచ్చి న హామీలు, యువతకు చూపిన భవిష్యత్తు, నిరుద్యోగులకు పెట్టి న ఆశలు ఎంతవరకు నిజమయ్యాయని సమాజం ప్రశ్నిస్తోంది.

ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వేలాది నిరుద్యోగ యువతకు ఇంకా స్పష్టమైన భరోసా కనిపించడం లేదు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు అలాగే ఉండిపోవడం, నోటిఫికేషన్ల విడుదలలో ఆలస్యం, పరీక్షల నిర్వహణలో లోపాలు, పేపర్ లీకేజీలు యువతలో తీవ్ర నిరాశ కలిగిస్తున్నాయి. రాష్ట్రం వచ్చాక విద్యా రంగం అభివృద్ధి చెందుతుంది అనుకున్నారు కానీ వచ్చిన స్వరాష్ట్రంలో కూడ విద్యకు అధిక ప్రాధాన్యత లేకుండా పోయింది. ప్రభుత్వ పాఠశాలలు, యూనివర్సిటీలు, సంక్షేమ హాస్టళ్లు నిధుల కొరత, మౌలిక వసతుల సమస్యలు, అధ్యాపక పోస్టుల ఖాళీలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఏ ప్రభు త్వం వచ్చిన విద్యలో సంస్కరణలు తీసుకువస్తామని చెపుతూ కాలం వెళ్లదీస్తూ ప్రచారానికే పరిమితం అవుతున్నారు. ఉద్యమానికి కేంద్రాలుగా నిలిచిన ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు నేడు నిర్లక్ష్యానికి గురవుతున్నాయనే భావన విద్యార్థుల్లో పెరుగుతోంది.

ఖాళీ పోస్టులు, నిధుల కొరత, మౌలిక సదుపాయాల లేమితో ఉన్నత విద్యా వ్యవస్థ బలహీనపడుతోంది. తెలంగాణ వస్తే సామాజిక న్యాయం, ప్రభుత్వ విద్య, ప్రభుత్వ వైద్యం, రైతు సంక్షేమం, ఉద్యోగ అవకాశాలు ప్రతి ఇంటికీ చేరుతాయని ప్రజలు ఆశించారు. ఆ ఆశలు నెరవేరినప్పుడే ఉద్యమానికి నిజమైన అర్థం వస్తుంది. తెలంగాణ 12 ఏళ్ల వేడుకలు కేవలం సంబరాలకు మాత్రమే పరిమితం కాకుండా ఉద్యమ ఆశయాలు ఎంతవరకు అమలయ్యాయో సమాజం ఆలోచించాల్సిన సమయం ఇది అమరవీరుల త్యాగాలకు నిజమైన నివాళి అంటే ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే పాలన, యువతకు అవకాశాలు, రైతుకు భరోసా, విద్యార్థికి నాణ్యమైన విద్య, ప్రతి కుటుంబానికి సమాన అభివృద్ధి అందే తెలంగాణ నిర్మాణం. తమది 'ప్రజాపాలన' అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే దిశగా మరింత వేగంగా ముందు కు సాగాలని ప్రతి తెలంగాణవాది కోరుకుంటున్నాడు.

కసిరెడ్డి మణికంఠ రెడ్డి
ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, 7569548477

పలు జిల్లాలకు వడగాల్పుల హెచ్చరికలు

- వచ్చే వారం వర్షాల సూచన

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రస్తుతం తీవ్రమైన ఎండలు, వడగాల్పులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాలకు భారత వాతావరణ కేంద్రం అధికారులు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. తీవ్రమైన వడగాల్పుల నేపథ్యంలో ఖమ్మం, మహబూబాబాద్, నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేయగా, ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలతో పాటు నిజామాబాద్, సిద్దిపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్రంలో శుక్రవారం అత్యధికంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాంలో 46.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి, పెద్దపల్లి జిల్లా రామగుండంలో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పలుచోట్ల వడగాల్పులు కొనసాగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం మే 30 సాయంత్రం నుంచి మే 31 ఉదయం వరకు కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం కొనసాగే అవకాశం ఉంది. ఈ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల సెల్సియస్‌ను దాటే అవకాశముందన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు మధ్యాహ్న వేళల్లో అవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, తగినంత నీరు తాగుతూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

మారనున్న వాతావరణం..

అయితే జూన్ తొలి వారం నుంచి రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు మారి, ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు తెలిపారు. నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముండగా, ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మే 31 నుంచి జూన్ 2 వరకు రాష్ట్రంలోని ఉత్తర, మధ్య, దక్షిణ జిల్లాల్లో వర్షాల ప్రభావం విస్తరించే అవకాశం ఉందని చెప్పారు. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. జూన్ 1 నుంచి జూన్ 5 వరకు హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, సంగారెడ్డి, వికారాబాద్, వరంగల్, హనుమకొండ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశముందన్నారు. ఈ సమయంలో ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గి, హైదరాబాద్, నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డి, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో 36 నుంచి 40 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందన్నారు. అలాగే ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద నిలబడకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అధికారులు హెచ్చరించారు.

పట్టణ పేదలందరికీ అధునాతన ఇళ్లు

- ఏడాదిలో లక్ష గృహాల నిర్మాణానికి ప్రణాళిక
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- బంజారాహిల్స్‌లో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/హైదరాబాద్ : పట్టణ పేదలందరికి అధునాతనమైన ఇళ్లు నిర్మించి ఇస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బంజారాహిల్స్‌లో శనివారం ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణ పేదల జీవనోపాదికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు. తొలివిడతలో లక్ష ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించడమే కాకుండా వాటి నిర్మాణాలు ఏడాదిలోగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపడతామని చెప్పారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం వలే ప్రజలు ఒకచోట, ఇళ్లు 30 నుంచి 40 కిలోమీటర్ల అవతల ఉండేలా చేయబోమన్నారు. రాష్ట్రంలో పేదవాని గుమ్మం వద్దకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే తదితర శాఖలన్నీ ఒకే చోట అందుబాటులో ఉండేలా సమీకృత భవనాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణల్లో భాగంగా మూడు కార్పొరేషన్ల పరిధిలో 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటు రంగానికి ధీటుగా కార్పొరేట్ తరహాలో అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. ప్రభుత్వంపై ఈ నిధుల భారం పడకుండా రియల్ ఎస్టేట్ రంగంలో ప్రముఖమైన సంస్థలకు నిర్మించే బాధ్యతను అప్పగిస్తున్నామని చెప్పారు. బంజారాహిల్స్ సమీకృత భవనంలో ఎస్ఆర్‌నగర్, బంజారాహిల్స్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, డిఐజి కార్యాలయం, గోల్కొండ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ కార్యాలయాలు వస్తాయన్నారు. వీటివల్ల ఈ ప్రాంత వాసులకు మరిన్ని ఉద్యోగ, వ్యాపార సౌకర్యాలు కలుగుతాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షత వహించగా ఎంపి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

డిజిపిని కలిసిన సిపిఐ నేతలు

ప్రజాపక్షం/హైదరాబాద్: నూతనంగా తెలంగాణ రాష్ట్ర డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన సి.వి.ఆనంద్‌ను తన కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్.కే.జానీమియాలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతకు మరింత ప్రాధాన్యతనిస్తూ సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ డిజిపి సి.వి.ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

పారదర్శకంగా అర్హుల జాబితా తయారీ

- ఉద్యమ కారుల గుర్తింపు విధివిధానాలకై జూన్ 4న అఖిలపక్ష సమావేశం: కమిటీ చైర్మన్ కె.కేశవరావు

ప్రజాపక్షం/హైదరాబాద్: జూన్ 4వ తేదీన అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు స్వీకరించాలని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ నిర్ణయించింది. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ చైర్మన్ డాక్టర్ కె.కేశవరావు అధ్యక్షతన శనివారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో కమిటీ సభ్యులు రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డిలు సంబంధిత ఉన్నతాధికారులతో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరిని గుర్తించి ప్రభుత్వం సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని కమిటీ చైర్మన్ డా.కె.కేశవరావు తెలిపారు. అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమం తొలి, మలి దశ లలో క్షేత్రస్థాయిలో ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించి పారదర్శకంగా అర్హుల జాబితా తయారీకి తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను కమిటీ ఆదేశించింది. ఉద్యమకారుల గుర్తింపు ప్రమాణాలు, జైలు శిక్షలు అనుభవించిన వారు, పలు పోలీస్ కేసుల నమోదు, ఉద్యమంలో పాల్గొన్న మేధావులు, కళాకారులు, రచయితలు, ఉద్యోగులు, జర్నలిస్టులు, అడ్వకేట్‌లు, విద్యార్థులు, ఆర్‌టిసి కార్మికులు, సింగరేణి కార్మికులు, వారందరిని గుర్తించి, సముచితంగా గౌరవించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం, అలాగే వారి సేవలు, త్యాగాలకు తగిన గౌరవం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష కృషి చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం తరపున తగిన గౌరవం, గుర్తింపు అందేలా సిఫార్సులు చేయాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని, సమాచార సేకరణలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ఉద్యమంలో పాల్గొన్న వారందరిని గుర్తించి సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, హోం శాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, జిఎడి కార్యదర్శి రఘునందన్ రావు, జిఎడి ప్రోటోకాల్ డైరెక్టర్ హరీష్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహా రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి పాపి రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా కలెక్టర్, వరంగల్
ప్రాథమిక ప్రకటన
ఫారం - VI

(భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం-30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్ 1 రూల్ 19 రీడ్ విత్ తెలంగాణా సవరణ చట్టం, 2016 (నెం.21/2017))

వరంగల్ జిల్లా రాజ పత్రము నెం.33/వరంగల్/2026 తేది: 25-05-2026

'శ్రీయుత జిల్లా కలెక్టర్, వరంగల్ వారి ఉత్తర్వు నెం.జి./ 1186 /2026, తేది: 25-05-2026

ఆర్.సి.నెం. బి /952/2026 తేది: -05-2026

జిల్లా కలెక్టర్, వరంగల్ వారి ఆదేశానుసారం, వరంగల్ జిల్లాలోని గన్నవరం గ్రామము, రాయపర్తి మండలంలో ఉన్న భూమి విస్తీర్ణం ఎ. **4-08 గుంటలు** ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా 5R-1L-7L మరియు 7R-1L-7L డిస్ట్రిబ్యూటరీ నష్కల్ కెనాల్స్ వరక నిర్మాణం కొరకు, ఈ దిగువ చూపిన భూములు అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం-30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్ - 1 రూల్ 19 రీడ్ విత్ తెలంగాణా సవరణ చట్టం, 2016 (నెం.21/2017) అనుసరించి ప్రకటన జారీ చేయనైనది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 63 ఇరిగేషన్ & కాడ్ తేది: 29-07-2017 ద్వారా ఈ యొక్క (JCRDLIS) ప్రాజెక్ట్ ప్రజా ప్రయోజనార్థం భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం 30/2013 రీడ్ విత్ తెలంగాణా సవరణ చట్టం, 2016 (నెం.21/2017) లోని సెక్షన్ 10ఎ లోని నిభందనలు అనుసరించి చాప్టర్-2 లోని సామజిక ప్రభావం అధ్యయన నివేదిక మరియు చాప్టర్ 3 లోని ఆహార భద్రత పరిరక్షణ వంటి అంశములు మినహాయింపబడినది.

కావున, ఈ ప్రాజెక్ట్ వరంగల్ జిల్లాలోని గన్న వరం గ్రామము, రాయపర్తి మండలంలో ఉన్న విస్తీర్ణం ఎ. **4-08 గుంటలు** గల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణలో ఉన్నదని ప్రాథమిక ప్రకటన జారిచేయనైనది.

షెడ్యూల్

గ్రామం: గన్నవరం మండలం: రాయపర్తి జిల్లా: వరంగల్

క్రమ సంఖ్య	సర్వే నం./ ఇంటి నం.	యాజమాన్యపు హక్కు	భూమి రకం	భూసేకరణ చేయు విస్తీర్ణం (ఎ.గుం)	భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు	చెట్లు / కట్టడములు
5R-1L-7L డిస్ట్రిబ్యూటరీ నష్కల్ కెనాల్ కి.మీ. 1.378 నుండి 1.938 వరకు						
1	152	మెట్ట	పట్టా	0-33	పట్టేదారులు (భూభారతి ప్రకారం) బుర్ర రాకేష్ తండ్రి ప్రభాకర్ మునిగల కవిత భర్త వేణు కోటమర్తి కవిత భర్త కుమారస్వామి జన్నపు రెడ్డి విక్రం రెడ్డి తండ్రి వేమన్ రెడ్డి కోటమర్తి కుమారస్వామి తండ్రి కొమురయ్య	
2	151	మెట్ట	పట్టా	1-20	పట్టేదారులు (భూభారతి ప్రకారం) చిలుమల్ల మల్లయ్య తండ్రి అయిలయ్య కొండోజు పున్నామాచారి తండ్రి చంద్రమౌళి కొండోజు కుమారస్వామి తండ్రి చంద్రమౌళి యమసాని రాధిక భర్త శ్రీధర్ చిల్ముల్ల నర్సయ్య తండ్రి అయిలయ్య చిల్ముల్ల ఎల్లయ్య తండ్రి అయిలయ్య చేలుముల్ల అనిల్ తండ్రి రోశయ్య చిల్ముల్ల కొంరయ్య తండ్రి అయిలయ్య చిలముల్లా యాకమ్మ భర్త రోషయ్య గోలి సమ్మయ్య తండ్రి లక్ష్మయ్య అంకుశ బేగం భర్త మహమ్మద్ జాఫర్ పిడుగు రజిత భర్త సుధాకర్	
3	150	మెట్ట	పట్టా	1-17	పట్టేదారులు (భూభారతి ప్రకారం) కొత్త శ్రీనివాస్ రెడ్డి తండ్రి ఖాసి రెడ్డి గడ్డం సురేందర్ తండ్రి యాకయ్య గడ్డం సమ్మయ్య తండ్రి యాకయ్య కామిడి వెంకట్రామ్ రెడ్డి గార్డియన్ కామిడి యశోద భర్త జలంధర్ రెడ్డి	
	మొత్తం			3-30		
7R-1L-7L డిస్ట్రిబ్యూటరీ నష్కల్ కెనాల్ కి.మీ. 1.378 నుండి 1.938 వరకు						
1	181	మెట్ట	పట్టా	0-11	పట్టేదారులు (భూభారతి ప్రకారం) ఉల్లెంగుల వెంకటయ్య తండ్రి వెంకయ్య	
2	182	మెట్ట	పట్టా	0-07	పట్టేదారులు (భూభారతి ప్రకారం) కామిడి పరుశురాం రెడ్డి గార్డియన్ కామిడి యశోద భర్త జలంధర్ రెడ్డి నందబోయిన యాకయ్య తండ్రి పుల్లయ్య జన్నపురెడ్డి విశ్వశాంత్ తండ్రి పుల్లా రెడ్డి నందబోయిన సారయ్య తండ్రి పుల్లయ్య సుంకరి ఉప్పలయ్య తండ్రి చంద్రయ్య నందబోయిన రవీందర్ తండ్రి పుల్లయ్య	
	మొత్తం			0-18		
	పూర్తి మొత్తం			4-08		

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం, 2013(నెం.30/2013) నియమంలోని సెక్షన్ 11(1) ప్రకారం రీడ్ విత్ తెలంగాణా సవరణ చట్టం, 2016 (నెం.21/2017) సంబంధిత భూయజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకుగాను నోటిఫికేషన్ జారిచేయనైనది.
భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టరు, వరంగల్ మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ గారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పనిదినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును.
జిల్లా కలెక్టర్, వరంగల్ గారు భూసేకరణ అధికారి / రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.
సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణ ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, వరంగల్ గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.
భూసేకరణ విషయములో సంబంధించిన భూయజమానులకు ఏదైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్, వరంగల్ లేదా భూసేకరణ ఆధికారి / రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ గారికి లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది.
ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల, ముందు వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది.

సం/- భూసేకరణ అధికారి మరియు, రెవెన్యూ డివిజనల్ అధికారి, వరంగల్
సం/- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వరంగల్
సం/- జిల్లా కలెక్టర్ వరంగల్

DIPR RO NO.260/LA/PP/Advt/Pub/2026-27

నకిలీ విత్తనాలు అమ్మితే పిడియాక్ట్

ప్రజాపక్షం/హైదరాబాద్: సాగుకు సన్నద్ధమవుతున్న రైతులు విత్తనాల కొనుగోలులో అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీసులు సూచించారు. నకిలీ, కల్తీ విత్తనాల పట్ల ఉదాసీనంగా వ్యవహరించొద్దని హెచ్చరించారు. ఈ మేరకు శనివారం నాడు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తెలంగాణ పోలీస్ అధికారిక ఖాతా ద్వారా రైతులకు పలు కీలక సూచనలు చేస్తూ ఒక పోస్టర్ను విడుదల చేశారు. నకిలీ విత్తనాలతో రైతులు మోసపోకుండా ఉండేందుకు, అలాగే కల్తీ వ్యాపారుల ఆటకట్టించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పోలీసులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎవరైనా అమాయక రైతులను మోసం చేస్తూ కల్తీ విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠినమైన 'పిడి యాక్ట్' నమోదు చేస్తామని తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

కల్తీ విత్తనాల విషయంలో రైతులు, ప్రజలు అస్సలు ఉదాసీనంగా ఉండకూడదు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు మీ దృష్టికి వస్తే తక్షణమే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు విడిగా (లూజుగా) అమ్మే విత్తనాలను కొనుగోలు చేయకండి. నకిలీల భరతం పట్టడంలో, వారిని పట్టుకోవడంలో ప్రజలు కూడా పోలీసులతో భాగస్వాములు కావాలి. రైతుల జీవితాలతో చెలగాటమాడుతూ కల్తీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం. రైతులు గుర్తింపు పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, తద్వారా నష్టాల బారిన పడకుండా జాగ్రత్తపడాలని పోలీసులు ఈ పోస్టర్ ద్వారా అవగాహన కల్పించారు.

ఆర్‌టిసి ఉచిత బస్సు ప్రయాణానికి త్వరలో 'ఇంటిగ్రేటెడ్ కార్డులు'

ప్రజాపక్షం/హైదరాబాద్: సోషల్ మీడియాలో మహాలక్ష్మి పథకం స్మార్ట్ కార్డులపై జరుగుతున్న ప్రచారానికి తెలంగాణ ప్రభుత్వం తెరదించింది. జూన్ 2 నుండి రూ. 50 రుసుముతో ప్రత్యేక స్మార్ట్ కార్డులు జారీ చేస్తారనే వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. అయితే, భవిష్యత్తులో రాబోయే ఒకే ఒక్క మల్టీపర్పస్ కార్డుతోనే ఈ సేవలు అందనున్నాయని తెలిపారు.

అన్నింటికీ ఒకే కార్డ్..
అందులోనే 'మహాలక్ష్మి'

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకురాబోతున్న 'ఇంటిగ్రేటెడ్ కార్డ్స్'లోనే మహాలక్ష్మి పథకానికి సంబంధించిన పూర్తి వివరాలను పొందుపరచనుంది. ఈ ఇంటిగ్రేటెడ్ కార్డు అనేది ప్రభుత్వం అందించే వివిధ రకాల సంక్షేమ పథకాలు, సేవలను ఒకే గొడుగు కిందికి తెచ్చే సరికొత్త విధానం. భవిష్యత్తులో మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేయడానికి వేరే ఏ ఇతర ప్రత్యేక కార్డులు అవసరం లేకుండా, ఈ ఒక్క 'ఇంటిగ్రేటెడ్ కార్డు' ద్వారానే ప్రయాణించే అద్భుత సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించబోతోంది. పూర్తిస్థాయిలో ఖరారు కాని సమాచారాన్ని, ఇలాంటి అనధికారిక నమూనాలను నమ్మవద్దని ప్రభుత్వం కోరింది. ప్రభుత్వం తరపున ఈ ఇంటిగ్రేటెడ్ స్మార్ట్ కార్డు ప్రాజెక్ట్ ఖరారైన వెంటనే, దానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా మీడియా ద్వారా ప్రజలకు వెల్లడించడం జరుగుతుందన్నారు. అప్పటివరకు సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

ధాన్యం కొనుగోళ్లలో.. కాంగ్రెస్ సర్కార్ విఫలం

- కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విపలమైందని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, రైతాంగం పట్ల తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ప్రభుత్వం, రైస్ మిల్లర్లు, అధికారులు, దళారీల మధ్య రైతులు నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రజాప్రతినిధులు 'రైతుల గోస బిజెపి భరోసా' యాత్ర చేపట్టే వరకు కాంగ్రెస్ మంత్రులు కార్యాలయాలు దాటి బయటకు రాలేదని ఎద్దేవా చేశారు. ధాన్యం కొనుగోళ్లు కేంద్ర ప్రభుత్వం చేయడం లేదంటూ ముఖ్యమంత్రి, మంత్రులు చేసిన విమర్శలను కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ధాన్యం సేకరణ కేంద్రాల నిర్వహణ, కొనుగోళ్లు, రైస్ మిల్లులకు తరలింపు వంటి ప్రాథమిక బాధ్యతలన్ని రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటాయన్నారు. ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్‌లకు కలిపి 52.24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎఫ్‌సిఐకి అందించేలా రాష్ట్ర, కేంద్రాల మధ్య ఒప్పందం కుదిరిందని, అలాంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పూర్తిస్థాయిలో కొనుగోళ్లు చేపట్టలేకపోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ వైఫల్యాలను కేంద్రంపై మోపే ప్రయత్నం సరికాదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సన్నబియ్యం సేకరణపై చూపుతున్న శ్రద్ధలో సగం కూడా దొడ్డుబియ్యం పండిస్తున్న రైతులపై చూపడం లేదని కిషన్ రెడ్డి ఆరోపించారు. గతంలో ఇతర రాష్ట్రాలు దొడ్డుబియ్యాన్ని కొనుగోలు చేసేవని, ఇప్పుడు అక్కడ కూడా ఉత్పత్తి పెరగడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించడంలో విఫలమైందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభు త్వం రాజకీయాలు పక్కనబెట్టి, రైతు సంఘాలతో, అఖిలపక్షంతో మండల, జిల్లా స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

ఉన్నత స్థానాలే లక్ష్యంగా విద్యార్థులు కృషి చేయాలి

- నిరంతర విద్యా పర్యవేక్షణ ద్వారా అద్భుత ఫలితాలు
- 'అకడమిక్ సక్సెస్ మీట్ – 2026'లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్

ప్రజాపక్షం/హైదరాబాద్: ప్రస్తుతం సాధించిన ఫలితాలు (టిజిటిడబ్ల్యుఆర్ఇఐఎస్), (టిజిఇఎంఆర్ఎస్) విద్యార్థుల పట్టుదలకు, అంకితభావానికి, వారి జీవితాల్లో వచ్చిన గొప్ప మార్పునకు నిదర్శనమని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. అత్యున్నత స్థానాల్లో స్థిరపడాలనే లక్ష్యంతో విద్యార్థులంతా మరింత కష్టపడి చదవాలని సూచించారు. తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టిజిటిడబ్ల్యుఆర్ఇఐఎస్), తెలంగాణ ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలల (టిజిఇఎంఆర్ఎస్) సంయుక్త ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో 'అకడమిక్ సక్సెస్ మీట్ – 2026' (విద్యావిజయాల మహోత్సవం) అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవానికి రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్, దనసరి అనసూయ(సీతక్క), ఎమ్మెల్యేలు వెడ్మా బొజ్జు నాయక్, నవీన్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ హాజరై, వంద శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులను, నిబద్ధత గల ప్రధానోపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకకు టిజిటిడబ్ల్యుఆర్ఇఐఎస్, టిజిఇఎంఆర్ఎస్ కార్యదర్శి కె.సీతాలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ నిరంతర విద్యా పర్యవేక్షణ ద్వారా గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో టిజిటిడబ్ల్యుఆర్ఇఐఎస్, టిజిఇఎంఆర్ఎస్ సంస్థలు చేస్తున్న నిరంతర కృషికి ఈ విజయమే ప్రతిబింబమని అన్నారు. ఉపాధ్యాయుల నైపుణ్యాభివృద్ధి, విద్యార్థుల సాధికారత కోసం ఈ విద్యాసంస్థలతో వ్యూహాత్మక భాగస్వామ్యం (ఎంఓయు) కుదుర్చుకున్న 'నాలెడ్జ్ పార్ట్‌నర్స్'ను ఈ వేడుకలో ఘనంగా సత్కరించారు. పొన్నం ప్రభాకర్, సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ప్రస్తుతం ఉపాధి రంగంలో అద్భుతంగా రాణిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలా? అనే భావన నుంచి తల్లిదండ్రులను బయటికి తేవాల్సిన భాద్యత ఉపాధ్యాయులదే అని నొక్కి చెప్పారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన కళాత్మకమైన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపి గోడం నగేశ్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (సంక్షేమ శాఖ) సబ్యసాచి ఘోష్, గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను బొంద పెట్టడానికి.. ప్రజలు సిద్ధంగా ఉన్నారు : కెటిఆర్

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఎన్నికల ముందు 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలు, 420 హామీలతో మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను నట్టేట ముంచిందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు అన్నారు. హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ (జెఎసి) ఆధ్వర్యంలో శనివారం జరిగిన మహాధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ కాంట్రాక్టులలో బడుగు, బలహీన వర్గాలకు 72 శాతం రిజర్వేషన్లు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, ఇప్పుడు 72 పైసలు కూడా ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. చివరికి గురుకుల పాఠశాలల్లో స్థానిక చిన్న కాంట్రాక్టర్లు సరఫరా చేసే కూరగాయలు, పాల టెండర్లను సైతం కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేలా జి.ఓ నెంబర్.17 తీసుకువచ్చారని మండిపడ్డారు. ఈ జి.ఓ రద్దయ్యే వరకు పోరాటం ఆపేది లేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంట్రాక్టులు కేవలం రేవంత్ రెడ్డి బామ్మర్దికి, మంత్రి పొంగులేటి కొడుకుకే దక్కుతున్నాయని విమర్శించారు. బిజెపి ఎంపి సిఎం రమేష్‌కు కూడా రూ.1300 కోట్ల కాంట్రాక్టులు ఇచ్చారని ఆరోపించారు. రేవంత్ సర్కార్ తెచ్చిన అప్పులు, చిన్న కాంట్రాక్టర్లకు ఇచ్చిన నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

రేవంత్ రెడ్డి ఒక 'రెన్యూవల్ సిఎం' మాత్రమే

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేమెంట్ కోటాలో గద్దెనెక్కారని, ఆయన ఒక రెగ్యులర్ సిఎం కాదని, కేవలం 'రెన్యూవల్ సిఎం' అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. ఢిల్లీకి మూటలు మోసినన్ని రోజులే ఆయన కుర్చీ ఉంటుందన్నారు. వడ్లు కొనుగోలు కాక రైతులు ఆగ్రహంతో ఉన్నారని, కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. 2028లో మళ్లీ బిఆర్‌ఎస్ ప్రభుత్వమే వస్తుందని, 50వేల మంది యువకులను కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దుతామని కెటిఆర్ హామీనిచ్చారు.

ఎక్సైజ్ పోలీసుల దాడులు

కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో 4 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా అక్రమ మద్యం, నాటు సారా తయారీ కేంద్రాలు, గంజాయి రవాణాపై ఎస్టీఎఫ్, ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా ఉక్కుపాదం మోపుతున్నాయి. బార్లు, నాటు సారా బట్టీలపై వరుస దాడులు కొనసాగుతుండగా, పలు ప్రాంతాల్లో భారీగా మద్యం, గంజాయి, నాటు సారా తయారీ సామగ్రిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌టిఎఫ్‌సి టీం రెండు బార్లు, ఎస్‌టిఎఫ్ బి టీం మూడు బార్లు, ఎస్‌టిఎఫ్ ఏ టీం మరో రెండు బార్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. బార్లలో గుర్తించిన లోపాలపై సమగ్ర నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించినట్లు సమాచారం. నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్వహించిన దాడుల్లో 600 కిలోల బెల్లం, 50 కిలోల ఆలం స్వాధీనం చేసుకోగా, మరో కేసులో 24 లీటర్ల నాటు సారాను పట్టుకున్నారు. మహబూబాబాద్‌లో 10 లీటర్ల నాటు సారా, కొత్తగూడెంలో 12 లీటర్ల నాటుసారాతో పాటు బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. నల్లగొండ ఎస్ పరిధిలో వివిధ సైజుల్లో ఉన్న 29 లిక్కర్ బాటిళ్లను అక్రమంగా విక్రయిస్తుండగా అధికారులు పట్టుకున్నారు. ఇదిలా ఉండగా, ఎస్‌టిఎఫ్‌బి టీం ఎస్ఐ బాలరాజు సిబ్బందితో కలిసి కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు నిర్వహించి నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుంది. గంజాయి తరలింపులో పాల్గొన్న నిందితుల వివరాలపై అధికారులు ఆరా తీస్తుండగా, రాష్ట్రవ్యాప్తంగా అక్రమ మద్యం, మత్తు పదార్థాలపై ప్రత్యేక డ్రైవ్ మరింత ముమ్మరం చేశారు.

మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్ : బోయిన్‌పల్లి సర్కిల్ -03

నోటిఫికేషన్

NIT No.05/DB/EE-II/Bowenpally circle/MMC/2026-27 తేదీ: 29/05/2026

ముద్రించిన సర్టిఫికెట్లు, సప్లయ్ రిజిస్టర్ యొక్క సప్లయ్, పంపిణీ, వాటి ఖర్చు అన్ని మెటీరియల్ ఛార్జీల రవాణా మొదలైన వాటితో సహా పూర్తి.

క్ర.సం.	వివరణ	యూనిట్	పరిమాణం
1	పార్టిసిపేషన్, మెరిట్, ప్రశంస మొదలైన వాటికోసం సర్టిఫికెట్ల ముద్రణ, సప్లయ్, ఖర్చు, అన్ని మెటీరియల్ ఛార్జీలు మొదలైన వాటి రవాణాతో సహా పూర్తి.	each	1
2	సప్లయ్, డెలివరీ రిజిస్టర్ సహా ఖర్చు మరియు అన్ని మెటీరియల్ ఛార్జీలు మొదలైన వాటి రవాణాతో సహా పూర్తి.	each	1

గమనిక : (i) సీల్డ్ కొటేషన్లను సంస్థ /ఏజెన్సీ లెటర్ హెడ్‌పై 02/06/2026 తేదీన లేదా అంతకు ముందుగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, బోయిన్‌పల్లి సర్కిల్ 03, MMC కార్యాలయానికి సమర్పించాలి. (ii) పేర్కొన్న ధరపై జిఎస్‌టి 18% అదనంగా ఉంటుంది. (iii) లెటర్ ప్యాడ్‌పై జిఎస్‌టి నెంబర్‌ను తప్పకుండా పేర్కొనాలి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II
బోయిన్‌పల్లి సర్కిల్-03, MMC

DIPR R.O. No. : 3274-PP/CL/ADVT/2026-27, Date: 30-05-2026

హౌస్ లిస్టింగ్ సర్వేకు.. ప్రజలు పూర్తి సహకారం

కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : జనాభా గణన2027లో భాగంగా నిర్వహి స్తున్న హౌస్ లిస్టింగ్ సర్వేకు ప్రజలు పూర్తి సహకారం అందించి ఎన్యూ మరేటర్లకు వాస్తవ స మాచారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. శనివారం తన క్యాంపు కా ర్యాలయంలో నిర్వ హించిన హౌస్ లిస్టింగ్ సర్వేలో పాల్గొని ఎన్యూ మరేటర్‌కు అవసరమైన వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్వే ప్రక్రియను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్ సర్వే జనాభా గణన 2027లో అత్యంత కీలకమైన దశ అని తెలిపారు. ప్రతి ఇంటి నిర్మాణం, గృహ సౌకర్యాలు, తాగునీటి వసతి, పారిశుద్ధ్య సదుపాయాలు, విద్యుత్, వంట ఇంధనం, కమ్యూనికేషన్ సౌకర్యాలు తదితర వివరాలను ఈ సర్వే ద్వారా నమోదు చేస్తారని చెప్పారు.సర్వే ద్వారా సేకరించే సమాచారం ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సంక్షేమ కార్య క్రమాల రూపకల్పనకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎన్యూమ రేటర్లు ఇంటికి వచ్చినప్పుడు కుటుంబ సభ్యులు పూర్తి స్థాయిలో సహకరించి సరైన వివరాలను అందించాలని కలెక్టర్ సూచించారు. సర్వేలో అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, ఈ సమాచారంతో ఏ సంక్షేమ పథకం రద్దు కావడం గానీ, లబ్ధిదారుల అర్హతలు ప్రభావితమవడం గానీ జరగదని స్ప ష్టం చేశారు. ప్రజలు ఎటువంటి అపోహలకు తావివ్వకుండా సర్వే సిబ్బ ందికి సహకరించాలని కోరారు.జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లు, పర్య వేక్షకులు నిబంధనల ప్రకారం ప్రతి ఇంటిని సందర్శించి వివరాలను నమోదు చేయాలని, సర్వేను పారదర్శకంగా, నాణ్యతతో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ మల్లేశంకు సత్కారం

ప్రజాపక్షం / గంగాధర : గంగాధర పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న మొగిలి మల్లేశంకు సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి లభించడంతో పాటు రాజన్న సిరిసిల్లకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వంశీకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మొగిలి మల్లేశం సేవలను కొనియాడుతూ ఆయన క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని విధి నిర్వాహణలో చూపిన నిబద్ధతను ప్రశంసించారు. పదోన్నతి పొందిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపుతూ రాజన్న సిరిసిల్లలో కొత్త బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. మొగిలి మల్లేశం మాట్లాడుతూ తన సేవాకాలంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహచర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. గంగాధర పోలీస్ స్టేషన్‌తో తనకున్న అనుబంధాన్ని ఎప్పటికీ మరిచిపోలేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : వైద్యులు సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శనివారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐ ఎం యూ, ఐసీయూ, ఎస్ఎన్ సీయూ, మెటర్నిటీ వార్డుల్లో పరిశీలించిరోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై ఆరా తీశారు. రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది నిత్యం సమయానుసారంగా అందుబాటులో ఉండాలని సూచించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు.

వైద్య సేవలు ఎలా ఉన్నాయి?

ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆరా తీశారు. చిన్నారితో ఉన్న మహిళతో మాట్లాడారు. ఆసుపత్రికి ఎప్పుడు వచ్చారు? పాప ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

ఉన్నత విద్యను అభ్యసించాలి..

ఐఎంయూ వార్డులో చికిత్స పొందుతున్న బాలుడు, బాలికతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఏ అనారోగ్య సమస్యతో వచ్చారో.. ఆరా తీసి.. ఎక్కడి వరకు చదువుకున్నారు. అడిగి తెలుసుకున్నారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, ఐటీఐలో స్వయం ఉపాధి కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారు పూర్తి వివరాలతో వెళ్లి కలవాలని తెలిపారు. కోర్సుల్లో ఉచిత విద్య ఉంటుందని, మంచి ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, వైద్యులు సంతోష్, సుమన్ మోహన్ రావు, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ విప్, స్థానిక పె ద్ద పల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు శనివారం రోజున రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ శాఖ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సురేష్ గౌడ్ మరియు బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీధర్ బాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా పనిచేసిన అనుభవంతో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిగా పనిచేసుకుంటూ రాష్ట్రానికి ఎన్నో కోట్ల పెట్టుబడులు తీసుకొని వచ్చి యువతకు ఉపాధి కల్పన ఉద్యోగాలు కల్పించడం ఘనత ఆయనకే దక్కుతుందని, అంతే కాకుండా రాష్ట్రంలో అధికారం రావడం కొరకై మేనిఫెస్టో చైర్మన్గా ఉండి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి ప్రధాన భూమిక పోషించారనీ, మారుమూల ప్రాంతమైన మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని, మునుముందు ఆయన ఉన్నత పదవులు పొందుతూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

మున్సిపల్ కార్పొరేషన్‌లో సింగిల్ టెండర్లు రద్దు చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్

ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో యుఐడిఎఫ్ నిధులతో చేపట్టిన టె ండర్లకు సింగిల్ టెండర్లు మాత్రమే దాఖలు అయినందున వెంటనే వాటిని రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్పోరేషన్‌లో టెండర్ల ప్రక్రియ పై శనివారం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో సిపిఐ నాయకులతో పంజాల శ్రీనివాస్ సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నికలకు ముందు మంజూరైన 50 కోట్ల రూపాయల పనులకు టెండర్లు నిర్వహించిన వాటికి ఆమోదం లభించకుండా అడ్డుపడి కాంట్రాక్టర్లు తిరిగి అన్ని డివిజన్లకు ప్రాధాన్యమిస్తూ టెండర్లు నిర్వహిస్తే వాటిలో 87 టెండర్లలో 69 పనులకు సింగిల్ టెండర్ మాత్రమే దాఖలు కావడం చూస్తుంటే మున్సిపల్ కార్పొరేషన్ లో అవినీతి అక్రమాలు జరిగే అవకాశం ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. నగరంలో మౌలిక స దుపాయాల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసిందని, పెద్ద మొ త్తంలో ప నులకు కేవలం ఒక బిడ్ రావడం పలు అనుమానాలకు తావిస్తోందని, టెండర్ ప్రక్రియలో పోటి లేకపోవడం వల్ల ప్రభుత్వానికి న ష్టం జరిగే అవకాశం ఉందని,ప్రజా ధనం దుర్వినియోగం అయ్యే ప్ర మాదం ఉందని, పెద్ద పనులకు పలువురు కాంట్రాక్టర్లు పోటీపడే అవకాశం ఉన్నా ఈసారి సింగల్ టెండర్ మాత్రమే వేయడం వెనుక ఆంతర్యమేంటో అర్థంకావడం లేదని,నగర ప్రజలకు పలు అనుమానాలు కలుగుతున్నాయని,బిడ్ పక్రి య పారదర్శకత అంశాలపై అధికారులు సమగ్ర విచారణ జరిపించాలన్నారు. అవినీతి రాజ్యమేలుతుందని, అధికారులకు ము న్సిపల్ పై పట్టు లేకపోవడం సిగ్గుచేటని, వెంటనే మున్సిపల్ లో దాఖలైన సింగిల్ టెండర్లను రద్దు చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని పంజాల శ్రీ నివాస్ హెచ్చరించారు. సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, మార్ పైడిపల్లి రాజు పాల్గొన్నారు.

ధాన్యం తూకం వేయడంలో జాప్యం చేయొద్దు

కలెక్టర్ గరిమ అగ్రవాల్

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని తూకం వేయడంలో జాప్యం చేయవద్దని, సేకరణ ప్రక్రియ మరింత వేగవంతం చేసి సజావుగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ళు, తూకం వేగవంతం చేసి లోడింగ్ చేయడం, అపరల్ పార్క్, గోదాములు, రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాల శాఖ, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ శనివారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రోజూ వారీగా కొనుగోళ్ళ శాతం పెరిగేలా సంబంధిత పర్యవేక్షణ చేయాలని, ఈ దిశగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వేయడంలో జాప్యం చేయకుండా చూడాలని అన్నారు. సేకరణ ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని, తుది దశలో ఉన్న కేంద్రాలు త్వరితగతిన పూర్తయ్యేలా చూసి అక్కడి నుండి వాహనాలు, హమాలీలను ఇతర కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం తడవకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామనే భరోసా క్షేత్ర స్థాయిలో కల్పించాలని సూచించారు.అన్ లోడింగ్ చేసుకునేలా పర్యవేక్షణ చేయాలన్నారు. కేటాయించిన లక్ష్యం చేరుకోవడంలో జాప్యం చేస్తున్న మిల్లర్లతో మాట్లాడి వేగం పెంచేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానం

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : 202627 విద్యా సంవత్సరానికి గాను పెద్దపల్లి జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్) పాఠశాలల్లో 1వ తరగతి, 5వ తరగతుల్లో ప్రవేశం కొరకు జిల్లాకు చెందిన అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు 1వ తరగతి (నాన్ రెసిడెన్షియల్) లో 70 సీట్లు, 5వ తరగతి (రెసిడెన్షియల్) లో 73 సీట్లు కేటాయించడం జరిగిందని ఆయన వివరించారు.కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000/ లోపు, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,00,000/ లోపు ఉండాలని,1వ తరగతి నాన్ రెసిడెన్షియల్ ప్రవేశం కోరే విద్యార్థులు 01.06.2020 నుండి 31.05.2021 మధ్య జన్మించి ఉండాలి, ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే ప్రవేశానికి అర్హత ఉంటుందని తెలిపారు.ఆసక్తి గల వారు దరఖాస్తు ఫారాలను మే 16 నుండి జూన్ 05 వరకు జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం నుండి పొందవచ్చును. (కులం, ఆదాయం, పుట్టిన తేదీ, ఆధార్ కార్డు మొదలైనవి) జతపరిచి జూన్ 06వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు అదే కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

జగిత్యాల సమగ్రాభివృద్ధే లక్ష్యం

మున్సిపల్ చైర్ పర్సన్ వాణి శ్రీనివాస్

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : జగిత్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మా ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ పేర్కొన్నారు.జగిత్యాల పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వాణి శ్రీనివాస్ అధ్యక్షతన కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.సమావేశంలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణ పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణ, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, నాలాల శుభ్రత, వార్డు వారీగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు రూ.28 లక్షలు కేటాయించినట్లు తెలిపారు.పారిశుధ్య కార్మికుల సంక్షేమం కోసం సబ్బులు,నూనెలు, కాటన్ అప్రాన్లు, రెయిన్‌కోట్లు తదితర సామగ్రి కొనుగోలుకు 13 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో వనమహోత్సవ కార్యక్రమాల నిర్వహణ, మొక్కల నాటకం మరియు సంరక్షణ కోసం రూ.35 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ఆస్తుల డిజిటల్ మ్యాపింగ్, జియో ట్యాగింగ్ పనులకు రూ.10 లక్షలు, వాహనాల మరమ్మతులకు రూ.16 లక్షలు మంజూరు చేయడంతో పాటు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణకు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఇంకుడు గుంతల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. వాటన్నింటికీ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పలువురు కౌన్సిలర్లు తమ వార్డులకు సంబంధించిన సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు చైర్‌పర్సన్ తక్షణ ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో వైస్ చైర్పర్సన్ జీనత్ పర్వీన్ మునీరుద్దీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ కె. సత్యప్రణవ్, మే నేజర్ రషీద్, డి.ఈ. ఆనంద్, అసిస్టెంట్ ఇం జనీర్లు అనిల్, లక్ష్మి ,టి.పి.ఎస్.అశోక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వల్లంపట్లలో నాగపురి సేవలు

ప్రజాపక్షం/మద్దూరు/ ధూల్మిట్ట : ఆపదలో నిరుపేదల కుటుంబాలకి అండగా నిలువడమే కాకుండా, అనారోగ్యంతో బాధపడే వారి వైద్యం కోసం అన్ని రకాలుగా భరోసా కల్పిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరన్ కుమార్ గౌడ్. ఉమ్మడి మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన గీత కార్మికుడు గుండగోని రాజు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వ్యక్తిగతంగా10వేల రూపాయల ఆర్థిక సాయం గీతా కార్మికులు ప్రభుత్వం అందిస్తున్న సేఫ్టీ కిట్లను గీత కార్మికులు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. అలాగే అదే గ్రామంలోని నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన కొండ మమతకు అనారోగ్య సమస్యలతో వైద్యానికి పెద్ద మొత్తంలో కర్చులు కావడంతో తీవ్ర బ్బందికి గురౌతున్నారని స్థానిక నాయకుల అభ్యర్థనతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్‌ను సంప్రదించగా వెంటనే స్పందించిన కిరణ్ గౌడ్ వారి గురించి ఎంపి చామల కిరణ్ కుమార్ తో మాట్లాడి, సిఎంఆర్ఎఫ్ ద్వార, 60వేల రూపాయల విలువైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరన్ కుమార్ గౌడ్ శనివారం స్థానిక నాయకులతో కలసి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, జనగామ నియోజకవర్గం వ్యప్తంగా ఇప్పటి వరకు సుమారుగా 10కోట్ల రూపాయల పైగా విలువైన సిఎంఆర్ఎఫ్ మరియు ఎల్ఓసి చెక్కులను ఇస్తూ అండగా ఉన్నాని తెలిపారు. అలాగే తన శక్తి మేరకు అనేక ఆర్థిక సాహయాలు చేస్తూ ప్రజలకు సేవలను అందిసతున్నట్లు నాగపురి తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి, జిల్లా మంత్రి రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రిపొన్నం ప్రభకర్ గౌడ్, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక నాగపురి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థను గాలికి వదిలేశారు

మాజీ మంత్రి హరీష్‌రావు

రాష్ట్రంలో 30 డిఇఒ పోస్టులు ఖాళీ

ప్రజాపక్షం/ సిద్దిపేట జిల్లా ప్రతినిధి : రాష్ట్రంలో 33 జిల్లాలకు కేవలం ముగ్గురు మాత్రమే రెగ్యులర్ డీఈఓలు ఉన్నారని, 30 డీఈఓ పోస్టులు ఖాళీగా ఉంచి, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను గాలికి వదిలేశారని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని మాట్లాడారు. రాజకీయ కక్షతో మన ఊరు మనబడి కార్యక్రమాన్ని నిలిపివేసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని కుంటుపరిచారని ఆరోపించారు. ఉపాధ్యాయులకు డీఏలు, పెండింగ్ బిల్లులు రిటైర్మెంట్ బెనిఫిట్లు చెల్లించకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సిద్దిపేట జిల్లాను పదో తరగతి ఫలితాల్లో అగ్రగామిగా నిలపడంలో డీఈఓ శ్రీనివాస్ రెడ్డి విశేష కృషి చేశారని కొనియాడారు.

ఆధునిక వైద్య పరిజ్ఞానంతో.. రోగులకు మెరుగైన వైద్యమే లక్ష్యం

జగిత్యాలలో ఘనంగా 'మెడికవర్' వైద్య విజ్ఞాన సదస్సు

ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : వైద్య రంగంలో రోజురోజుకు విస్తరిస్తున్న ఆధునిక పరిజ్ఞానాన్ని వైద్యులు ఎప్పటికప్పుడు అవగాహన చేసుకొని ఆచరణలో పెట్టినప్పుడే రోగులకు నాణ్యమైన, అత్యాధునిక వైద్య సేవలు అందించగలమని పలువురు వైద్యులు అభిప్రాయపడ్డారు.కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం జగిత్యాల పట్టణంలోని ఏబి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన వైద్య విజ్ఞాన సదస్సు ఘనంగా నిర్వహించారు.పలువురు వైద్య నిపుణులు మాట్లాడుతూ వైద్య రంగం వేగంగా మారుతున్న నేపథ్యంలో కొత్త చికిత్స విధానాలు, శస్త్రచికిత్సా పద్ధతులు, అత్యవసర పరిస్థితుల నిర్వహణపై నిరంతర అధ్యయనం అవసరమని వైద్య నిపుణులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన వైద్య సేవలు అందాలంటే వైద్యులు ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం అత్యంత అవసరమని వారు వివరించారు. సదస్సులో ఎముకల వైద్యంలో క్లిష్టమైన కేసుల నిర్వహణ,రక్తనాళాల అత్యవసర సమస్యలు ,ప్రసూతి అత్యవసర పరిస్థితుల చికిత్స,వెన్నెముక శస్త్రచికిత్సల్లో వస్తున్న మార్పులు,ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు అందించే ప్రత్యేక చికిత్సా విధానాలు, వైద్య వృత్తిలో నైతిక విలువల ప్రాధాన్యం వంటి కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు. వైద్య సేవలు కేవలం వృత్తి మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత అని, ప్రతి రోగికి మానవీయ దృక్పథంతో సేవలు అందించాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు స్పష్టం చేశారు. వైద్యులు తమ పరిజ్ఞానాన్ని నిరంతరం పెంపొందించుకుంటూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ముందుకు సాగాలని వారు సూచించారు. ఇలాంటి విజ్ఞాన సదస్సులు వైద్యుల మధ్య అనుభవాల మార్పిడికి, క్లిష్టమైన కేసులపై అవగాహన పెంపొందించడానికి దోహదపడతాయని వైద్య నిపుణులు తెలిపారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి నుంచి ఒక విద్యా ప్రోత్సాహక గుర్తింపు మార్కు మంజూరైంది. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఏపీఐ అధ్యక్షులు డాక్టర్ శంకర్, కార్యదర్శి డాక్టర్ చక్రధర్, ఫాగ్సీ అధ్యక్షురాలు డాక్టర్ పద్మిని,ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ హేమంత్, కార్యదర్శి డాక్టర్ అకుతోట శ్రీనివాస్,మెడికవర్ వైద్యులు,జగిత్యాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వైద్యులు హాజరయ్యారు.

చట్టాలపై యువతకు అవగాహన

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

ప్రజాపక్షం/జగిత్యాల : చట్టాలపై యువత త ప్పనిసరి గా అవగాహన కలిగి ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కా ర్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివా రం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో స్నేహ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూయువత, బాలికలు తమ హక్కులు, చట్టాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించా రు. సమాజంలో మహిళల భద్రత, గౌరవం సమాన అవకాశాల కోసం ప్రభుత్వం అనేక చ ట్టాలు, పథకాలను అమలు చేస్తోందని, వాటి గురించి తెలుసుకోవడం ప్రతి బాలిక బాధ్యత అని అన్నారు.ప్రస్తుతం సోషల్ మీడియా ప్ర భా వం అధికంగా ఉన్న నేపథ్యంలో యువత, బాలికలు విద్యాభివృద్ధి, నైపుణ్యాల పెంపుదల వ్యక్తిత్వ వికాసానికి మాత్రమే సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే అసత్య ప్రచారాలు, తప్పుడు సమాచారానికి దూరంగా ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సానుకూల దృక్పథ ంతో వినియోగించాలని తెలిపారు.విద్యార్థినులు నిర్భయంగా ప్రశ్నించే అలవాటు పెంపొందించుకోవాలని, ప్రశ్నించడం ద్వారా జ్ఞానం పెరుగుతుందని అన్నారు. ఆత్మవిశ్వాసం, నాయక త్వ లక్షణాలు మరియు నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించా రు.బాల్య వివాహాలు, లింగ వివక్ష, సైబర్ నేరాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాల పై అవగాహన కలిగి ఉండడం అవసరమని పే ర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అధికారులు బాలికల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ప్రభుత్వం 33% రిజర్వేషన్ మహిళలకు కలిపిస్తున్న నేపథ్యంలో యువ బాలికలు గ్రామ స్థాయి నుండి కేంద్ర స్థాయి రాజకీయాల వరకు అవగాహనా చేసుకోవాలని అన్నారు.అదేవిధంగా అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాల్లో ప్ర జాప్రతినిధులు మాట్లాడే తీరును నిశితంగా గ మనించాలని అన్నారు.

డంప్ యార్డును తనిఖీ చేసిన కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్య పనుల మెరుగులో భాగంగా శనివారం రోజు కమీషనర్ ప్రఫుల్ నగరంలోని బైపాస్ రోడ్డులో గల డంపు యార్డును ఇంజనీరింగ్, పారిశుధ్య విభాగం అధికారులతో కలిసి సందర్శించారు. వ్యర్థాల నిర్వహణ పనుల్లో భాగంగా డంపు యార్డులో పేరుకుపోయిన పాత వ్యర్థాలను తొలగింపులో యంత్రాల సహాయంతో కొనసాగుతున్న బయోమైనింగ్ ప్రక్రియను స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు. ప్రస్తుతం ఈ ప్రక్రియ ఏ దశలో ఉంది ఎంత మేర వ్యర్థాలను బయోమైనింగ్ ద్వారా నిర్మూలించారనే వివరాలను ఇంజనీరింగ్, పారిశుధ్య విభాగాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. బయోమైనింగ్ పనులను మరింత వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్ట్ ప్రతినిధులను, అధికారులను ఆదేశించారు. అనంతరం డంపు యార్డులో వ్యర్థాల వల్ల అంతర్గతంగా వాయువుల కారణంగా పలు చోట్ల మంటలను పొగను కమీషనర్ పరిశీలించారు. పరిసర ప్రాంతాల ప్రజలకు, కాలనీ వాసులకు ఎలాంటి అబ్బందులు కలగకుండా తక్షణమే పొగను అదుపు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. డంపు యార్డులో నిరంతరం పర్యవేక్షిస్తూ ఫైర్ సేఫ్టీ చర్యలు పాటించాలని ఆదేశించారు.కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ పనిచేస్తోందని, వ్యర్థాల శాశ్వత పరిష్కారం చూపేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డంపు యార్డు ద్వారా స్థానిక ప్రజలు ఇబ్బందులు కలగకుండా బయోమైనింగ్ ప్రక్రియ వేగవంతం చేశామని తెలిపారు. ప్రజల ఇబ్బందులు త్వరలోనే తొలగిస్తామని తెలిపారు.

'గిన్నిస్ వరల్డ్ రికార్డు'లో మెదక్ చిన్నారి ప్రాణ్యా

ఐదేళ్ల వయసులోనే అరుదైన ఘనత

ప్రజాపక్షం/మెదక్ : మెదక్ పట్టణానికి చెందిన ఐదేళ్ల చిన్నారి ఎర్ర ప్రాణ్యా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతూ గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించింది. చిన్న వయసులోనే సంగీతం పై ఉన్న ఆసక్తి సాధనతో ఈ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 2న హైదరాబాద్‌లో నిర్వహించిన భారీ కీబోర్డు ప్రతిభా పోటీల్లో ప్రాణ్యా పాల్గొంది. ఈ సందర్భంగా చిన్నారి గంటపాటు నిరంతరాయంగా కీబోర్డును వాయిస్తూ తన ప్రతిభను ప్రదర్శించి రికార్డు సృష్టించింది. ఈ పోటీల్లో ప్రపంచంలోని 22 దేశాల నుంచి సుమారు 2,000 మంది కీబోర్డు వాయిద్య కారులు పాల్గొన్నారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 777 మందికి గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం లభించగా, మెదక్ చెందిన ప్రాణ్యా కూడా ఆ జాబితాలో నిలిచింది. శుక్రవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఉన్న విక్టరీ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రాణ్యాకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్‌ను అందజేశారు. ప్రాణ్యా ఈ ఘనత సాధించడం పై తల్లిదండ్రులు ఎర్ర ప్రసాద్, సత్యప్రియ, కుటుంబ సభ్యులు, సంగీత గురువులు, స్థానిక ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే అంతర్జాతీయ గుర్తింపు సాధించిన ప్రాణ్యా భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

ఎరువులు, విత్తనాల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాపక్షం / కాగజ్ నగర్ : కాగజ్ నగర్ మండలంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పిసిలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన రూ.2,56,785 విలువైన విత్తనాల విక్రయాలపై అధికారులు స్టాప్ సేల్ విధించారు. దుకాణాల్లో స్టాక్ బోర్డులు, ధరల పట్టికలు సక్రమంగా ప్రదర్శించకపోవడంపై డీలర్లను హెచ్చరించారు. వ్యవసాయ శాఖ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ వరుణ్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, విజిలెన్స్ ఎస్ఐలు, డీలర్లు పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి

సిపిఐ ఎంఎల్ (మాస్‌లైన్) డిమాండ్

ప్రజాపక్షం / నిర్మల్ రూరల్ : కేంద్ర ప్రభుత్వం విపరీతంగా పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, 'సర్'ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో సిపిఐ ఎంఎల్ (మాస్‌లైన్) పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలపై అధిక ధరల భారం వేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఈ సందర్భంగా నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ (మాస్‌లైన్) ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్ట రాజన్నలు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని మోదీ సర్కార్ ఎన్నికల ముందు ఏలాంటి ధరలు పెంచబోమని ప్రజలకు మాయమాటలుచెప్పి ఆ తర్వాత విపరీతంగా పెట్రోల్,డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచిందని మండిపడ్డారు. మరోవైపు ఎస్.ఐ.ఆర్. పేరుతో ఓట్ల తొలగింపు కుట్రలు చేస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. మతం ముసుగులో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న విభజన రాజకీయాలను, కుట్రలను ప్రజలందరూ అర్థం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని, పెంచిన ధరలను తగ్గించే వరకు అన్ని వర్గాల ప్రజలు ఏకమై పోరాడాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ (మాస్‌లైన్) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాం లక్ష్మణ్, బక్కన్న కె.లక్ష్మీ , ఎస్.గంగన్న, వి.మహేందర్, అలాగే ముఖ్య నాయకులు గఫూర్, చాంద్‌పాషా, మోహన్, బాజీరావు , తదితరులు పాల్గొన్నారు.

సమాజాన్ని చైతన్యం చేయడంలో విద్యార్థులే ముందుండాలి

ప్రజాపక్షం/నిజామాబాద్ : పిడిఎస్‌యు ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణా తరగతులు నగరంలోని శ్రీనగర్ కాలనీలో పిడిఎస్‌యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కర్క గణేష్ అధ్యక్షతన నిర్వహించారు. రాజకీయ శిక్షణ తరగతులకు సిపిఐఎంఎల్(మాస్‌లైన్) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ ప్రారంభ ఉపన్యాసకులుగా మాట్లాడారు. నర్ర రామారావు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జీవ పరిణామ సిద్ధాంతం అనే అంశంపై బోధిస్తూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సామాజిక అవగాహన, ఉద్యమ చైతన్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో పలు ముఖ్యమైన అంశాలపై చర్చలు నిర్వహించామన్నారు. జీవపరిణామ సిద్ధాంతంతో ప్రపంచంలోని జీవజాతులు ఎలా అభివృద్ధి చెందాయో ప్రకృతి మార్పులకనుగుణంగా జీవులు ఎలా రూపాంతరం చెందాయో వివరించారు. మూఢ నమ్మకాలంటే శాస్త్రీయ ఆలోచన ఎంతో అవసరమని, సమాజాన్ని శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. రాజకీయ శిక్షణా తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులు సమాజాన్ని శాస్త్రీయంగా అర్థం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాల్లో చురుగా పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అనిల్, అవుర్, నసీర్, వైష్ణవి, నితిన్, సృజన్, నవీన్, సాయిబాబా, మహేష్, మణితేజ, దీపిక, మున్నా, జీవన్, మహేందర్, హేమాంజలి, అరవింద్, బన్నీ, జీవన్, రాంచందర్, మమత, తారచంద్, ప్రభాకర్, అరవింద్, రాజేష్, రాము పాల్గొన్నారు.

పకడ్బందీగా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు

కలెక్టర్ కె. హరిత

ప్రజాపక్షం / ఆసిఫాబాద్: ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శనివారం జిల్లాలోని కెరమెరి మండలం కొరారి కొత్తగూడ గ్రామానికి జూన్ 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులు విచ్చేస్తున్న సందర్భంగా ఆమె అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహప్రవేశాలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించి, వాటిని చక్కగా అలంకరించాలని సూచించారు. గ్రామస్తులతో సహపంక్తి భోజనంతో పాటు లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం ఉన్నందున సమావేశ వేదిక వద్ద పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నుండి గ్రామానికి వచ్చే దారిలో స్వాగత తోరణాలు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని, పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులకు ఘనంగా స్వాగతం పలికేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, దేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, గృహ నిర్మాణ శాఖ పీడీ ప్రకాష్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

బాలికలు, మహిళలు తమ హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో మహిళ వారోత్సవాలలో భాగంగా మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు, బాలికల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకువచ్చాయని తెలిపారు. సమాజంలో మహిళలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. బాల్య వివాహాలపై సమాచారం అందితే వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉల్లాస కార్యక్రమంలో భాగంగా సిర్పూర్ యు మండల కేంద్రానికి చెందిన 74 ఏళ్ల వృద్ధురాలు మెస్రం జిజాబాయి ఉల్లాస పరీక్ష రాసి ఉత్తీర్ణులైనందుకు కలెక్టర్ ఆమెను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా సంక్షేమ అధికారి స్వరూపారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధి ప్రమీల, మహిళలు, బాలికలు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తారు

కలెక్టర్ రాజర్షి షా

ప్రజాపక్షం/ ఆదిలాబాద్ రూరల్ : ఎదగాలనే గట్టి సంకల్పం ఉంటే మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించగలరని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కిశోర బాలికల ''యువతుల మాక్ పార్లమెంట్'' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కిశోర బాలికలు మొబైల్ ఫోన్లు, ప్రేమ వ్యవహారాలు వంటి ఆకర్షణలకు, బాల్య వివాహాలకు దూరంగా ఉంటూ లక్ష్య సాధనపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు 9 నుండి 12వ తరగతి వరకు కీలకమైన సమయమని, ఈ దశలో బాగా చదివితే పోటీ పరీక్షల్లో సులువుగా విజయం సాధించవచ్చన్నారు. కేజీబీవీలలో విద్యార్థుల కోసం స్పేస్, ఆస్ట్రోనమీ ల్యాబ్‌లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. మాక్ పార్లమెంట్ ప్రదర్శించిన బాలికలను అభినందించి, అంగన్‌వాడీ టీచర్ మయూరితో పాటు పలువురు మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీ సీఈఓ రవి, అధికారులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజాపక్షం/నిజామాబాద్ : విద్యార్థి దశ నుండే బాలికలు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా వారోత్సవాలను పురస్కరించుకుని కలెక్టరేట్‌లో శనివారం కిశోర బాలికలతో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేయగా అదనపు డీసీపీ శుభం నగ్రాలే, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లావ్యాప్తంగా ఆయా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు చెందిన బాలికలు స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, ప్రతిపక్ష సభ్యుల పాత్రలను పోషిస్తూ సభా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించటం ద్వారా చట్టసభలలో జరిగే సమావేశాల తీరును కళ్లకు కట్టినట్లు ఆవిష్కరింపజేశారు. మహిళా సాధికారత, బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత, ఉపాధి అవకాశాలు, సమాజాభివృద్ధి తదితర అంశాలపై మ్మెల్యేలుగా వ్యవహరించి వారు ప్రశ్నలను లేవనెత్తగా సంబంధిత శాఖల మంత్రుల పాత్రను పోషించిన బాలికలు సమాధానాలు తెలుపుతూ మహిళలు, బాలికల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై వివరించారు. దాదాపు రెండు గంటలకు పైగా మాక్ పార్లమెంట్ సెషన్ అద్యంతరం ఎంతో ఆసక్తిగా కొనసాగింది. చట్ట సభలకు ప్రాతినిధ్యం వహించే ప్రజాప్రతినిధుల పాత్రలో బాలికలు సమాధానాలు తెలుపుతూ మహిళలు, బాలికల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై వివరించి కలెక్టర్ మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించడం, సముచిత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించటమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తాము ఆశించిన దాని కంటే ఎంతో ఉత్తమంగా బాలికలు రాణించి మాక్ పార్లమెంట్‌ను విజయవంతం చేశారని ప్రశంసించారు. బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలు సమ దృష్టితో పెంచాలని, బాలికల పట్ల వివక్షను ప్రదర్శించకూడదని వారు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రోత్సహించాలని హితవు పలికారు. బాలికల విద్యకు తల్లిదండ్రులు ప్రాధాన్యతనివ్వటంతో కేరళలో అక్షరాస్యత 90శాతానికి పైగా ఉందని, అదే స్ఫూర్తితో తెలంగాణలో కూడా అక్షరాస్యతను గణనీయంగా వృద్ధి చెందేలా ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ సాయన్న, డీఈఓ అశోక్, డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, పద్మ, అధికారులు, విద్యార్థినులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నిందితులకు జరిమానా

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : ఈ వారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 138 నమోదు కాగా, రూ. 11.10లక్షల జరిమానా, తొమ్మిది మందికి జైలు శిక్ష విధించారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో వారం వారం జరిమానాలు పెరుగుతున్నాయి. ఆ స్థాయిలో కేసులు కూడా పెరుగుతున్నాయి. కానీ ప్రజల్లో అవగాహన లోపం కారణమా... దీనికి అంతిమ పరిష్కారం లేదా... ప్రజలు, ప్రభుత్వం కలిసి ఈ డ్రంక్ అండ్ డ్రైవ్‌పై తీసుకోవాల్సిన చర్యలు ఏంటని సభ్య సమాజం ఆలోచించాల్సిన పరిస్తితి ఎంతైనా ఉంది.. నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో అన్ని లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పిఎస్‌లలో గడిచిన వారంరోజుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 138 మంది పట్టుబడగా వారిని నిజామాబద్, బోధన్, ఆర్మూర్ కోర్టులలో వారిని హాజరు పరచగా ఇందులో 9 మందికి వారంరోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని, మిగిలిన వారికి రూ. 11,10,000 జరిమానా విధించమైనదని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీసు స్టేషన్ పరిధిలలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఈవారం 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు వాహన తనిఖీలు నిర్వహించగా మొత్తం 138 కేసులు నమోదు చేయడం జరిగింది. ప్రజలు గమనించాల్సిన విషయాలు ఏమంటే మద్యం సేవించి వాహనాలు నడపరాదు. వాహనదారులు వాహనానికి సంబంధించిన పత్రాలు సక్రమంగా తమవద్ద ఉంచుకోవాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారి లైసెన్సులు ఆరునెలల పాటు సస్పెండ్ చేయబడుతాయన్నారు. మద్యంసేవించి వాహనం నడిపి అనుకోని రోడ్డు ప్రమాదం జరిగినట్లయితే ఇన్సురెన్సు లభించదన్నారు. మైనర్లు తాగి వాహనం నడిపి పోలీసు వారికి దొరికినట్లయితే మైనర్, వెహికల్ ఓనర్‌పైన చార్జ్ షీట్ నమోదు చేయబడును, అలాగే జైలుశిక్ష విధించే అవకాశం ఉందన్నారు. ఒకసారి కంటే ఎక్కువ సార్లు పట్టుబడినట్లయితే జైలుశిక్ష విధించబడుతుందన్నారు. మోటర్ వెహికల్ యాక్ట్ 1989 (చట్టం సవరణ 2019) అమలులో ఉన్నందున డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మొదటిసారి పట్టుబడినట్లయితే రూ. 10 వేల జరిమానా లేదా ఆరునెలల జైలుశిక్ష లేదా జరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడుతుందన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్‌లో రెండోసారి పట్టుబడినట్లయితే రూ. 15 వేల జరిమానా లేదా జైలుశిక్ష లేదా జైలుశిక్షతో పాటు జరిమానా విధించబడుతుందన్నారు. ఇన్ని గమనికలు ప్రతివారం వివిధ మాధ్యమాలలో ప్రజలకు అవగాహన పరిచినా కేసులు పెరిగిపోతుండడంతో ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రధాన కారణం కాగా ఈ డ్రంక్ అండ్ డ్రైవ్‌ను తగ్గించుటకు ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు ఏంటనేది మేధావులు ఆలోచించాల్సిన అవసరమెంతైనా ఉందని తెలుస్తుంది.

సరండి శివారులో అర్ధరాత్రి మట్టి తరలింపు

ప్రజాపక్షం / వాంకిడి : వాంకిడి మండలంలోని సరండి గ్రామ శివారులో రాత్రి వేళల్లో పెద్దఎత్తున మట్టి తరలింపు జరుగుతోంది. జెసిబి సహాయంతో తవ్వకాలు జరుపుతూ పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామ శివారులోని ఒర్రెలు, వాగులు, కాలువలు, వ్యవసాయ భూముల పరిసరాల్లో ఈ తవ్వకాలు సాగుతున్నాయి. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ట్రాక్టర్లు అతివేగంగా సంచరిస్తుండటంతో గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు. భారీ శబ్దాల వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు నిద్రలేక ఇబ్బందులు పడుతున్నారు. అధిక లోడు వాహనాల వల్ల రహదారులు దెబ్బతినడమే కాకుండా దుమ్ము, ధూళి కాలుష్యం పెరుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారాన్ని ప్రశ్నించిన వారిని నిర్వాహకులు బెదిరింపులకు గురిచేస్తున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు స్పందించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.

మానవత్వం చాటుకున్న మున్సిపల్ పాలకవర్గం

ప్రజాపక్షం/రామాయంపేట: సమాజంలో బంధాలు, అనుబంధాలు కనుమరుగవుతున్న ఈరోజుల్లో మానవత్వాన్ని చాటిచెప్పే ఒక హృదయవిదారక ఘటన రామాయంపేట మున్సిపాలిటి పరిధిలో చోటుచేసుకుంది. అనాథగా జీవిస్తూ మృతిచెందిన మహిళ శవానికి శనివారం మున్సిపల్ పాలకవర్గం దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించి తమ ఉదారతను చాటుకున్నారు. మున్సిపాలిటి పరిధికి చెందిన ఎరుకల విజయ అనే మహిళ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుంది. ఆదరించేవారు లేక తన నివాసమైన పూరిగుడిసెలో ఆమె నరకయాతన అనుభవిస్తూ గత రెండు రోజుల క్రితం మృతిచెందింది. ఒంటరిగా ఉండడంతో ఆమె చనిపోయిన విషయం ఎవరికి తెలియలేదు. గుడిసెలో నుండి దుర్వాసన రావడంతో స్థానికులు గమనించి విజయ మృతిచెందిన విషయాన్ని మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజుకు సమాచారం అందించారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన తన పాలకవర్గ సభ్యుల సహకారంతో అనాథగా పడి ఉన్న విజయ శవాన్ని చూసి చలించిపోయారు. పాలకవర్గమే దగ్గరుండి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్లు అంత్యక్రియలకు కావాల్సిన ఏర్పాట్లు చేసి దహన సంస్కారాలు పూర్తిచేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచమ్మల గణేష్, దాకి స్వామి, సాలమాన్ రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

జొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

ప్రజాపక్షం / భైంసా : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని, దళారులకు జొన్నలు విక్రయించి నష్టపోవద్దని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. భైంసా పట్టణంలోని మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైతన్య మండల మహిళా సమాఖ్య భైంసా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రంతోపాటు, కుబీర్ మండల కేంద్రంలో కుబీర్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు క్వింటాలుకు రూ. 3699 కనీస మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. రైతులు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు తమ పంటను తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు పారదర్శకంగా చెల్లింపులు జరుగుతాయని, ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. రైతుల సంక్షేమమే, ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

కుబీర్ మండల కేంద్రంలో రైతు వేదికలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ముథోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ అందజేశారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 80 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ, పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాయన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

'స్నేహ' కార్యక్రమంలో భాగంగా మాక్ పార్లమెంట్

బాలికల ప్రతిభ, హక్కులు, భద్రత, విద్య అంశాలపై చర్చ

ప్రజాపక్షం/మెదక్ : మెదక్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ''స్నేహ'' కార్యక్రమంలో భాగంగా మాక్ పార్లమెంట్ ఆకట్టుకుంది. వివిధ మండలాల నుంచి ఎంపికైన బాలికలు సభాపతి, మంత్రులు, ప్రతిపక్ష సభ్యుల పాత్రలు పోషిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ పని తీరును ప్రతిబింబించారు. బాలల హక్కులు, బాలికల భద్రత, బాల్య వివాహాల నిర్మూలన, విద్య ఆరోగ్యం, పారిశుద్ధ్యం, సైబర్ భద్రత వంటి అంశాలపై విద్యార్థినులు చర్చించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ బాలికలు హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాలని, మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలను పెంపొందిస్తాయని అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ సైబర్ నేరాలు, పొక్సో చట్టం, స్టాకింగ్ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, జెడ్పి సిఇఓ ఎల్లయ్య, డిఆర్‌డిఓ శ్రీనివాసరావు, డీఎస్పీ ప్రసన్న కుమార్, డిడబ్ల్యుఓ హేమ భార్గవి, అడిషనల్ డిఆర్‌డిఓ సరస్వతి, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

ధాన్యం అన్‌లోడింగ్‌పై నిరంతరం పర్యవేక్షణ

కలెక్టర్ భవేశ్ మిశ్రా

ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ : జిల్లాలో ధాన్యం, కొనుగోలు, అన్‌లోడింగ్ ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఎక్కడా జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. శనివారం లోకేశ్వరం మండలంలోని సాత్‌గావ్, నగర్, గ్రామాల్లో ఉన్న రైస్ మిల్లులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లను సమీక్షించారు. సాత్‌గావ్ గ్రామంలోని శ్రీదుర్గా రైస్ మిల్లును సందర్శించిన కలెక్టర్, అక్కడ యంత్రాల సహాయంతో జరుగుతున్న ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక యంత్రాలవినియోగం ద్వారా తక్కువ సమయంలో, తక్కువ మంది హమాలీలతో అధిక పరిమాణంలో ధాన్యం సంచులను అన్‌లోడ్ చేయవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని ఇతర రైస్ మిల్లుల యాజమాన్యాలు కూడా ఇటువంటి అధునాతన యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తనిఖీల సందర్భంగా మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్య మిల్లుల నిల్వ సామర్థ్యం, ఇప్పటివరకు అన్‌లోడ్ చేసిన ధాన్యం పరిమాణం, ప్రస్తుతం పనిచేస్తున్న హమాలీల సంఖ్య తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, లోకేశ్వరం తహసిల్దార్ సూర్యారావు పాల్గొన్నారు.

ఇవిఎం గోదాం తనిఖీ

కలెక్టరేట్ సమీపంలో గల ఇవిఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంకు సంబంధించిన అన్ని రికార్డులను, రిజిస్టర్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును సమీక్షించారు.

పేటలో కలెక్టర్ విస్తృత పర్యటన

ప్రజాపక్షం/అశ్వరావుపేట: జిల్లా కలెక్టర్ అంకిత్ శనివారం అశ్వరావుపేటలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులు, తహశిల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యావాతావరణం కల్పించేలా అన్ని ప్రమాణాలు పాటించాలన్నారు. పాఠశాలకు అనుసంధానంగా రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి మౌళిక సదుపాయాలు అందుబాటులోనికి తేవాలన్నారు.

అమెరికా నుంచి వచ్చి తల్లికి దహన సంస్కారాలు

ప్రజాపక్షం/ ఖమ్మంఅర్బన్ : అమెరికాలో స్థిరపడిన కూతురు తల్లి మృతి వార్త తెలుసుకుని తన స్వగ్రామానికి వచ్చి దహన సంస్కారాలు నిర్వహించిన ఘటన మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కుతుంబాక సావిత్రి గురువారం మృతిచెందారు. ఆమె భర్త ఐదేండ్ల క్రితమే మృతి చెందగా ఆమెకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె సుభాషిణితో కలిసి సావిత్రి నివసిస్తుంది. తల్లి మృతి వార్త తెలుసుకుని అమెరికా నుంచి వచ్చిన చిన్న కుమార్తె పాలేటి శ్రీదేవి (చిన్న చిట్టి) శనివారం దహన సంస్కారాలు నిర్వహించింది. తన తల్లి రుణం తీర్చుకునే అవకాశం ఈవిధంగా రావడం బాధాకరంగా ఉందని శ్రీదేవి విచారణ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులకు సన్మానం

ప్రజాపక్షం/ఖమ్మంక్రైం: దీర్ఘకాలంగా పోలీసుశాఖలో వివిధ పోలీసుస్టేషన్లు, విభాగాల్లో విధులు నిర్వహిస్తూ శనివారం ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులను పోలీసు కమిషనర్ సునిల్‌దత్ శాలువాలు, పూలమాలలో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ వివిధ విభాగాల్లో శాతిభద్రతల పరిరక్షణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పోలీసు శాఖకు ఎనలేని సేవలందించారని కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పటునందించిన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన వారిలో ఖమ్మం మహిళ పోలీసు స్టేషన్ ఎస్ఐ బి.నాగేశ్వరరావు, టూటౌన్, ముదిగొండ ఎఎస్ఐలు ఎన్ ఉప్పయ్య, ఎం గురునాథం, ఖమ్మం కమ్యూనికేషన్ ఎస్ఐ పి లక్ష్మణ రావు, మధిర పట్టణ పోలీసు స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ పి ప్రకాష్‌రావు ఉన్నారు. ఈ కారక్యక్రమంలో ఎఆర్ ఎసిపి నర్సయ్య, ఆర్ఐ కామరాజు, అసోసియోషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిత్యావసరాలు, ఆహార పదార్థాల సరఫరాకు టెండర్లు : ఐటిడిఎ పిఒ

ప్రజాపక్షం/భద్రాచలం: ఐటిడిఎ ద్వారా నిర్వహిస్తున్న గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు నిత్యావసరాలు,ఆహార పదార్థాలు సరఫరా చేసేందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఎ పిఒ రాహుల్ తెలిపారు. కూరగాయలు, అరటిపండ్లు, స్కిన్‌లెస్ చికెన్ సరఫరా చేసేందుకు ఆసక్తున్న వారు నేటి నుండి జూన్ 5వ తేది వరకు ఐటిడిఏ కార్యాలయంలో రూ.2 వేలు చెల్లించి టెండర్ ఫారాలు తీసుకుని ధారావత్ సొమ్ము కూరగాయలకు రూ.50వేలు, పండ్లకు రూ.50వేలు, స్కిన్‌లెస్ చికెన్ రూ.50 వేల డిమాండ్ డ్రాప్ రూపంలో టెండర్ ఫారానికి జతచేసి బాక్స్‌లో సమర్పించాలని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి సరఫరా దారులకు డిపాజిట్‌లో 20 శాతం రాయితీ కలదని తెలిపారు. పాన్, టిన్ కార్డు నెంబర్లు, సొంత దుకాణం, బ్యాంకు ఖాతా కలిగి ఉండి ఉమ్మడి జిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు. 6వ తేదిన ఐటిడిఏ సమావేశ మందిరంలో ఉ.11 గం.లకు టెండర్లు తెరుస్తారని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాపక్షం/తల్లాడ : తల్లాడ మండల పరిదిలోని రామానుజవరం సమీప ంలో గ్రీన్‌ఫీల్డ్ హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన పలువురికి గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం అన్నవర ం నుంచి హైదరాబాద్‌కు రామానుజవరం సమీపంలో అదుపుతప్పి రహదారి ఎడమవైపుకు ఉన్న రేకు బారికేడ్‌ను బ లంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు పల్టీలు కొట్టి హైవేపై ఎగిరిపడిం ది. ఈ ప్రమాదంలో కారును నడుపుతున్న స్వర్ణకంటి జశ్వత్ (36) అలియాస్ అశోక్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బొల్లారం పోలీస్‌స్టేషన్‌లో 2021 బ్యాచ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ప్రమాదంలో జశ్వంత్ భార్య కిరణ్‌మౌనికకు కాలువిరిగింది. కుమార్తె మా న్య కు కాలుకు గాయాలయ్యాయి. కుమారుడు కళ్యాణ్ రామ్ ప్రమాదం నుంచి బయటపడ్డాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం:జూన్ 5 నుండి నిర్వహించనున్న పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయం కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జూన్ 5నుండి 12వ తేది వరకు ఉ.9.30గం.ల నుండి మ.12.30 గం.ల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిలాల్లో మొత్తం 1399 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారని, వారికోసం నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు చెప్పారు.

అధికారుల మౌనానికి అర్థమేమిటి...?

- ప్రభుత్వ భూముల ఆక్రమణల్లో సంపన్నులు, అధికారులు
- ఫెన్సింగ్ తొలగించి మరీ ఆక్రమణ
- రూ. లక్షలు చేతులు మారుతున్న వైనం
- అధికారులపై ఒత్తిడి తెస్తున్నది ఎవరు....?

ప్రజాపక్షం/ ఖమ్మం: ప్రజల ఫిర్యాదుల పైన స్పందించాల్సిన అధికారులు మౌనం వహించారంటే నానా అర్థాలు వెతకాల్సిందే. పేదలపై ఒంటికాలిపై లేచే పెద్దలకు సంపన్నులు, రాజకీయ నాయకులు , మాజీ అధికారుల ఆక్రమణలు కనిపించక పోవడం శోచనీయం. ప్రభుత్వ, ఎన్నెస్పి స్థలాల ఆక్రమణకు సంబంధించి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా అధికారులు మౌనం వహించడం వెనుక ఒక ప్రజాప్రతినిధి అనుచరుల హస్తముందని ఆయన పేరుతోనే అధికారులపై ఒత్తిళ్లు తెస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఖమ్మం నగరంలో రెండు దశాబ్దాల క్రితం ఎన్నెస్పి కాలువ కట్టల పైన పేదలు గుడిసెలు వేసుకుని జీవించే వారు. అయితే పేదల గుడిసెలు ప్రభుత్వ స్థలాల్లో ఉన్నాయని న్యాయస్థానాలను ఆశ్రయించి కొందరు వ్యక్తులు కుట్ర పూరితంగా పేదలను అక్కడి నుంచి తరిమేసే విధంగా వ్యవహరించారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించడం వెనుక ఒక పెద్ద కుట్ర దాగి ఉందని ఇప్పుడు అవగతమవుతుంది. పేదల గుడిసెలను తొలగిస్తే చుట్టు ఉన్న మనమే ఈ స్థలాన్ని ఆక్రమించుకోవచ్చునని భావించారు. గ్రీన్‌బెల్ట్ పేరుతో ప్రజాప్రతినిధులతో ప్రకటన చేయించి ఆ తర్వాత క్రమంగా ఆక్రమించడం ప్రారంభించారు. అష్టలక్ష్మి దేవాలయ సమీపంలో అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. తాజా మాజీ కార్పొరేటర్ భర్త ఒకరు మధిరకు చెందిన ఓ వ్యాపారితో చేతులు కలిపి ఏకంగా ఫెన్సింగ్‌ను తొలగించి లోపలికి వేశారు. ఈ ఫెన్సింగ్ జరపడం కారణంగా వ్యాపారికి సుమారు 150 గజాలు కలిసి రాగా ఈ విషయంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు సమాచారం. గత ఫెన్సింగ్ తొలగింపును ఇప్పుడు అధికారులు పరిశీలిస్తే స్పష్టంగా కనపడుతుంది. మరో అధికారి ఏకంగా ఫెన్సింగ్‌ను తొలగించి కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసి స్థలానికి రక్షణ కల్పించారు. దీనిపై అధికారులు స్పందించడం లేదు. చాలా మంది 66 అడుగుల వెడల్పు గల ఈ కాలువపై నిర్మాణాలు చేపట్టారు. గజం రూ. 50వేలు కనీస ధర పలికే ఈ ప్రాంతంలో విలువైన భూముల ఆక్రమణ జరుగుతుంటే అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సామాన్యులు గుడిసెలు వేస్తే పోలోమని యుద్ధాన్ని తలపించే రీతిలో దాడులు చేసే అధికారులు ఫిర్యాదులు అందినా పట్టించుకోకపోవడం వెనుక ఉన్న రాజకీయ అదృశ్య శక్తులపై ఇప్పుడు చర్చ సాగుతుంది.

బోర్డుల ఏర్పాటు వెనుక మతలబు ఏమిటి....?

ఆక్రమణలకు సంబంధించి వారం క్రితం వరకు తమకు పట్టాలు ఉన్నాయని దీనికి సంబంధించి కార్పొరేషన్ అధికారుల అనుమతులు ఉన్నాయని చెప్పిన ఓ రాజకీయ నాయకుని బంధువులు మీడియాలో వార్తలు రాగానే వెంటనే ప్లేటు పిరాయించారు. ఈ స్థలంలోని నిర్మాణం ఫలానా వ్యక్తికి సంబంధించిందని బోర్డు ఏర్పాటు చేశారు. వారం క్రితం వరకు వితండ వాదం చేసిన తర్వాత ఏమి మతలబు జరిగిందో కానీ ఎన్నెస్పి స్థలంలో నిర్మించిన ఓ షెడ్డుకు మూలగుండ్ల వేణు యజమాని అంటూ బోర్డు ఏర్పాటు చేశారు. ఆంధ్రా ప్రాంతం నుంచి ఖమ్మం నగరానికి చేరుకుని వ్యాపారంతో మొదలై రాజకీయంగా ఎదిగిన ఆయన ఈ ఆక్రమణలు, ఫెన్సింగ్‌ల తొలగింపు వెనుక చక్రం తిప్పుతున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ ఆక్రమణలను యధేచ్ఛగా కొనసాగించేందుకే పార్టీ మారి ఇప్పుడు అధికార దర్పాన్ని ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి.

రాజకీయ ఒత్తిళ్లే కారణమా....?

ఆక్రమణదారులపై ముఖ్యంగా సంపన్నులు, అధికారులపై చర్యలు తీసుకోకపోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లే కారణమా అన్న దానిపై ఇప్పుడు చర్చ సాగుతుంది. సహజంగా ప్రభుత్వ ఆధీనంలో ఉండి ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన తర్వాత ఆక్రమణలు జరిగితే వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవడం అనవాయితీ. కానీ ఎన్నెస్పి కాలువల పైన, సమీప భూముల పైన జరుగుతున్న ఈ ఆక్రమణలను అధికారులు చేష్టలూడిగి చూస్తుండడం వెనుక బలమైన రాజకీయం పనిచేస్తుందని అధికారులపై తీవ్ర ఒత్తిడి తీసుకు వస్తున్నారని తెలుస్తుంది. నెల రోజుల కింద ఎన్నెస్పి ఆక్రమణలకు సంబంధించి ఫిర్యాదు చేసిన వెంటనే అర్బన్ రెవెన్యూ అధికారులు కార్పొరేషన్ సిబ్బంది తక్షణ చర్యలు తీసుకుంటామని ఆక్రమణల విషయం తమ నోటీసులో ఉందని చెప్పిన ఇప్పటికీ కనీస ఆ ప్రాంతాన్ని పరిశీలించకపోవడం వెనుక రాజకీయ ఒత్తిడే కారణమని తెలుస్తుంది. ఇటీవల ఘర్షణ జరిగిన మాజీ కార్పొరేటర్ మరో వ్యక్తి భూ వివాదంలో కూడా ఒక ప్రజాప్రతినిధి అనుచరులుగా చెప్పుకునే కొందరు ఉన్నట్లు అందుకే అధికారులు మౌనం వహిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పిన ప్రజా ప్రతినిధులు ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉంటున్నారన్నది కూడా నగరంలో చర్చ సాగుతుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఆలోచన చేసి ఆక్రమణలను తొలగించక పోతే త్వరలోనే పేదలు ప్రభుత్వ స్థలాలను అక్రమించి నివాసాలు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. సంపన్నులే ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న సమయంలో పేదలు తలదాచుకునేందుకు గుడిసెలు ఏర్పాటు చేస్తే తప్పేంటన్న వాదన బలంగా వినపడుతుంది. అధికారులు ఏమి చేస్తారో వేచి చూడాలి మరీ.

విఒఎల సమ్మెకు సిపిఐ మద్దతు

ప్రజాపక్షం/అశ్వాపురం:మే 22 నుంచి కొనసాగుతున్న విఒఎల సమ్మెకు సిపిఐ అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్ మద్దతు ప్రకటించారు. విఒఎల డిమాండ్లు న్యాయమైనవేనని, ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. వీఓఏలకు రూ 26వేల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, అర్హత కలిగిన వారికి సిసిలుగా పదోన్నతులు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు, ట్యాబ్‌ల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే విఒఎల పోరాటానికి పూర్తి స్థాయిలో అండగా నిలిచి ఉద్యమం చేపట్టేందుకు సిపిఐ పార్టీ వెనుకాడదని తెలిపారు. సమ్మెల్లో విఒఎలు పాల్గొన్నారు.

డబ్బుల కోసం ఎదురుచూస్తున్న కౌన్సిలర్లు

'ప్రజాపాలన- ప్రగతి' కార్యక్రమంలో సొంత ఖర్చులతో పనులు

ప్రజాపక్షం/వైరా:వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో మున్సిపాలి టీ వార్డుల్లో సొంతంగా ప్రతి వార్డులో వర్కర్లను ఏర్పాటు చేసుకొని పనులు చేపించడం జరిగింది. పనులు సమయంలో ఏ వార్డులో పనులు అవసరానికి అనుగుణంగా ప్రతి వార్డుకి ఆరుగురు వర్కర్లను ఏర్పాటు చేసుకొని వారికి రోజుకు రూ.600లు కూలి ఇచ్చేవిధంగా 23 రోజులు వార్డులో పని చేసినందుకు ప్రతి వార్డు కౌన్సిలర్ రూ.82800లు వారి సొంత డబ్బులతో పనులు చేయడం జరిగింది. అందులో మున్సిపాలిటీ నుండి రూ.25వేలు మాత్రమే వారికి ఇవ్వడం జరిగింది. మిగిలిన రూ.57800లు నేటికి వారికి ఇవ్వలేదు. అప్పటి కమీషనర్‌గా విధులు నిర్వహించిన గురులింగం మీరు సొంత ఖర్చులు పెట్టుకోండి వెంటనే మున్సిపాలిటీనుంచి ఇస్తామని చెప్పడంజరిగింది. ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా వార్డులో పరిశుభ్రత కోసం ప్రతికౌన్సిలర్ సొంతంగా డబ్బులు పెట్టుకోని పని చేపించిన కౌన్సిలర్లకు ఇంకా డబ్బులు మున్సిపాలిటీనుండి ఇవ్వలేదని తెలుస్తుంది. నెలలు గడుస్తున్న పెట్టిన డబ్బులు రావడం లేదని పలువురు కౌన్సిలర్లు చర్చించుకున్నట్లు సమాచారం.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పాయం భరోసా

ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటాం

ప్రజాపక్షం/పినపాక:మండలంలోని పండరంగాపురం పంచాయితీ పరిధిలోని ఇప్పలగుంపు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన గొగ్గెల అబ్బయ్య, కొమరం రాంబాబు కుటుంబాలను పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం పరామర్శించారు. అగ్ని ప్రమాదంలో ఇళ్లు, గృహోపకరణాలు, విలువైన వస్తువులు కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెబుతూ ప్రభుత్వం, తాను ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గృహాలు మంజూరు అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఎంఎల్ఏ హామీ ఇచ్చారు. అలాగే తక్షణ అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి నష్టాన్ని అంచనా వేయించి, ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయాన్ని త్వరితగతిన అందించాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ఆపదలో ఉన్నా వారి పక్షాన నిలబడటం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలు త్వరగా కోలుకుని సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

2.50 లక్షల బస్తాల మొక్కజొన్న కొనుగోలు

ముఖ్యమంత్రి, మంత్రి తుమ్మల చిత్ర పటాలకు పాలాభిషేకం

ప్రజాపక్షం/రఘునాథపాలెం: మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం సొసైటీ పరిధిలో 2.50 లక్షల బస్తాల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు సొసైటీ ఛైర్మన్ రావూరి సైదుబాబు తెలిపారు. శనివారం ఖమ్మం నగరంలోని అల్లిపురం మొక్కజొన్న కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా రావూరి సైదుబాబు మాట్లాడుతూ వివి పాలెం సొసైటీ పరిధిలో చింతగుర్తి, వి. వెంకటాయపాలెం, అల్లిపురంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం చెప్పినవిధంగా కొనుగోలు కేంద్రాల్లో చివరి గింజ వరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. సొసైటీ పరిధిలోని అన్ని కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. సొసైటీ పరిధిలో 300 లారీలు, ట్రాక్టర్ల ద్వారా సుమారు 750 మంది రైతులకు చెందిన 2.50 లక్షల బస్తాల మొక్కజొన్నను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేకంగా రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ తిరుపతిరావు, రైతులు రావూరి నాగరాజు, గుండె ఆదినారాయణ, పులిమళ్ల నాగేశ్వరరావు, మాదినేని సతీష్, పత్తిపాటి శ్రీను, సంక్రాంతి ప్రసాద్, దమ్మలపాటి సైదులు, రావూరి వీరయ్య, రావూరి చిన్న రామయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలికల్లో నాయకత్వపు లక్షణాలు పెంపొందాలి : కలెక్టర్

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం:బాలికల్లో నాయకత్వపు లక్షణాలతో పాటు అత్మవిశ్వాసం. నిర్ణయ సామర్థ్యం, సామాజిక బాధ్యత పెంపొందాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. మహిళా వారోత్సవాల్లో భాగంగా శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కౌమారదశ బాలికలతో మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైనా ఆయన నిర్వహిస్తున్న మాక్ పార్లమెంట్‌ను చూసి అభినందించారు. అనంతరం మాట్లాడుతూ మాక్ పార్లమెంట్ ద్వారా బాలికలు పార్లమెంటరీ వ్యవస్థ, చట్టసభల పనితీరు, ప్రశ్నోత్తరాల సమయం, బిల్లులు ప్రవేశపెట్టడం, చట్టాల రూపకల్పన వంటి అంశాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలన, మహిళా భద్రత, హక్కులు, లింగ సమానత్వం, బాలికల విద్య వంటి అంశాలపై బాలికలు చురుకుగా చర్చలు నిర్వహించారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో చర్చలు కీలకమని, చట్టాలు ప్రజల అవసరాలు, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, అడిషనల్ డిఆర్‌డిఓ బి నీలేష్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సోయం సుజాత, జెడ్‌పి సిఇఓ నాగలక్ష్మి , సిపిఒ సంజీవరావు స్వర్ణలతా లెనిన, డిపిఎంలు, ఏపిఎంలు, కిషోరబాలికల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక బిజెపి ప్రభుత్వం

- ఎంఎస్‌పి ఆర్డర్ ప్రతులు దగ్ధం
- సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ
- మూడు నల్ల చట్టాలను వెంటనే ఉపసంహరించుకోలని డిమాండ్

ప్రజాపక్షం/పాల్వంచ: కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం బడా పెట్టుబడీదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ రైతులను అన్ని విధాలుగా నష్ట పరిచే మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి భారత రైతాంగాన్ని సాగు చేయకుండా వెల్లగొట్టి బతుకు దెరువు లేకుండా చేయాలనే దుర్మార్గ వైఖరిని అవలంభిస్తున్నదని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు అన్నారు. ప్రభు త్వం కేంద్ర ంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కార్పోరేట్ వర్గాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ దేశ రైతాంగానికి వ్యతిరేకంగా అవలంభిస్తున్న విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పాల్వంచ సిపిఐ కార్యాలయం నుండి కెవిఎస్‌పి రోడ్ వరకు నిరసన ర్యాలీ శనివారం నిర్వహించారు. కనీస మ ద్దతు ధరల(ఎంఎస్‌పి) ఆర్డర్ జీవో ప్ర తులను దగ్ధం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రధా ని నరేంద్రమోదీ కుట్రలను తిప్పికొడు తూ ఢిల్లీ నడి బొడ్డున రెండున్నర సంవత్సరాల పాటు వేలాది మంది రైతులు శాంతియుతంగా నిరసన తెలుపుతూ రోడ్ల మీదనే వండుకొని తింటూ ఎం డకు ఎండి, వానకు తడుస్తూ అనారో గ్యం పాలై సుమారు 750 మంది రైతులు తమ ప్రాణాలను విడిచారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ధైర్యంగా ముందుకు నడుస్తూ, ప్రాణాలను లెక్క చేయకుండా రైతాంగం ఉద్యమాన్ని ఉధృత చేసిందని తెలిపారు. రైతన్నల పోరాటానికి ప్రధానమంత్రి మోడీ రైతుల ముందు మోకరిల్లి తప్పయిందని మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తామని చెప్పి తిరిగి దేశ రైతాంగాన్ని మోసం చేస్తూ మూడు చట్టాలను తెచ్చి పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా, వ్యవసాయ రంగానికి సరిపడా నిధులు కేటాయింపు చేయకుండా, సాగు సీజన్‌లో సరిపడా ఎరువులను అందించకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లోనే నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై పెను భారం మోపిందని మండిపడ్డారు. పెరిగిన చమురు ధరలతో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని దీనితో పేదలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇబ్బడి పబ్బడిగా ధరలను పెంచుతూ దేశాన్ని అదోగతి పాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పంధించి మూడు నల్ల చట్టాలను రద్దు చేసి, పెంచిన ఇందన ధరలు తగ్గించాలని లేని ఎడల దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష రైతు సంఘాల నాయకులు వైఎస్ గిరి, దొడ్డా రవికుమార్, కల్లూరి కిషోర్, గౌని నాగేశ్వరరావు, రైతు సంఘాల నాయకులు ఇట్టి వెంకటరావు, నిమ్మల రాంబాబు, కొంగర అప్పారావు, శనిగారపు శ్రీనివాసరావు, నామా పండు, వగ్గెల పద్మ, తాటి నాగరాజు, రాయబారపు వెంకటేశ్వర్లు, వేల్పుల రమేష్, నూపా సరోజని, మంకెన వెంకటేశ్వర్లు, రామ్మూర్తి పాల్గొన్నారు.

సినిమా ఆఫర్ పేరుతో రూ.23 లక్షలు హాంఫట్

- మహిళ అకౌంట్ నుంచి నగదు దోపిడీ
- ఫేస్‌బుక్ నుంచి గాలం వేసి.. ఘరానా మోసం..
- బాధితురాలి బ్యాంక్ ఖాతా హ్యాక్ చేసి లగ్జరీ కారు కొనుగోలు
- సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు

ప్రజాపక్షం/మణుగూరు:సోషల్ మీడియా పరిచయాలు ఎంత ప్రమాదకరంగా మారుతున్నాయో చెప్పడానికి మణుగూరులో జరిగిన ఈ ఘటనే ఉదాహరణ. ఫేస్‌బుక్‌లో పరిచయమైన ఓ వ్యక్తిని గుడ్డిగా నమ్మినందుకు ఒక మహిళ ఏకంగా రూ.23 లక్షలు పోగొట్టుకుని రోడ్డున పడింది. సినిమా అవకాశాల పేరిట నమ్మించి ఆమె బ్యాంక్ ఖాతాలోని సొమ్మంతా ఊడ్చేయడంతో బాధితురాలు లబోదిబోమంటోంది. పోలీసుల కథనం ప్రకారం.. మణుగూరుకు చెందిన ఒక మహిళకు ఫేస్‌బుక్ ద్వారా వైజాగ్‌కు చెందిన ఎల్.వి.ప్రసాద్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. తానేదో పెద్ద సినిమా రంగంలో ఉన్నట్లు బిల్డప్ ఇచ్చిన సదరు నిందితుడు, ఆమెకు సినిమాల్లో మంచి అవకాశాలు ఇప్పిస్తానని మాయమాటలతో వల వేశాడు. ఆమెను పూర్తిగా నమ్మించిన తర్వాత, సినిమా అగ్రిమెంట్లు, ఇతర లాంఛనాల పేరిట ఆమె బ్యాంక్ ఖాతా వివరాలను సేకరించాడు.అకౌంట్ హ్యాక్ చేసి లగ్జరీ కారు కొనుగోలు!బాధితురాలి బ్యాంక్ వివరాలు చేతికి చిక్కడంతో నిందితుడు ఎల్.వి.ప్రసాద్ ఆమె ఖాతాను హ్యాక్ చేశాడు. ఆ తర్వాత ఆమె అకౌంట్ నుండి ఏకంగా రూ.23 లక్షల మొత్తాన్ని కాజేసి, ఆ డబ్బుతో ఒక లగ్జరీ కారును కొనుగోలు చేశాడు. తన అకౌంట్ నుండి అంత పెద్ద మొత్తంలో డబ్బు మాయమవ్వడం గమనించిన బాధితురాలు షాక్‌కు గురైంది. తాను మోసపోయానని గ్రహించి వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించడంతో ఈ ఘరానా మోసం వెలుగుచూసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సిబిఎస్ఇ పోర్టల్‌పై సైబర్ దాడి..

పోర్టల్‌లోకి అనధికారికంగా 50 మంది విద్యార్థులు..!

న్యూఢిల్లీ : సిబిఎస్ఇ రీవాల్యుయేషన్ పోర్టల్ పేమెంట్ సిస్టమ్‌పై సైబర్ దాడి జరిగింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా అధికారికంగా ధృవీకరించింది. దాదాపు 50 మంది విద్యార్థులు పోర్టల్‌లోకి అనధికారికంగా లాగిన్ అయినట్లు తెలిపింది. ఈ విషయాన్ని ప్రభుత్వం మీడియాకు వెల్లడించింది. కాగా, సిబిఎస్ఇ 12వ తరగతిలో కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఒఎస్ఎం) పద్ధతి కారణంగా తమ సమాధాన పత్రాలు తారుమారయ్యాయంటూ కొందరు విద్యార్థులు ఇటీవల ఆందోళనలు వ్యక్తంచేశారు. దీనిపై స్పందించిన బోర్డు విద్యార్థులకు జవాబు పత్రాల స్కానింగ్ కాపీలను అందిస్తామని, వాటిని సరిచూసుకొని రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది. ఈ రీవాల్యుయేషన్ కోసం చెల్లించాల్సిన పేమెంట్ పోర్టల్ పైనే ఇప్పుడు సైబర్ దాడి జరిగింది. సైబర్ దాడి కారణంగా రీవాల్యుయేషన్ ఫీజు చెల్లింపుల్లో హెచ్చుతగ్గులు కన్పించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఒక్కో విద్యార్థికి చెల్లించాల్సిన మొత్తం సొమ్ము రూ.1 నుంచి దాదాపు రూ.68 వేల మధ్య వేర్వేరుగా చూపిస్తోందని పేర్కొన్నాయి. అయితే, హెచ్‌డిఎఫ్‌సి చెల్లింపులకు సంబంధించిన గేట్‌వేలో మాత్రమే ఈ సమస్యలు ఎదురైనట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ సైబర్ దాడిపై అధికారులు అప్రమత్తమయ్యారు. ఐఐటి మద్రాస్, ఐఐటి కాన్పూర్‌కు చెందిన సాంకేతిక నిపుణులు రంగంలోకి దిగి సమస్యను పరిష్కరిస్తున్నారు. ఒఎస్ఎం పద్ధతి నేపథ్యంలో తమ జవాబు పత్రాలు మారిపోయాయని సిబిఎస్ఇకి పలువురు విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. మొత్తం 20 జవాబు పత్రాలు తారుమారైనట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆయా విద్యార్థులను సంప్రదించి వారికి సరైన జవాబు పత్రాలను కూడా అందించినట్లు తెలిపాయి. మొత్తం 98 లక్షలకుపైగా జవాబు పత్రాలకు సంబంధించి దాదాపు 40 కోట్ల పేజీలను ఓఎస్ఎం పద్ధతి ద్వారా తాము స్కాన్ చేశామని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అందులో 68 వేల పత్రాల్లో నాణ్యత సమస్యలు తలెత్తడంతో వాటిని రీస్కాన్ చేసినట్లు వెల్లడించాయి.



అవసరమైతే సాయుధ బలగాలు...

‘ఆపరేషన్ సిందూర్ 2.0’కూ రె‘ఢీ’

ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ వెల్లడి

ఎన్‌డిఎలో జరిగిన 150వ కోర్స్ పాసింగ్ అవుట్ పరేడ్‌కు హాజరు

పుణే : అవసరమైతే భారత సాయుధ బలగాలు ‘ఆపరేషన్ సిందూర్ 2.0’కు పూర్తి సన్నద్ధంతో ఉన్నాయని ఆర్మీ స్టాఫ్ చీఫ్ (ఎఎస్‌సి)జనరల్ ఉపేంద్ర ద్వివేది శనివారం ఇక్కడ తెలిపారు. భూమి, గాలి, సముద్రం దాటి విస్తరించే బహుళ రంగ యుద్ధం కోసం మూడు సేవలు సమన్వయాన్ని పెంచుకుంటున్నాయని ఆయన నొక్కిచెప్పారు. ఆర్మీ సిబ్బంది చీఫ్ ఉపేంద్ర ద్వివేదీ ఇక్కడ జరిగిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డిఎ) 150వ కోర్స్ పాసింగ్ అవుట్ పరేడ్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ప్రస్తుతం తాత్కాలికంగా కాల్పుల విరమణ అమలులో ఉన్నప్పటికీ, ఒకవేళ తదుపరి దశ జరిగితే దాని కోసం మూడు సేవలు తీవ్రంగా సన్నద్ధం అవుతున్నాయని పేర్కొన్నారు. ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26మంది ప్రాణబూలు కోల్పోయారు. భారత్ దీనికి ప్రతిస్పందనగా 2025 మేలో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నిర్వీర్యం చేయడానికి 2025 మే లో ‘ఆపరేషన్ సిందూర్’ అనే సైనిక విన్యాసాన్ని ప్రారంభించింది. ఆపరేషన్ సిందూర్ విషయానికి వస్తే అది ఇంకా కొనసాగుతూనే ఉంది. తాత్కాలిక ఘర్షణలు నిలిచిపోయాయి.ఒకవేళ ‘ఆపరేషన్ సిందూర్ 2.0’ జరిగితే దాని కోసం భారత సైన్యం, మూడు సేవలు బాగా సన్నద్ధం అవుతున్నాయని ఆయన చెప్పారు. భవిష్యత్ యుద్ధాలు కేవలం భూ, సముద్ర, వాయు రంగాలకే పరిమితం కావని, అంతరిక్ష, సైబర్, కాగ్నిటివ్ వార్‌ఫేర్ వంటి ముప్పుల ప్రభావానికి కూడా అవి ఎక్కువగా లోనవుతాయని ఉపేంద్ర ద్వివేదీ పేర్కొన్నారు. అధునిక యుద్ధ భూములు అత్యంత ద్వివేదీ తెలిపారు. సూనిక ప్రణాళికలు రూపొందించేవారు, మోహరింపులు, బలగాల రక్షణ చర్యల విషయంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. గత కొంతకాలంగా తాము చూస్తున్నదేమిటంటే ఇక్కడ 24/7 కార్యకలాపాలాలు జరుగుతున్నాయని, యుద్ధ క్షేత్రం ఎంత పారదర్శకంగా ఉందంటే, ప్రతీ కదలిక ఒకరికొకరు తెలుసుకుంటున్నారని, అందువల్ల సరిహద్దు ప్రాంతాల్లోని మోహరింపులతో పాటు పౌరులను రక్షించడానికి అవసరమైన తమ మోహరింపు, నియామకం, రక్షణ విషయంలో మనం చాలా జాగ్రత్తగా ఉండాలి అని ఆర్మీ స్టాఫ్ చీఫ్ చెప్పారు. విజయం ఎల్లప్పుడూ మనసులోనే ఉంటుందని, అది క్షేత్ర స్థాయిలో దొరకదని, దేశ ప్రజలందరూ ఏకమై సమాచారం అందిస్తున్నవారిని విశ్వసించినప్పుడే సచార యుద్ధం విజయవంతం అవుతుందని ఆయన వివరించారు. ఈ ఆపరేషన్ సమగ్ర ప్రణాళిక, రియల్ టైమ్ ఇంటెలిజెన్స్, కచ్చితమైన లక్ష్య నిర్దేశం, పటిష్ఠమైన వాయు రక్షణ, సురక్షితమైన కమ్యూనికేషన్లు, వివిధ రంగాల మధ్య సమన్వయం ప్రాముఖ్యతను నొక్కిచెప్పిందని ఆర్మీ స్టాఫ్ చీఫ్ చెప్పారు. దీనికి ముందు రోజైన శుక్రవారం ఖడక్‌వాస్లాలోని ఎన్‌డిఎలో జరిగిన 150వ కోర్స్ కవాతును జనరల్ ద్వివేదీ సమీక్షించారు. ఈ సందర్భాన్ని ఒక హృద్యమైన, అత్యంత వ్యక్తిగతమైన క్షణంగా ఆయన అభివర్ణిస్తూ 42 ఏళ్ల క్రితం ఇదే క్వార్టర్ డెక్ నుండి తానూ పాసింగ్ అవుట్ చేసిన విషయాన్ని ఆర్మీ స్టాఫ్ చీఫ్ గుర్తుతెచ్చుకున్నారు.త

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్ కర్నూల్ జిల్లా

No.G2/255/2026

Gaz. No.81/2026 — **తేది: 11.05.2026**

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

ఫారం. 6

ప్రాథమిక ప్రకటన

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, నాగర్ కర్నూల్ గారి ఆదేశానుసారం నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట మండలము, సిద్దాపూర్ గ్రామ పరిధిలోని గ్రామ పరిది నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ. 84.25 గుంటలు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా పునరావాస మరియు పునః స్థాపన నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్, నాగర్ క ర్నూల్ గారు భావిస్తున్నారు. సెక్షన్ 6(2) క్రింద (చట్టం 30/2013) లో పేర్కొనిన భూమి ప్రజా ప్రయోజనార్థం నిమిత్తం అనగా డిండి బ్యాలన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణము నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాది, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీచేయనైనది.

తెలంగాణ ప్రభుత్వం వారు జి.ఓ.యం.ఎస్. నెం. 54 ఇరిగేషన్ & కాడ్ (ఎల్.ఎ. & ఆర్ & ఆర్/ఎ2) డిపార్ట్మెంట్ తేది.25.07.2017 న జారి చేసినారు. అట్టి జి.ఓ. నందు సెక్షన్ 10 A (b) చట్టం నెంబర్ 21/2017, భూసేకరణ పునరావాస & పునరుపాధి కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని చాప్టర్ II మరియు చాప్టర్ III-లను మినహాయించనైనది.

నిర్వాసిత కుటుంబాల పునరావాస, పునరుపాది అంశాలను అదనపు కలెక్టర్ మరియు అదనపు జిల్లా మెజిస్ట్రేటు, నాగర్ కర్నూల్ గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల నెం.19, రెవిన్యూ (జే.ఎ అండ్ ఎల్.ఎ) తేది:11.02.2015 ప్రకారము ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా నియమించబడినారు.

సెక్షన్ 26 అనుసరించి నిర్దేశిత నష్ట పహరము బహు నిర్వాసితుల మరియు అడికారుల సంప్రదింపుల అనంతరం నిర్ణయం తీసుకోవడం జరిగినది.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజాములు ఇట్టి భూమిలలో లేదా కొంత భాగ్యములలో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించును లేనిచో స్వీకరించబడవు.

కావున పునరావాస & పునఃనిర్మాణం కొరకు నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట మండలము, సిద్దాపూర్ గ్రామ పరిధిలోని గ్రామ పరిది నందు ఈ క్రింది షెడ్యూల్ లో ఉదహరించిన **ఎ. 84.25 గుంటలు** భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

షెడ్యూల్

గ్రామం: సిద్దాపూర్ — మండలం: అచ్చంపేట — జిల్లా: నాగర్ కర్నూల్

క్ర.సం.	సర్వే నం./ సబ్ డి. నం.	పట్టా / ప్రభుత్వ పట్టా etc.,	[illegible]	భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.గుం.		పట్టాదారు పేరు మరియు తండ్రి పేరు	అనుభవదారు పేరు మరియు తండ్రి పేరు మరియు ఏవైనా హక్కులు గల ఇతర వ్యక్తులు	సరిహద్దులు				చెట్లు		నిర్మాణములు	
				[illegible]	[illegible]			ఉ	ద	తూ	ప	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1	193/ 2/1	పట్టా	మెట్ట	2.08	2.08	సయ్యద్ రహిముద్దీన్ తండ్రి బురనుద్దీన్	సయ్యద్ రహిముద్దీన్ తండ్రి బురనుద్దీన్	192	192	192	192				
2	193/ 2/2	పట్టా	మెట్ట	2.08	2.08	దూకర్ బేగమ్ భర్త బురనుద్దీన్	దూకర్ బేగమ్ భర్త బురనుద్దీన్	192	192	192	192	[illegible]	20		
3	193/ 2/3	పట్టా	మెట్ట	2.08	2.08	సయ్యద్ కరీముద్దీన్ తండ్రి బురనుద్దీన్	సయ్యద్ కరీముద్దీన్ తండ్రి బురనుద్దీన్	192	192	192	192				
4	193/ 2/4	పట్టా	మెట్ట	2.07	2.07	నూస్రత్ బేగమ్ భర్త సాదిక్ అలీ	నూస్రత్ బేగమ్ భర్త సాదిక్ అలీ	192	192	192	192				
5	193/ 2/5	పట్టా	మెట్ట	2.07	2.07	మహమ్మద్ మహిముద భర్త అబ్దుల్ అలీ	మహమ్మద్ మహిముద భర్త అబ్దుల్ అలీ	19	19	19	19				
6	193/ 2/6	పట్టా	మెట్ట	2.07	2.07	షేక్ లేక బేగమ్ భర్త మన్సూర్ అలీ	షేక్ సలేక బేగమ్ భర్త మన్సూర్ అలీ	192	192	192	192				
7	192/ 12/1	ప్రభుత్వ భూమి	మెట్ట	4.00	4.00	మెగావత్ సోమ్లా తండ్రి రాములు	మెగావత్ సోమ్లా తండ్రి రాములు	192	192	192	192	వేప	5	[illegible]	
8	192/ 1ఉ	ప్రభుత్వ భూమి	మెట్ట	0.38	0.38	కేతవత్ భాస్కర్ తండ్రి తోడ్య	కేతవత్ భాస్కర్ తండ్రి తోడ్య	192	192	192	192				
9	192/ 1ఈ	ప్రభుత్వ భూమి	మెట్ట	0.38	0.38	కేతవత్ రాజు తండ్రి పర్వతాలు	కేతవత్ రాజు తండ్రి పర్వతాలు	192	192	192	192				
10	192/ 14	ప్రభుత్వ భూమి	మెట్ట	0.37	0.37	కేతావత్ నిర్మల భర్త శ్రీనివాస్	కేతావత్ నిర్మల భర్త శ్రీనివాస్	192	192	192	192				
11	192/ 1ఇ	ప్రభుత్వ భూమి	మెట్ట	0.37	0.37	కేతావత్ హరిలాల్ తండ్రి బాల్ రామ్	కేతావత్ హరిలాల్ తండ్రి బాల్ రామ్	192	192	192	192				
12	192/ 9/1	ప్రభుత్వ భూమి	మెట్ట	0.20	0.20	రామవత్ బిక్య ఘన్సీరమ్	రామవత్ ఘన్సీమ్	192	192	192	192				
13	192/ 9/2	ప్రభుత్వ భూమి	మెట్ట	0.19	0.19	రామవత్ హన్మంతు తండ్రి ఘంసీరామ్	రామవత్ హన్మంతు తండ్రి ఘంసీరామ్	192	192	192	192				
14	192/ 9/3	ప్రభుత్వ భూమి	మెట్ట	0.19	0.19	రామవత్ లక్ష్మ ణ్ తండ్రి ఘూన్సీరామ్	రామవత్ లక్ష్మ ణ్ తండ్రి ఘూన్సీరామ్	192	192	192	192				
15	192/ 9/1	ప్రభుత్వ భూమి	మెట్ట	0.34	0.34	రామవత్ బీక్య తండ్రి ఘంసీరామ్	రామవత్ బీక్య తండ్రి ఘంసీరామ్	192	192	192	192				
16	192/ 9/2	ప్రభుత్వ భూమి	మెట్ట	0.33	0.33	హన్మంతు తండ్రి ఘంసీరామ్	ఆర్ హన్మంతు తండ్రి ఘంసీరామ్	192	192	192	192				
17	192/ 9/3	ప్రభుత్వ భూమి	మెట్ట	0.33	0.33	ఆర్ లక్ష్మ ణ్ తండ్రి ఘన్సీ రామ్	ఆర్ లక్ష్మ ణ్ తండ్రి ఘన్సీ రామ్	192	192	192	192				
18	192/ అ2	ప్రభుత్వ భూమి	మెట్ట	0.20	0.20	రామవత్ బిచ్య తండ్రి చంద్ర	ఆర్ హన్మంతు తండ్రి చంద్ర ఆర్ బాలోజీ తండ్రి చంద్రు ఆర్ చిన్న తండ్రి చంద్రు రామవత్ బిచ్య తండ్రి చంద్రు	192	192	192	192				
19	192/ అ/3 /2	ప్రభుత్వ భూమి	మెట్ట	0.20	0.20	ఆర్ ఆంజనేయులు తండ్రి పర్మ	రామవత్ రమేశ్ ఆర్ గణేశ్ తండ్రి పర్మ ఆర్ ఆంజనేయులు తండ్రి పర్మ	192	192	192	192				
20	192/ 12/3	ప్రభుత్వ భూమి	మెట్ట	0.38	0.38	మెగావత్ శంకర్ తండ్రి పెంట్య	మెగావత్ శంకర్ తండ్రి పెంట్య	192	192	192	192	వేప	1		
21	192/ 12/2	ప్రభుత్వ భూమి	మెట్ట	0.38	0.38	మెగావత్ గన్య తండ్రి పెంట్య	మెగావత్ గన్య తండ్రి పెంట	192	192	192	192	వేప	1		
22	192/ 12అ1	ప్రభుత్వ భూమి	మెట్ట	2.19	2.19	నోముల	నోముల	192	192	192	192				
23	192	ప్రభుత్వ భూమి	మెట్ట	40.26	40.26	ప్రభుత్వ భూమి	ప్రభుత్వ భూమి	192	192	192	192				
24	192/ అ1	ప్రభుత్వ భూమి	మెట్ట	1.00	1.00	కేతావత్ జవహర్ లాల్ తండ్రి సేవ్య	కేతావత్ జవహర్ లాల్ తండ్రి సేవ్య	192	192	192	192				
25	192/ 1/2/2	ప్రభుత్వ భూమి	మెట్ట	1.01	1.01	కేతావత్ కృష్ణ తండ్రి తావులాల్	కేతావత్ కృష్ణ తండ్రి తావులాల్	192	192	192	192				
26	192/ 1/2/3	ప్రభుత్వ భూమి	మెట్ట	1.00	1.00	కేతావత్ రమేశ్ తండ్రి తావులాల్	కేతావత్ రమేశ్ తండ్రి తావులాల్	192	192	192	192				
27	194/ ఆ/1	పట్టా	మెట్ట	1.20	1.20	మెగావత్ పాండమ్మ తండ్రి తావుర్య	మెగావత్ పాండమ్మ తండ్రి తావుర్య	192	192	192	192				
28	194/ అ/1	పట్టా	మెట్ట	2.22	2.22	మెగావత్ సొమ్లా తండ్రి రాములు	మెగావత్ సొమ్లా తండ్రి రాములు	192	192	192	192				
29	194/ ఈ/1	పట్టా	మెట్ట	1.01	1.01	మెగావత్ తండ్రి పెంట	మెగావత్ శంకర్ తండ్రి పెంట	192	192	192	192				
30	194/ ఈ/2, 194/ ఆ/2, 194/ ఇ/2	పట్టా	మెట్ట	1.24	1.24	మెగావత్ అంబాలి భర్త సొమ్లా	మెగావత్ అంబాలి భర్త సొమ్లా	192	192	192	192				
31	194/ ఇ/1	పట్టా	మెట్ట	1.01	1.01	మెగావత్ కాళి భర్త గన్య	మెగావత్ కాళి భర్త గన్య	192	192	192	192				
32	195/ 1/3	పట్టా	మెట్ట	0.20	0.20	కేతావత్ జవహర్ తండ్రి గాంగ్య	కేతావత్ జవహర్ తండ్రి గాంగ్య	ROAD	194	207	192				
33	195/ 1/1	పట్టా	మెట్ట	0.16	0.16	కేతవత్ గాంగ్య తండ్రి పెద్య	కేతవత్ గాంగ్య తండ్రి పెద్య	ROAD	194	207	192				
34	195/ అ1	పట్టా	మెట్ట	0.10	0.10	మెగావత్ అబాలి భర్త సొమ్లా	మెగావత్ అంబాలి భర్త సొమ్లా	ROAD	194	207	192				
35	196/ 1ఆ/1	పట్టా	మెట్ట	0.20	0.20	మెగావత్ కొమి భర్త పెంట	మెగావత్ కొమ్టే భర్త పెంట	ROAD	192	192	192				
36	196/ 5/1/1	పట్టా	మెట్ట	0.16	0.16	మెగావత్ తావుర తండ్రి రాములు	మెగావత్ తావుర్య తండ్రి రాములు	ROAD	192	192	192				
37	196/ 4	పట్టా	మెట్ట	0.10	0.10	సబవత్ లాల్ సింగ్ తండ్రి లక్ష్మ	సబవత్ లాల్ సింగ్ తండ్రి లక్ష్మ	ROAD	192	192	192				
38	196/ 3	పట్టా	మెట్ట	0.10	0.10	ఎస్ దశరత్ తండ్రి లక్ష	ఎస్ దశరత్ తండ్రి లక్ష్మ	ROAD	192	192	192				
39	196/ 1	పట్టా	మెట్ట	0.10	0.10	ఎస్ పాలి భర్త తావుర్య	ఎస్ పాలి భర్త తావుర్య	ROAD	192	192	192				
40	196/ 1/1	పట్టా	మెట్ట	0.10	0.10	ఎస్ భారతి భర్త పంతు లాల్	ఎస్ భారతి భర్త పంతు లాల్	ROAD	192	192	192				
మొత్తం విస్తీర్ణం				84.25	84.25										

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం, 2013 (నెం.30/2013) లోని నియమంలోని సెక్షన్ (11) 1 ప్రకారం సంబంధిత భూయజమానులకు సరియైన భూ నష్ట పరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, నాగర్ కర్నూల్ మరియు భూసేకరణ అధికారి/ రాజస్వ మండలాధికారి, అచ్చంపేట గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్ గారు భూసేకరణ అధికారి మరియు / రాజస్వ మండలాధికారి, అచ్చంపేట గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ (12) ప్రకారం పైన చూపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11 (4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, నాగర్ కర్నూల్ గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీచేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదాహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయంలో సంబందిత భూ యజమానులు ఏదైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టర్, నాగర్ కర్నూల్ మరియు భూసేకరణ అధికారి/ రాజస్వ మండలాధికారి, అచ్చంపేట గార్లకు లిఖిత పూర్వకముగా తెలియచేయవలసి ఉన్నది. ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియచేయవలసి ఉన్నది.

Sd/- భూసేకరణ అధికారి / రాజస్వ మండలాదికారి, అచ్చంపేట.

Sd/- అదనపు కలెక్టర్, నాగర్ కర్నూల్.

Sd/- జిల్లా కలెక్టర్, నాగర్ కర్నూల్.

DIPR RO NO. 264/LA/PP/Advt/Pub/2026-27

‘విశ్వగురువు’ ఏ ఒక్క పరీక్షనూ

సరిగ్గా నిర్వహించడం లేదు

- దేశ విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారు
- ఏ తరం భవిష్యత్తును నాశనం చేస్తున్నారో... అదే తరం మిమ్మల్ని జవాబుదారీగా నిలబెడుతుంది...
- ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ ఆగ్రహం

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శల పర్వం కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా విద్యావ్యవస్థలో అక్రమాలపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని దుయ్యబట్టారు. విశ్వగురువు అని చెప్పుకుంటూ ప్రభుత్వం ఒక్క పరీక్షను కూడా సరిగ్గా నిర్వహించలేకపోయిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశవ్యాప్తంగా అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించే సియుఇటియుజి – 2026 పరీక్ష సాంకేతిక లోపం కారణంగా శనివారం కొన్ని కేంద్రాలలో ఆలస్యమైందని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) వెల్లడించిన నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ‘నీట్, సిబిఎస్‌సి, ఎస్‌ఎస్‌సి, ఈ రోజు సియుఇటి. నాలుగు పరీక్షలు... కోటి మంది విద్యార్థులు. ఒక్కదాన్ని కూడా నిజాయితీగా నిర్వహించలేకపోయారు. విశ్వగురువు అని చెప్పుకుంటారు, కానీ దేశంలో ఒక్క పరీక్షను కూడా నిర్వహించలేకపోతున్నారు. మోదీ జీ మొత్తం విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారు అని శనివారం ఎక్స్‌లో విమర్శించారు. మీరు ఏ తరం భవిష్యత్తును నాశనం చేస్తున్నారో అదే తరం మిమ్మల్ని జవాబుదారీగా నిలబెడుతుందని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు ప్రధానిపై మండిపడ్డారు. సిబిఎస్ఇ వైఫల్యంపై మోదీ మౌనం, విద్యాశాఖ మంత్రిపై చర్యలు తీసుకోకపోవడం చూస్తే, ఆయనకు లక్షలాది విద్యార్థుల భవిష్యత్తుపై కాకుండా కేవలం తన ప్రభుత్వ మనుగడపైనే శ్రద్ధ ఉందని స్పష్టమవుతోందని రాహుల్‌గాంధీ శుక్రవారం పేర్కొన్న విషయం తెలిసిందే. పేపర్ లీక్ నేపథ్యంలో, నీట్ పరీక్ష రాసి, పరీక్షా విధానంపై తమ ఆందోళనలను వ్యక్తం చేసిన విద్యార్థులతో తాను గతంలో జరిపిన సంభాషణకు సంబంధించిన ఒక వీడియోను కూడా ఆయన షేర్ చేశారు.

సిబిఎస్ఇ ప్రణాళిక, అమలులో అవినీతి, నిర్లక్ష్యం కలగలిశాయి...

కాగా, 12వ తరగతి బోర్డు పరీక్షల విషయంలో సిబిఎస్ఇ ప్రణాళిక, అమలులో అసమర్థత, అవినీతి, నిర్లక్ష్యం కలగలిసిపోయాయని కాంగ్రెస్ ఆరోపించింది. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, బయటపడుతున్న కుంభకోణంపై పూర్తిస్థాయి సిబిఐ విచారణ జరపాలని తమ డిమాండ్‌ను పునరుద్ఘాటించింది. సిబిఎస్ఇ 12వ తరగతి విద్యార్థి సార్థక్ సిద్ధాంత్ జరిపిన ఒక విచారణను, ఒక వార్తాపత్రిక జరిపిన మరో విచారణను ప్రస్తావిస్తూ, 12వ తరగతి బోర్డు పరీక్షకు ఆన్‌స్క్రీన్ మార్కింగ్ సిస్టమ్ (ఒఎస్ఎం)ను ప్రవేశపెట్టడంలో సిబిఎస్ఇ ఉద్దేశం, సన్నద్ధతపై ఈ రెండు విచారణలు కొత్త ప్రశ్నలను లేవనెత్తాయని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేష్ అన్నారు. ఎక్స్ పోస్టులో మీడియా నివేదికలను ప్రస్తావిస్తూ 10 ప్రశ్నలను సంధించారు. సొలిసిటర్ జనరల్ ప్రకారం, ఈ గందరగోళాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు అని, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆయన నుండి సమాధానాలు కోరుతున్నారని పేర్కొన్నారు. బోర్డు పరీక్షలకు 74 రోజుల ముందు ఈ ప్రక్రియను ఇంత హడావిడిగా పూర్తి చేసేంతగా సిబిఎస్ఇ ఒఎస్ఒను ప్రవేశపెట్టాలని ఎందుకు పట్టుబట్టిందని రమేష్ ప్రశ్నించారు. ఢిల్లీలోని ఐదు పాఠశాలల్లో సిబిఎస్ఇ నిర్వహించిన ఒఎస్ఎం డ్రైరన్‌లో సాంకేతిక, నిర్వహణ, మూల్యాంకనానికి సంబంధించిన కనీసం 36 ఆందోళనలను గుర్తించినట్లు గుర్తుచేస్తూ, పరీక్షలకు ముందే ఈ ఆందోళనలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. ‘ఒఎస్ఎం సిస్టమ్ కాంట్రాక్టును కేటాయించేందుకు సిబిఎస్ఇ మూడు ఆర్ఎఫ్‌పీలను జారీ చేసింది. గతంలో పేలవమైన పనితీరు కనబరిచిన బిడ్డర్లను అనర్హులుగా ప్రకటించే నిబంధనను మూడవ ఆర్ఎఫ్‌పీలో ఎందుకు తొలగించారు? గతంలో తెలంగాణలో బ్లాక్‌లిస్ట్ చేయబడిన కోఎమ్ట్‌కు అనుకూలంగా ఇలా చేశారా? అని రమేష్ ప్రశ్నించారు. ఎక్కువ సంఖ్యలో విద్యార్థులతో పనిచేసిన అనుభవం ఉన్న వెండర్ల కంటే, చిన్న చిన్న, విచ్ఛిన్నమైన విశ్వవిద్యాలయ కాంట్రాక్టులు ఉన్న వెండర్లకు అనుకూలంగా ప్రాజెక్ట్ ప్రమాణాలను ఎందుకు మార్చారు? అని రమేష్ అడిగారు. ‘12వ తరగతి బోర్డు పరీక్షల విషయంలో సిబిఎస్ఇ ప్రణాళిక, అమలులో అసమర్థత, అవినీతి, నిర్లక్ష్యం అనే ఆశ్చర్యకరమైన మిశ్రమం చోటుచేసుకున్నట్లు స్పష్టమవుతోంది. మంత్రి ప్రధాన్ రాజీనామా చేయాలి, ఈ కొత్తగా వెలుగులోకి వస్తున్న కుంభకోణంపై పూర్తిస్థాయి సిబిఐ విచారణ జరపాలి’ అని రమేష్ అన్నారు. సిబిఎస్ఇ వైఫల్యంపై ప్రధాని మోదీ మౌనం, విద్యాశాఖ మంత్రిపై చర్యలు తీసుకోకపోవడం చూస్తే, ఆయనకు తన ప్రభుత్వ మనుగడ గురించే తప్ప లక్షలాది విద్యార్థుల భవిష్యత్తు గురించి పట్టించుకోవడం లేదని స్పష్టమవుతోందని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం అన్నారు.

బిహార్‌లోని మహాబోధి ఆలయంలో..

మయన్మార్ అధ్యక్షుడు ఆంగ్ హ్లాయింగ్ ప్రార్థనలు

భారత్‌లో 5 రోజుల పర్యటన

విమానాశ్రయంలో బిహార్ గవర్నర్ సయ్యద్ అటా హస్నైన్, రాష్ట్రమంత్రి విజయ్‌కుమార్ సిన్హా స్వాగతం

గయాజీ : మయన్మార్ అధ్యక్షుడు యూ మిన్ ఆంగ్ హ్లాయింగ్ శనివారం బిహార్‌లోని గయాజీ జిల్లాలో ఉన్న బౌద్ధ పుణ్యక్షేత్రం, ప్రపంచ వారసత్వ ప్రదేశమైన మహాబోధి ఆలయంలో ప్రార్థనలు చేశారు. భారతదేశంలో తన 5 రోజుల పర్యటనలో భాగంగా పలువురు కేబినెట్ మంత్రులు, బిజినెస్ లీడర్లతో కూడిన ఒక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో కలిసి హ్లాయింగ్ శనివారం ఉదయం ఇక్కడికి చేరుకున్నారు. ఇక్కడ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు బిహార్ గవర్నర్ సయ్యద్ అటా హస్నైన్, రాష్ట్ర మంత్రి విజయ్‌కుమార్ సిన్హా స్వాగతం పలికి, లాంఛనప్రాయంగా వందనం సమర్పించారు. ‘మయన్మార్ అధ్యక్షుడు బుద్ధ భగవానుడి జీవితానికి సంబంధించిన నాలుగు పవిత్ర స్థలాలైన మహాబోధి ఆలయాన్ని సందర్శించి, అక్కడ ప్రార్థనలు చేశారు’ అని ఒక అధికారి చెప్పారు. బుద్ధ భగవానుడి జ్ఞానోదయ ప్రదేశమైన పవిత్ర గయను ఆంగ్ హ్లాయింగ్ సందర్శించడం, మయన్మార్–భారతదేశం మధ్య చారిత్రక, సాంస్కృతిక , ఆధ్యాత్మిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు అని విజయ్‌కుమార్ సిన్హా వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం–మయన్మార్ మధ్య సహకారం, సాంస్కృతిక మార్పిడి, బౌద్ధ వారసత్వం, పరస్పర అభివృద్ధి సంబంధాలు నిరంతరం కొత్తశిఖరాలను అధిరోహిస్తున్నాయి అని వ్యవసాయ శాఖ మంత్రి తన ‘ఎక్స్’లో పోస్ట్ పేర్కొన్నారు. ఆంగ్ హ్లాయింగ్ 5 రోజుల భారత పర్యటన వాణిజ్యం, అనుసంధానం, సరిహద్దు భద్రత, రక్షణ రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించడంపై దృష్టి సారిస్తుంది. మయన్మార్ పార్లమెంటరీ ఎన్నికల అనంతరం ఆయన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రెండు నెలలలోపే ఈ పర్యటన జరగడం విశేషం. జూన్‌లో 1న న్యూఢిల్లీలో జరగాల్సిన బిగ్ క్యాట్ అలయెన్స్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు యూ మిన్ ఆంగ్ హ్లాయింగ్ పర్యటన వాయిదా పడింది. మయన్మార్ ప్రెసిడెంట్ హ్లాయింగ్ జూన్ 1న భారతదేశం–మయన్మార్ దేశాల మధ్య అంతర్జాతీయ, నాగరిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమై చర్చలు జరపాల్సి ఉంది. మయన్మార్ అధ్యక్షుడు యూ మిన్ ఆంగ్ హ్లాయింగ్ ఒక బిజినెస్ ఫోరమ్‌లో కూడా పాల్గొంటారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఇఎ) తెలిపింది.

PUBLIC NOTICE

LOST OF DOCUMENT

The General Public are hereby informed that my client **Sri.Vadla Sai kiran, S/o. Vadla Narsimha Chary,** age 35 yrs, Occ: Business, R/o Flat no. 203, Tanusha Residency, Kompally, Dist.Medchal, TG - 500014, has lost/ misplaced the **Original Sale Deed bearing document No. 12023/2025** dated on **13-09-2025,** registered at **SRO Medchal**, same was lost on **05/01/2018** by me and in spite of his best efforts, he was unable to trace it and it is lost beyond recovery in case, if it is traced in further he shall submit it to the concern authorities for cancellation. If any person/s found/s, the same may be handed over at the below mentioned address.

Sd/-
R.RANJEETHA, B.Com., LLB
ADVOCATE
O/o. 29-391/250, Vajpayee Nagar, Neredmet, Medchal Malkajgiri Dist.
Cell: 9396579936

పిడుగు పాటుకు ఐదుగురు మృతి

రాంచీ: రాంచీలో వాతావరణ మార్పు కారణంగా ఉరుములు ,మెరుపులతో కూడిన వర్షం భీభత్సం సృష్టించిదని వాతావరణ కేంద్రం ఉప సంచాలకుడు అభిషేక్ ఆనంద్ అన్నారు. గత 24 గంటల్లో జార్ఖండ్‌లోని నాలుగు జిల్లాల్లో పిడుగు పాటుతో ఒక బాలిక, ఇద్దరు మహిళలుతో సహా కనీసం ఐదుగురు మరణించారు. శుక్రవారం గర్వా జిల్లాలో ఇద్దరు మరణించగా, రాంచీ, ధన్‌బాద్, బొకారో జిల్లాల్లో ఒక్కొక్కరు మృతి చెందారు. రాంచీ జిల్లాలోని ఇట్కీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కుల్లీ గ్రామంలో 12 ఏళ్ల ఆశ్రిత తన తల్లిదండ్రులతో కలిసి మామిడిపండ్లు కోస్తుండగా పిడుగు పడటంతో మృతి చెందింది. ఆమె తల్లిదండ్రులు గాయపడగా ప్రాథమిక చికిత్స నిమిత్తం స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

ST JOHN'S PG COLLEGE
Approved by AICTE & Affiliated to O.U
Opp. GAIL, Chengicherla (vill), Boduppal (po) Ghatkesar (mdl), R.R (dist) 500092

WANTED FACULTY

MCA - Professor, Associate Professor, Assistant Professor
MBA - Assistant Professor
Salary: As per AICTE norms/commensurate with Experience
Eligibility & Qualifications: As per AICTE & OU Norms
Applications are requested from eligible Candidates for the above positions. Resume alongwith Photocopies of Education & Experience can be sent to **stjohnspgcollege@gmail.com**

Secretary / Chairman

పెరుగుతున్న ఉద్రిక్తత : క్యూబా సైనిక విన్యాసాలు

క్యూబా అధికారులతో అమెరికా కమాండర్ భేటీ

హవానా: క్యూబాపై అమెరికా రోజు రోజుకూ తన ఒత్తిడి పెంచడంతో కమ్యూనిస్టుదేశంలో తీవ్ర అభద్రత, దేశాన్ని సామ్రాజ్యవాదం నుండి రక్షించుకోవాలనే ఆకాంక్ష పెరుగుతోంది. ప్రజలు గడచిన రెండు నెలలుగా సైనిక విన్యాసాలకు అలవాటు పడుతున్నారు. వారంతా వివిధ రకాల శిక్షణలు పొందుతున్నారు. ముఖ్యంగా మాజీ అధ్యక్షుడు రౌల్ కాస్ట్రోపై నేరాభియోగాలు చేసేందుకు అమెరికా సన్నద్ధం కావడంతో పరిస్థితి తీవ్రరూపం దాల్చింది. క్యూబా విప్లవ నాయకుడు రౌల్ కాస్ట్రోపై చేసిన ఆరోపణలకు ఎలాంటి చట్టబద్ధత లేదని, క్యూబా ప్రభుత్వం పేర్కొంది. 1996 ఫిబ్రవరి 24న జరిగిన పరిణామాలను తారుమారుచేసి రాజకీయంగా రెచ్చగొట్టి ఆయనను అపఖ్యాతి పాలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించింది. ఇది దేశ అధికార పరిధిని అతిక్రమించి అంతర్జాతీయ చట్టాలను అతి ఘోరంగా ఉల్లంఘించడమే అవుతుందని హెచ్చరించింది. రౌల్ కాస్ట్రోపై చేసిన ఆరోపణలను ఖండించడానికి హవానాలో సామ్రాజవ్యాద వ్యతిరేక వేదిక వద్ద 2.50 లక్షలమంది క్యూబన్లు ఇటీవల సమావేశమై అమెరికా నీచమైన కుట్రలను తీవ్రంగా ఖండించారు. ప్రపంచవ్యాప్తంగా మిత్రులు పంపిన సంఘీభావానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ పరిణామాలను రష్యా, చైనా సహా అన్ని దేశాలు గమనిస్తున్నాయి. ఈ పరిస్థితులు దీర్ఘకాలిక విభేదాలకు దారితీయవచ్చునని చరిత్రకారులు అంచనా వేస్తున్నారు. క్యూబా విషయంలో తమకు అన్ని ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉన్నాయని అమెరికా ప్రకటించింది. ఈ దశలో లాటిన్ అమెరికాకు చెందిన అమెరికా ఉన్నత స్థాయి కమాండర్ ఒకరు క్యూబన్ సైనికాధికారులతో సమావేశం జరిపారు. భద్రతా విషయాలపై వారు చర్చించారు. అమెరికా సదరన్ కమాండ్ అధిపతి జనరల్ ఫ్రాన్సిస్ డోనోవన్ వెళ్ళి క్యూబన్ మిలిటరీ అధికారులు లెఫ్టినెంట్ జనరల్ రోబెర్టో లెగ్రో సోటోలోంగో, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశం సానుకూలంగా జరిగిందని క్యూబా అధికారులు చెప్పారు. గ్వాంటనామో బే సమీపంలో ఉన్న అమెరికా నావికాదళం స్థావరం సమీపంలో ఈ చర్చలు జరిగాయి. వెనిజులా, ఇరాన్ తర్వాత తమ లక్ష్యం క్యూబా దేశమేనని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదే పదే హెచ్చరికలు చేస్తున్నారు. క్యూబాపై డ్రగ్ మాఫియా దేశంగా ఆయన ముద్రవేసి వేటాడేందుకు ప్రణాళిక రూపొందించుకున్నారు. నికొలస్ మదురోను కూడా ఇదే పద్ధతులలో గడచిన జనవరి నెలలో అరెస్టుచేసి తీసుకువెళ్ళి అమెరికా జైలులో బంధించారు.

ఇంతకుముందు అమెరికా మంత్రి మార్కో రుబియో, సిఐఎ అధికారి జాన్ రాట్‌క్లిఫ్ కూడా క్యూబా అధికారులతో సమావేశం జరిపారు. గ్యాంటనామో బే లో అమెరికా నౌకాదళం రక్షణ గురించి వారు చర్చించారు. గడచిన బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో కూడా మార్కో రుబియో క్యూబా గురించి చర్చించారు. అమెరికాకు 90 మైళ్ళ దూరంలో ఒక విఫలమైన దేశం ఉండటం ప్రమాదకరమని ఆయన వ్యాఖ్యానించారు. అసమర్థులైన కమ్యూనిస్టు గుంపు క్యూబాను నడుపుతోందని అమర్యాదకర వ్యాఖ్యానాలు చేశారు.

సముద్ర గర్భంలో కేబుళ్ళ రక్షణకు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా 'ఆకస్' కూటమి

సింగపూర్: సముద్రగర్భంలో ఉన్న అంతర్జాతీయ అనుసంధాన ఇంటర్నెట్ కేబుళ్ళను రక్షించడానికి ''ఆకస్'' అనే పేరుతో ఒక కూటమి ఏర్పాటు చేసి, నీటి అడుగున కేబుళ్ళ రక్షణకు డ్రోన్ టెక్నాలజీ అభివృద్ధి చేయాలని అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా దేశాలు నిర్ణయించాయి. సింగపూర్‌లో జరుగుతున్న ''ఆకస్'' దేశాల రక్షణ మంత్రుల వార్షిక భద్రతా సమావేశంలో ఈ దేశాల నాయకుడు శనివారం ఈ నిర్ణయం ప్రకటించారు. సముద్రగర్భంలో అంతర్జాతీయ ఇంటర్నెట్ కేబుళ్ళను కత్తిరిస్తామని, వాటిని ధ్వంసం చేస్తామని, వాటిపై కూడా సుంకాలు విధిస్తామని ఇరాన్ ఇటీవల హెచ్చరికలు చేసిన నేపథ్యంలో సింగపూర్ సమావేశంలో ఈ కొత్త ఆలోచన తెరమీదకు వచ్చింది. ఈ మానవ రహిత వాహనాల టెక్నాలజీ ద్వారా సముద్ర గర్భంలో కేబుళ్ళ రక్షణ వ్యవస్థ వచ్చే ఏడాది నాటికి సిద్ధం అవుతుందని భావిస్తున్నారు. ఈ మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందనే విషయం వెల్లడి కానప్పటికీ బ్రిటన్ మాత్రం 150 మిలియన్ పౌండ్లు (201మిలియన్ డాలర్లు) సమకూరుస్తుందని ఆ దేశ రక్షణమంత్రి జాన్ హీలీ ముందస్తు ప్రకటన చేశారు. ఇన్నాళ్ళూ మనం ఆకస్ కోసం తక్కువ చేశామని, ఇప్పుడు ఎక్కువ ఆచరణలోకి దిగుతామని ఆయన అన్నారు. 2021లో ప్రారంభమైన ఈ ఆకస్ కూటమి అణ్వాయుధాలను తయారు చేయడంతోపాటు సైనిక నైపుణ్యాలను కూడా ఇచ్చిపుచ్చుకుంటాయి.

డ్రగ్స్ బోటుపై దాడి: ముగ్గురు మృతి

తొమ్మిది నెలలో 200 మంది మృతి

వాషింగ్టన్: లాటిన్ అమెరికాలో డ్రగ్స్‌బోట్స్‌పై దాడుల పేరుతో అమెరికా మరోసారి అరాచకానికి పాల్పడింది. అక్రమంగా మాదక ద్రవ్యాలను తరలిస్తున్నారని అనుమానించి తూర్పు పసిఫిక్ సముద్రంలో పడవలపై దాడులు చేయడంతో ముగ్గురు మరణించారు. ఈ చర్యను మానవహక్కుల సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఆపరేషన్ సదరన్ స్పియర్ పేరుతో గడచిన సెప్టెంబరు నుండి ఇప్పటివరకూ తొమ్మిది నెలల కాలంలో ఈ విధంగా పడవలపై అమెరికా దాడులుచేసి హతమార్చివారి సంఖ్య 200 దాటింది. ఒక ఉగ్రవాద సంస్థ ఈ డ్రగ్ బోటును నడుపుతోందని, ఈ బోటులో ప్రయాణిస్తున్న ముగ్గురు ఉగ్రవాదులు తాజా దాడుల్లోమరణించారని అమెరికా ప్రకటించింది.

అఫ్ఘానిస్థాన్‌లో 22 మంది వలస ప్రజలు దుర్మరణం

కాబూల్: తూర్పు అఫ్ఘానిస్థాన్‌లో వలస ప్రజలను తీసుకువెళుతున్న ఒక లారీ ప్రమాదానికి గురికావడంతో అందులో ప్రయాణిస్తున్న 22 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 36 మంది గాయపడ్డారు. వీరిలో ఎక్కువమంది మహిళలు, పిల్లలు ఉన్నారని అధికారులు చెప్పారు. తూర్పు ఆఫ్ఘానిస్థాన్ జాతీయ రహదారిపై లారీ తలక్రిందులుగా పడిపోవడంతో ఈ మరణాలు సంభవించాయి. లాఘ్‌మన్ రాష్ట్రంలో కాబూల్ జాతీయ రాజధానితో అనుసంధానమైన జాతీయ రహదారిపై ప్రమాదం జరిగిందని ప్రొవెన్సియల్ గవర్నర్ అబ్దుల్ మిఆలిక్ నైజై చెప్పారు. మరణించినవారిలో పదిమంది పిలలలు, ఐదుగురు మహిళలు ఉన్నారు. గాయపడినవారిని నాన్‌గర్హార్ ఆసుపత్రికి తరలించారు. ప్రొవెన్సియల్ పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ అమినుల్లాషరీఫ్ సమాచారం ప్రకారం 22 మంది వలస ప్రజలు మరణించారు. డ్రైవరు నిద్రావస్థలోకి వెళ్ళడంతో లారీ పక్కనే ఉన్న గోతిలో పడిపోయింది. 2023లో లక్షలాదిమంది ఆఫ్ఘానిస్థానీయులు పాకిస్థాన్, ఇరాన్ దేశాల నుండి వలసవచ్చారు. వారు రోజు గడవక జీవన పోరాటం చేస్తున్నారు. అదేవిధంగా నూరిస్థాన్‌లో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో కారు నదిలో పడిపోవడతో డ్రైవరు గాయపడగా, అందులో ప్రయాణం చేస్తున్న నలుగురు జాడ తెలియకుండా పోయారు. వారి మృతదేహాలకోసం వెతుకుతున్నారు.

లెబనాన్‌పై విస్తరించిన ఇజ్రాయెల్ దాడులు

బీరూట్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి లెబనాన్‌లో ఇజ్రాయెల్ తన దాడులను విస్తృతం చేసింది. కొత్తగా దక్షిణ లెబనాన్‌లో ఏడు గ్రామాలను ఖాళీ చేయాలని ఐడిఎఫ్ ఆదేశించింది. దీంతో దక్షిణ లెబనాన్‌లో అధికభాగాన్ని ఇజ్రాయెల్ తన అధీనంలోకి తెచ్చుకున్నట్లయింది. ఏప్రిల్ 17 నుండి కాల్పుల విరమణ ఒప్పందం అమలలో ఉన్నప్పటికీ, ఒకవైపు చర్చలు జరుగుతున్నప్పటికీ లెబనాన్‌లో హింసాకాండను ఇజ్రాయెల్ మానుకోలేదు. దీంతో హెజ్బొల్లా సైనికులు కూడా శనివారంనాడు తూర్పు ఇజ్రాయెల్‌లోకి పది ప్రొజెక్టైల్స్‌ను ప్రయోగించారు. మరోవైపు ఇజ్రాయెల్ దళాలు దిబ్బిన్ గ్రామంలోకి ప్రవేశించాయి. గగనతల దాడుల్లో కూడా ఆరుగురు మరణించారు. ఇదిలా ఉండగా శుక్రవారం నాడు అమెరికాలో ఆరుగురు సభ్యుల ఇజ్రాయెలీ సైనిక అధికారులు నేరుగా లెబనాన్ సైనిక అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశం జరుగుతున్న సమయంలోనే దాడులు ఉద్ధృతంగా కొనసాగాయి.

ఎన్నికల్లో పోటీ చేయం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామని, కేంద్ర ప్రభుత్వం కేవలం ఎంఎస్‌పి ప్రకటించి వదిలిపెట్టడం కాదని, తాము కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేంద్రం కొనాలని రేవంత్‌రెడ్డి అన్నారు. అలా చేయకపోతే ధాన్యాన్ని ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బిజెపి నేతల ఇళ్ళ ముందు పోస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థ(ఎంసిఆర్ హెచ్ఆర్‌డి)లోని బోధి సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిజర్నలిస్టులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

దేశంలోనే మొదటి రైతు డిస్కామ్

ఒకప్పుడు దేశంలోని 56 డిస్కమ్‌లలో తెలంగాణకు చెందిన సదరన్ డిస్కమ్, నార్తర్న్ డిస్కమ్‌లు 3,6 స్థానాలలో ఉండేవని, ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ వచ్చిన తొలినాళ్ళలో కూడా అలాగే ఉండేదని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించి డబ్బులు కట్టకపోవడంతో డిస్కమ్‌లకు బకాయిలు పేరుకుపోయి, బ్యాంకుల నుంచి అధిక వడ్డీలకు రుణాలు తీసుకువచ్చి విద్యుత్‌కొనుగోలు చేసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో దేశవ్యాప్తంగా మన డిస్కమ్‌లు ఒకప్పుడు ముందువరుసలో 3,6 స్థానాలలో ఉంటే, గత ప్రభుత్వ హయాంలో కింద వరుసలో 52,54 స్థానాలలో ఉందని తెలిపారు. డిస్కమ్‌లు సైతం బిల్లులు చెల్లించని అన్ని బకాయిలను వ్యవసాయ విద్యుత్ కిందనే చూపించి, యూనిట్‌కు రూ.10 చొప్పున విధించిందని, గత ప్రభుత్వం బకాయిలు పేరుకుపోయి, తాము అధికారంలోకి వచ్చే నాటికి రూ.69,70 కోట్ల బకాయిలతో కుప్పకూలే పరిస్థితి నెలకొందన్నారు. డిస్కమ్‌లు జెన్‌కోకు డబ్బులు చెల్లించకపోవడంతో, జెన్‌కో సింగరేణి నుంచి కూడా బొగ్గు కొనుగోలు చేసినందుకు డబ్బులు చెల్లించక బకాయిలు పేరుకుపోయి సింగరేణి కూడా కుప్పకూలే పరిస్థితి నెలకొందన్నారు. అందుకే ఈ పరిస్థితిని చక్కదిద్దడంలో భాగంగా రెండు డిస్కమ్‌ల నుంచి ప్రభుత్వం, ప్రభుత్వం రంగ సంస్థల నుంచి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించే కనెక్షన్‌లు వేరు చేసి వ్యవసాయ డిస్కమ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇలాంటి ఆలోచన దేశంలోనే మొదటిసారి అని, రైతు డిస్కామ్ ఏర్పాటు చేయడం ఇదే ప్రథమమని తెలిపారు.

ప్రభుత్వం నుంచి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇచ్చే కనెక్షన్‌లు, ఎత్తిపోతల పథకాలు, మిషన్ భగీరథ ప్రభుత్వ రంగ సంస్థలైన మెట్రో వాటర్ వర్క్స్, రూరల్ వాటర్ వర్క్స్ కనెక్షన్‌లను రైతు డిస్కామ్‌లో చేరుస్తామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దీని ద్వారా అసలు రైతులకు ఎంత విద్యుత్ వెళ్తుందో తెలుస్తుందని, అలాగే బడ్జెట్‌లో ఉచిత విద్యుత్ పథకానికి తాము కేటాయించే క్రాస్ సబ్సిడీ నిధులను ఆయా విభాగాలు రైతు డిస్కమ్‌కు ప్రతి నెలా మొదటి తారీఖునే చెల్లించే విధంగా జవాబుదారీతనం వస్తుందన్నారు. ఇప్పటికే తమకు ఉన్న భూములలో సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకుంటామని మెట్రో వాటర్ వర్క్స్ బోర్డు ముందుకు వచ్చిందని, దాని వల్ల క్రాస్ సబ్సిడీ తగ్గుతుందన్నారు. ఫలితంగా మన డిస్కమ్‌లకు మళ్ళీ దేశంలో మొదటి స్థానాలలో ఉండే అవకాశం వస్తుందన్నారు. ఇప్పుడు పునరుత్పాదక విద్యుత్ (సౌర , పవన విద్యుత్) రావడంతో విద్యుత్ కూడా తక్కువ ధరకే లభిస్తోందని, గతంలో పీక్ సమయంలో రూ.18 వరకు యూనిట్‌కు వసూలు చేయగా, అది రూ.10గానే ఉంటోందని, కొన్ని సార్లు ఎక్కువ ఉత్పత్తి కావడంతో ఉచితంగా కూడా ఇస్తున్న పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. విద్యుత్ మీటర్లకు రైతు డిస్కమ్‌కు సంబంధమే లేదని, అసలు స్మార్ట్ మీటర్లు పెడతామని 2017 జూన్ 17ను బిఆర్‌ఎస్ ప్రభుత్వమే ఒప్పందం కుదుర్చుకుందన్నారు.

ఎంఎస్‌పి ప్రకటించే కేంద్రం ధాన్యం ఎందుకు కొనదు?

మక్కలు, జొన్నలకు కేంద్ర ప్రభుత్వం ఎంఎస్‌పి ప్రకటించిందే తప్ప ఒక్క గింజైనా కొన్నదా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలదీశారు. కేవలం ఎంఎస్‌పి ప్రకటిస్తే, సరిపోదని పంటలను కొనాలని అన్నారు. ఎంఎస్‌పి ప్రకటించిన పంటలలో కేంద్రం తెలంగాణ నుంచి 38 శాతం, పంజాబ్ నుంచి 85 శాతం, ఛత్తీస్‌ఘడ్ నుంచి 65 శాతం, హర్యానా నుంచి 65 శాతం కొనుగోలు చేస్తోందన్నారు. ఎంఎస్‌పి ప్రకటించటమే కాదని, వరి, మొక్కజొన్న, జొన్నలను కొనాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం తడిసిన ధాన్యం సహా ధాన్యం పూర్తి కొనుగోలు చేస్తున్నామని, మొక్కజొన్న కూడా కొనుగోలు చేస్తుందన్నారు. జూన్ 12న గ్రామ సభలు పూర్తయ్యాక మోదీ, బిజెపి నేతల సంగతి చూస్తామని, రాష్ట్రం కొనుగోలు చేసిన ధాన్యం కేంద్రం కొనకపోతే, వాళ్ళ ఇళ్ళముందు పోస్తామని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

హరీశ్‌రావు బిఆర్‌ఎస్‌లో ఉండరు

- కల్వకుంట్ల కుటుంబం అరెస్టు మోదీ చేతిలోనే ఉంది
- నేను, మహేశ్‌గౌడ్ కాంబిషన్‌లోనే 2029ఎన్నికలకు పోతాం
- సిబిఎస్ఇ ఫలితాలపై కెటిఆర్ ఎందుకు మాట్లాడడం లేదు
- గ్లోబరీనా కెటిఆర్ బినామీ కాబట్టే మౌనం

ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : వచ్చే ఎన్నికల్లో హరీశ్‌రావు బిఆర్‌ఎస్ నుంచి పోటీ చేయబోరని తాను నిస్సందేహంగా చెబుతున్నానని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో ఇష్టాగోష్ఠి సందర్భంగా జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. హరీశ్‌రావు ఎవరెవరిని కలుస్తున్నారో, ఎవరివరితో మాట్లాడుతున్నారో తనకు తెలుసునని, నైతికంగా సరైంది సరికాదనే వారి పేర్లు బైటపెట్టడం లేదన్నారు. హరీశ్‌రావుకు దమ్మంటే కెసిఆర్‌పై ఒట్టేసి తాను బిఆర్‌ఎస్‌లోనే ఉంటానని చెప్పగలరా అని ప్రశ్నించారు. బిఆర్‌ఎస్ నేతల విచారణలు జరిపినా ప్రభుత్వం ఎందుకు వారిని అరెస్టు చేయడం లేదనే ప్రశ్నకు సమాధానమిస్తూ, తమ ప్రభుత్వం విచారణలు పూర్తి చేసి కల్వకుంట్ల కుటుంబం జుట్టును మోదీకి అందించామని, కాబట్టి ఆయనే సమాధానం చెప్పాలన్నారు. సిబిఎస్‌సి ఫలితాలలో తప్పులపై బిఆర్‌ఎస్ నేత కెటిఆర్ ఎందుకు మాట్లాడడం లేదని, తప్పులకు కారణమైన గ్లోబరీనా సంస్థపై చర్య తీసుకోవాలని ఎందుకు మోదీకి లేఖ రాయడం లేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. గ్లోబరీనా కెటిఆర్ బినామీ సంస్థ అని, ఆ సంస్థ గతంలో తెలంగాణలో ఇంటర్ ఫలితాలలో కూడా అవకతవకలు చేయడంతో 36 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. తనది, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ది విజయవంతమైన కలయిక అని, 2029లో కూడా తాను సిఎంగా, ఆయన పిసిసి అధ్యక్షుడిగానే ఎన్నికలు పోతామని పునరుద్ఘాటించారు. ఆయనను మంత్రివర్గంలో తీసుకుంటారా? అని ప్రశ్నించగా, ఆ విషయం చర్చకు రాలేదని, వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో తాము అధికారంలోకి వస్తే ఆయనే కేంద్ర మంత్రి అవుతారేమోనని అన్నారు. 2029లో రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడమే తన లక్ష్యమని, 2034లో కేంద్ర రాజకీయాలకు వెళ్ళేంత వరకు ఇక్కడే ఉంటానన్నారు. ఒక ఎంఎల్‌సిని అడ్డుపెట్టుకొని బిఆర్‌ఎస్ ముఖ్యులు క్రషింగ్ కంపెనీలతో నెలకు రూ.50 లక్షలు ఇస్తే వారి గురించి మాట్లాడబోమని బేరసారాలు చేసారని అన్నారు. జైసల్మేర్‌లో సింగరేణి ఆధ్వర్యంలో సౌర విద్యుత్ కేంద్రాలు ఏర్పాటుపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలు ప్రస్తావించగా, ఇక్కడ ఎకరా రూ.కోటి ఉంటుందని, అక్కడైతే రూ.2–3 లక్షలేనని, అందుకే అక్కడ సౌర విద్యుత్ కోసం వెళ్ళామని చెప్పారు. ఇప్పటి వరకు పైసా ఖర్చు పెట్టలేదని, అయినా రూ.500 కోట్లు వృథా అయ్యాయని హరీశ్‌రావు అంటున్నారని చెప్పారు. జైసల్మేర్ పాకిస్థాన్ సరిహద్దులో ఉంటుందని, యుద్ధం వస్తే వాటి పరిస్థితి ఏమిటని హరీశ్‌రావు అంటున్నారని, అసలు 75 ఏళ్లలో అక్కడ పాకిస్థాన్‌తో ఎన్ని యుద్ధాలు వచ్చాయన్నారు.

ఎన్‌టిఆర్ కులం, ప్రాంతాలకు అతీతం

తాను హైదరాబాద్‌లో ఎన్‌టిఆర్ విగ్రహం పెడితే సెటిలర్ల ఓట్ల కోసమని అనడం తప్పు అని, ఎన్‌టిఆర్ కులం, ప్రాంతం, మతంతో పోల్చేవాళ్ళు బుద్రతక్కువోళ్ళని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్‌టిఆర్ విగ్రహం పెట్టడంపై బిఆర్‌ఎస్ నేతలు తప్పుబట్టటంపై ప్రశ్నించగా, గతంలో ఖమ్మంలో బిఆర్‌ఎస్ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఎన్‌టిఆర్ విగ్రహం పెట్టలేదా? ఆ ప్రభుత్వం కమ్మ సంఘానికి భూమి కేటాయించలేదా? అని అన్నారు.అందుకు అభ్యంతరముంటే కెటిఆర్ తన పేరులో తారక రామారావు అని తీసేయలేదని నిలదీశారు. గతంలో కెటిఆర్ భీమవరం నుంచి పోటీ చేస్తానన్న సంగతి మరిచిపోయారా? అని అన్నారు.

పరీక్షలో సాంకేతిక లోపం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తున్నామని ఎన్‌టిఎ పేర్కొంది. దీనిపై కాంగ్రెస్ స్పందిస్తూ దేశంలో ఏ పరీక్షను కూడా సరిగ్గా నిర్వహించలేకపోతున్నారని బిజెపి నేతృత్వంలోని కేంద్ర సర్కార్‌పై విమర్శలు చేసింది. కాగా, తమ వైపున తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా శనివారం కొన్ని కేంద్రాలలో సియుఇటి(యుజి)– 2026 పరీక్ష ప్రారంభం ఆలస్యమైందని టిసిఎస్ నివేదించింది. ఈ సమస్యను పరిష్కరించామని, ఏ అభ్యర్థికీ నష్టం జరగకుండా ఉండేందుకు పూర్తి అదనపు సమయంతో పరీక్ష నిర్వహిస్తున్నామని ఎన్‌టిఎ తెలిపింది. మధ్యాహ్నం సెషన్ సమయాలు (సవరించినవి): మధ్యాహ్నం 2:30 గంటల నుండి రిపోర్టింగ్/ప్రవేశం; పరీక్ష మధ్యాహ్నం 3:00 గంటలకు బదులుగా సాయంత్రం 4:00 గంటలకు ప్రారంభమైనట్లు ఎన్‌టిఎ తెలిపింది. ఉదయం సెషన్ అభ్యర్థులకు పేపర్‌కు కేటాయించిన పూర్తి సమయం ఇచ్చామని, పరీక్ష పూర్తయిన తర్వాత మాత్రమే బయటకు వెళ్లేందుకు అనుమతించామని పేర్కొంది. విద్యార్థులకు, తల్లిదండ్రులకు కలిగిన అసౌకర్యానికి ఎన్‌టిఎ మనస్ఫూర్తిగా చింతిస్తోందని ఆ ఏజెన్సీ తెలిపింది. ఏదైనా సహాయం కోసం ఎన్‌టిఎ హెల్ప్‌లైన్ నంబర్ – +9111 40759000 – ఇ–మెయిల్ సపోర్ట్ – cuetug@nta.ac.in – ను కూడా అందించింది. పరీక్ష ఆలస్యంపై పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు 10వ తరగతిలో ఫిర్యాదు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద సమాచార లోపం ఉందని ఆరోపించారు. 'సాంకేతిక లోపాల కారణంగా సియుఇటి(యుజి)– 2026 విద్యార్థులు 34 గంటలు వేచి ఉండవలసి వస్తోంది. సరైన సమాచారం లేదు, ఏర్పాట్లు లేవు, విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్రమైన ఎండలో ఇబ్బంది పడుతున్నారు. జాతీయ స్థాయి పరీక్షకు ఇది ఆమోదయోగ్యం కాదు' అని ఒక ఎక్స్ యూజర్ పోస్ట్ చేశారు.

బాల్క సుమన్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే తరహాలో వేధిస్తోందని అన్నారు. సింగరేణిలో వందల కోట్ల రూపాయల అవినీతి జరుగుతోందని ఆరోపించారు. తాను చట్టాన్ని గౌరవిస్తానని, పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తానని చెబుతూనే, నేతలను విచారణ పేరుతో వేధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని విమర్శించారు. తాను ఎక్కడకూ పారిపోలేదని, పార్టీ కార్యక్రమంలోనే ఉన్నానని తెలిపారు.

బిఆర్‌ఎస్ డ్రామాలో బాల్క సుమన్ బలిపశువు: అద్దంకి దయాకర్

బిఆర్‌ఎస్ పొలిటికల్ డ్రామాలో బాల్క సుమన్ బలయ్యాడని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల బిఆర్‌ఎస్ నేతలు వాడుతున్న భాష, అగ్రనాయకత్వం అనుసరిస్తున్న రాజకీయ శైలిపై తీవ్రంగా మండిపడ్డారు. రైలు పట్టాలు కోయాలని, దాడులు చేయాలని పిలుపునివ్వడమమ్మాటికి కెసిఆర్ నైజమని దయాకర్ విమర్శిం చారు.

పిడి యాక్ట్ పెట్టాలి:ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్

బాల్క సుమన్ అరెస్టుపై ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ స్పందించారు.సుమన్ వ్యాఖ్యల వెనుక బిఆర్‌ఎస్ నేతల కుట్ర ఉందని అన్నారు. ''మీకు కోపం ఉంటే మాపై దాడి చేయండి, సామన్య పేద ప్రజలు ప్రయాణించే రైళ్లపై మీకెందుకు అంత అక్కసు, మీకు ఓట్లేయలేదని కక్షతోనే పేదలపై ఇంటి కుట్రలు చేస్తున్నా రా'' అని ఆయన ప్రశ్నించారు. సుమన్‌పై పిడి యాక్ట్ పెంటాలని డిమాండ్ చేశారు.

సిపిఐ రాష్ట్ర కార్యాలయానికి మాజీ మావోయిస్టు అగ్రనేతలు

(మొదటి పేజీ తరువాయి)

సిపిఐ రాష్ట్ర నాయకత్వం ప్రత్యేకంగా ధన్యవాదాలను తెలపడం జరిందన్నారు. ప్రస్తుతం తమ మధ్య మర్యాదపూర్వక సమావేశం జరిగిందని రానున్న రోజుల్లో మరిన్ని సమావేశాలు జరిపి, వారి భవిష్యత్తు ఏమిటి అనే దానిపై చర్చిస్తామని తమ ఆలోచనలను వారితో పంచుకుని, తెలంగాణకి, దేశానికి మంచి జరిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు.

తద్వారా దేశంలో మతోన్మాద, ఫాసిస్ట్ శక్తులకు వ్యతిరేకంగా బలంగా నిలబడగల శక్తి కమ్యూనిస్టు ఉద్యమానిదేనని అభిప్రాయపడ్డారు. త్వరలో అందరూ కలిసి మారిసారి సమావేశమై తమ రాజకీయ అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడిస్తారని కూనంనేని సాంబశివ రావు చెప్పారు.

దేవ్‌జీ మాట్లాడుతూ సిపిఐ నేతలను తాము కేవలం మర్యాదపూర్వకంగా కలిసేందుకు మాత్రమే వచ్చామని వెల్లడించారు.

పట్టపగలే చిమ్మచీకట్లు!

(మొదటి పేజీ తరువాయి)

రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్లపై కొద్ది మీటర్ల దూరం కూడా కనిపించని పరిస్థితి నెలకొనడంతో వాహనాలు హెడ్‌లైట్ల సాయంతో మెల్లగా కదిలాయి. ఇసుక తుపానుకు స్థానిక మార్కెట్లలో గందరగోళం నెలకొంది. బలమైన గాలులు, ఇసుక తుపాన్ నుంచి రక్షించుకునేందుకు ప్రజలు సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. ఈ భీకర గాలులకు పలు ప్రాంతాల్లో చెట్లు, కరెంటు స్తంభాలు దెబ్బతిన్నాయి. ఇసుక తుపాను అనంతరం కొన్నిచోట్ల భారీ వర్షం కురిసింది. దట్టమైన ఇసుక తుఫాను, భారీ వర్షం కారణంగా స్థానికుల రోజువారీ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సర్దార్‌షహర్ ప్రాంతంలో ధూళి మేఘాల తీవ్రత ఎక్కువగా కనిపించింది. ఆకాశాన్ని ఇసుక మేఘాలు పూర్తిగా కమ్మేయడంతో, పట్టపగలే దట్టమైన చీకట్లు అలుముకున్న దృశ్యాలు చూపరులను భయాందోళనలకు గురిచేశాయి.

రహస్య డీల్..!

(మొదటి పేజీ తరువాయి)

పొగుడుతూ ఓ పోస్టు కూడా పెట్టాడు, వాళ్ల ఫోటోలు కూడా పెట్టాడు.అందులో భారతదేశం తదుపరి ఐదు సంవత్సరాల్లో యుఎస్ గూడ్స్‌ని 500 బిలియన్ డాలర్లు అంటే రూ. 47,75,000 కోట్ల విలువైన వస్తువులను భారత్ కొనబోతున్నది అనేది ఆయన స్పష్టంగా చెప్పాడు. అంటే సంవత్సరానికి రూ.9,50,000 కోట్లు వస్తువులు అమెరికా నుంచి మనం కొనబోతున్నాం. అమెరికా ఉత్పత్తుల ధరలు మన ఉత్పత్తుల ధరలకంటే చాలా తక్కువగా ఉంటాయి.అలాంటప్పుడు మన రైతులు, పరిశ్రమలు ఉత్పత్తి చేసే వస్తువులు ఎవరు కొంటారు, ఎవరు కొనరు. రాబోయే కాలంలో అచ్చం ఇదే జరగబోతుంది.

భారత ప్రజల ప్రయోజనాలను పూర్తిగా అమెరికా ముందు తాకట్టు పెట్టిన ఒప్పందం ఇది అని రాహుల్ గాంధీ స్పష్టంగానే మాట్లాడాడు.అనేక మంది నిపుణులు భారతదేశంలో ఆర్థిక నిపుణులు కావచ్చు కార్యకర్తలు కావచ్చు ఇతర రాజకీయ పార్టీల నాయకులు కూడా ఈ విషయం స్పష్టంగా మాట్లాడుతున్నారు. అయినా బిజెపి దాని మీద మౌనంగా ఉంది. అసలు అట్లాంటి ఒప్పందం అవగాహన కుదిరినట్లు ప్రకటించను కూడా లేదు.

ఆ వస్తువుల దిగుమతి మనకు అవసరమా..?

మనకు అవసరమైనది దిగుమతి చేసుకుంటే తప్పేముంది, తప్పేమి లేదు. అయితే మన దగ్గర జరిగే ఉత్పత్తులను సైతం అమెరికా నుంచి దిగుమతి చేసుకోవడం విడ్డూరంగా ఉంది. ఇది అవసరమా, దీని వల్ల మన దేశమే నష్టపోతుంది. ఇది మనం అర్థం చేసుకోవాల్సిన అంశం. ఆయిల్, నేచురల్ గ్యాస్ కావచ్చు, క్రూడ్ ఆయిల్, కోల్ కావచ్చు ఇతర ఎనర్జీ ప్రొడక్ట్ కావచ్చు మనము తప్పక అమెరికా నుంచే కొనాల్సి వస్తుంది. ఇప్పుడు అమెరికా కంటే తక్కువ ధరలకే మన దేశానికి చాలా దగ్గరగా ఉండే దేశాల నుంచి ఇరాన్ నుంచి కూడా వీటిని కొనవచ్చు అరబ్ కంట్రీస్ నుంచి కొనొచ్చు, రష్యా నుంచి కొనోచ్చు తక్కువ ధరకి ఇవ్వడానికి రెడీగా ఉన్నాయి. అవి ఇప్పటికీ తక్కువ ధరకి ఇస్తున్నాయి. ఇరాన్ అయితే మనకు చాలా కాలంగా చాలా తక్కువ ధరకి ఇచ్చింది. అవి కొనకుండా ఎక్కువ ధర ఇచ్చి అమెరి కా నుంచి కొనబోతున్నాం మనం. ఇప్పటికే కొంటూ ఉన్నాం. కొంత భాగం ఇంకా కొనబోతున్నాం రాబోయే ఐదేళ్లలో చచ్చినట్టు కొని తీరాల్సిందే. ఒప్పందం చేసుకొని వచ్చాం. అది బయట పెట్టట్లేదు. ఇవాళ అమెరికా బయట పెట్టింది.తక్కువ ధరకు ఇచ్చేది పక్కన పెట్టేసి ఎక్కువ ధరకు ఇచ్చేదాన్ని మనం కొనబోతున్నా.

ఇవి మన దగ్గర పండవా..?

గోధుమలు, మక్కజొన్న, సోయాబీన్,పప్పులు, ఆపిల్, బాదాం,ఇటువంటివి మనం అమెరికా నుంచి దిగుమతి చేసుకోబోతున్నాం. ఇవి మన దగ్గర ఉండవా, పండిస్తున్న రైతులు పరిస్థితి ఏంటి? ఇదీ అసలు సమస్య. అమెరికా నుంచి మన మార్కెట్లోకి దిగుమతి అయ్యే వాటితో ఇక్కడ రైతులు పోటీ పడగలుగుతారా లేదా అనేది మరొక పెద్ద సమస్య. డైరీ ప్రొడక్ట్ , పౌల్ట్రీ ఇవి కూడా మన మార్కెట్‌లోకి ప్రవేశించబోతున్నాయి. అమెరికాలో సబ్సిడీల వల్ల భారీ మెకనైజేషన్ వల్ల చాలా తక్కువ ధరకే వాళ్లు అమ్మగలుగుతారు. అంత తక్కువ ధరకు మన రైతులు అమ్మలేరు. ఎందుకంటే వాళ్ల ఉత్పత్తి ఖర్చులు తక్కువ, మన ఉత్పత్తి ఖర్చులు ఎక్కువ . దీని వల్ల ఏమవుతుందంటే మక్కజొన్న, గోధుమ, సోయాబీను, పప్పులు, ఆపిల్, బాదం ఇట్లాంటివన్ని కూడా మన దగ్గర పండించే రైతులు అమెరికా వస్తువుల పోటీని తట్టుకోలేరు. దీంతో మనవాళ్లు క్రమక్రమంగా వ్యవసాయం నుంచి దూరమయ్యే పరిస్థితి వస్తుంది. ఒక సంవత్సరం రెండు సంవత్సరాలు కాదు, ఐదు సంవత్సరాలు కంపల్సరీ. ఐదు సంవత్సరాలు తాము పండించిన పంట అమ్ముడు పోకపోతే రైతు ఏం చేస్తాడు. తన వృత్తిని మానేసుకోక తప్పదు. ఇప్పటికే చాలా చోట్ల ఎంఎస్‌పిలు ఇవ్వట్లేదు.అమెరికా ఒత్తిడి వల్ల, ఎంఎస్‌పి ఇవ్వని పరిస్థితుల్లో అమెరికా నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులతో పోటీ పడలేరు.రైతులు పోటీ పడలేరు.వాళ్లు పంటలు పండించే పరిస్థితి పోతది, రైతుల ఆత్మహత్యలు మరింత పెరుగుతాయి.

డైయిరీలు సైతం..

అమెరికా నుంచి వచ్చే పాలతో పాటు వాటి ఉప్పత్తుల ధరలు చాలా తక్కువగా ఉంటాయి. దీంతో మన పాల ఉత్పత్తిదారులు ఈ పోటీని తట్టుకోలేక బర్రెలను, గేదెలను, ఆవులను పెంచుకోలేరు. డైయిరీలు మూసి వేసుకుంటారు. ఫలితంగా ఈ రంగంపై పత్యక్షంగా పరోక్షంగా ఆధారపడిన దానా సరఫరా దారులు, దానా పండించే వాళ్లు రోడ్డున పడతారు.

విత్తనాలు సైతం...

ఈ వాణిజ్య ఒప్పందంలో భాగం విత్తనాలు. ఇప్పటికే మనకు మన దేశంలో విత్తన వ్యాపారం మొత్తం కార్పొరేట్ ఆధిపత్యంతో నడుస్తున్నది. ఎంత దారుణంగా తయారయిందంటే మన వ్యవసాయ పరిస్థితి ఒకప్పుడు వడ్లు పండిస్తే నెక్ట్ మళ్లీ వడ్లు పండించడం కోసం ధాన్యం విత్తనాలు దాచుకునేవాళ్లు. ఇప్పుడు షాప్ కెళ్లి విత్తనాలు కొనుక్కోవడం తప్ప వేరే మార్గం లేదు. ఆ విత్తనాలు ఎవరు తయారు చేస్తారు? అమెరికా వారు తయారు చేస్తారు. ఇప్పుడు ఒప్పందంలో కంపల్సరీ వాటిని కొనా లి. వాణిజ్య ఒప్పదం జరిగిందా లేదా ఇప్పటికీ ప్రభుత్వం చెప్పకపోవచ్చు కానీ అమెరికా స్టేట్ సెక్రటరీ మార్క్ రోబియో స్వయంగా తన ట్విట్టర్ పోస్ట్ ద్వారా చెప్పేసాడు. మన భారతదేశం రాబోయే కాలంలో మరింతగా అమెరికా చేతుల్లోకి పోబోతుంది. ఇప్పటికే మోదీ మన దేశాన్ని తీసుకెళ్లి ట్రంప్ చేతుల్లో పెట్టాడు. ఇక రాబోయే కాలంలో అమెరికాయే మన ఆర్థిక వ్యవస్థను కంట్రోల్ చేస్తుంది. మోదీ ఇటువంటి ఒప్పందాలు ఎందుకు చేసుకున్నాడు అనేది అసలు ప్రశ్న.

53 కేజీల కేటగిరీలో.. వినేశ్ ఫొగాట్ ఫస్ట్ విక్టరీ

న్యూఢిల్లీ : ఆసియా క్రీడల కోసం జరుగుతున్న సెలక్షన్ ట్రయల్స్ బౌట్‌లో రెజ్లర్ వినేశ్ ఫొగాట్ విక్టరీ కొట్టింది. శనివారం జరిగిన ఓపెనింగ్ బౌట్‌లో ఆమె 7–1 స్కోరు తేడాతో రెజ్లర్ జ్యోతిపై విజయం సాధించింది. మ్యాచ్ ప్రారంభంలో జాగ్రత్తగా ఉన్న వినేశ్ ఆ తర్వాత బౌట్ సాగుతున్న కొద్దీ మెరుగైన గేమ్‌ను ప్రదర్శించింది. తొలుత పుష్ పాయింట్, ఆ తర్వాత డబుల్ లెగ్ అటాక్‌కు దిగింది. ప్రత్యర్థికి ఎటువంటి పాయింట్లు ఇవ్వకుండా జాగ్రత్తపడిం ది. ఇక సెకండ పీరియల్‌లో వినేశ్ పోగట్ పూర్తిగా డామినేట్ చేసింది. రైట్ లెగ్ అటాక్‌ను వాడుకుని 3–0తో ఆధిపత్యం చాటింది. రెజ్లర్ జ్యోతి కూడా లెగ్ అటాక్‌కు దిగినా.. ఆ ఫైట్‌లో వినేశ్ విజేతగా నిలిచింది. కౌంటర్ అటాక్‌లో వరుసగా రెండు క్విక్ మూవ్స్‌తో 7–0 స్కోరు సాధించింది వినేశ్. జ్యోతి ఒక పుష్ ఔట్ పాయింట్ గెలుచుకున్నది. వినేశ్ తన తర్వాత బౌట్‌లో నిషాతో ఆడనున్నది. రెజ్లర్ వినేశ్‌కు తొలుత రెజ్లింగ్ సమాఖ్య సెలక్షన్ ట్రయల్స్‌లో పాల్గొనేందుకు అవకాశం ఇవ్వలేదు. దీంతో ఆమె సుప్రీంను ఆశ్రయించింది. అయితే 53 కేజీల కేటగిరీలో వినేశ్ ఆడేందుకు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.

సెమీస్‌లో సాత్విక్–చిరాగ్.. సింధు, లక్ష్యసేన్ ఓటమి

సింగపూర్ : సింగపూర్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత జోడీలు సాత్విక్ సాయిరాజ్‌చిరాగ్ శెట్టి, ధ్రువ్ కపిలతనీషా క్రాస్టో సెమీస్ చేరాయి. సింగిల్స్‌లో పీవీ సింధు, లక్ష్యసేన్ క్వార్టర్ ఫైనల్లోనే ఓడిపోయారు. శుక్రవారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో నాలుగో సీడ్ సాత్విక్‌చిరాగ్ ద్వయం 19–21, 21–17, 21–13తో మలేషియాకు చెందిన కాంగ్ ఖై క్సింగ్‌ఆరోన్ తాయ్‌పై విజయం సాధించింది. ఇక, మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిలతనీషా క్రాస్టో జోడీ తొలి గేమ్‌లో 16–18తో నిలిచిన దశలో ప్రత్యర్థి చెన్ టాంగ్ జీ తొయి వీ (మలేసియా) గాయం కారణంగా తప్పుకోవడంతో భారత జంటకు వాకోవర్ విజయం లభించింది. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ 19–21, 21–15, 15–21 తేడాతో వాతనాబే (జపాన్) చేతిలో ఓడగా.. మహిళల క్వార్టర్స్‌లో సింధు 17–21, 14–21తో ప్రపంచ నం.1 అన్ సే యంగ్ (కొరియా) చేతిలో ఓడింది.

శుభ్‌మన్ గిల్ సెంచరీ

ఫైనల్‌కు దూసుకెళ్లిన గుజరాత్ టైటాన్స్

ముల్లాన్‌పూర్ : క్వాలిఫయర్ 1లో కంగుతిన్న గుజరాత్ టైటాన్స్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. క్వాలిఫయర్ 2లో రాజస్థాన్ రాయల్స్ భారీ స్కోర్‌తో సవాల్ విసిరినా శుభ్మన్ గిల్(104) శతకంతో కదం తొక్కి విజయాన్నందించాడు. సాయి సుదర్శన్(58)తో సెంచరీ భాగస్వామ్యంతో గెలుపు పునాది వేసిన గిల్ ఔటైనా.. ఇంప్యాక్ట్ సబ్ రాహుల్ తెవాటియా(17 నాటౌట్) లాంఛనం ముగించాడు. మే 31 ఆదివారం ఆర్సీబీతో అమీతుమీకి సిద్ధమైంది గుజరాత్. ఎలిమినేటర్లో పంజా విసిరిన రాజస్థాన్ రాయల్స్ క్వాలిఫయర్ 2లో తేలిపోయింది. ముల్లన్‌పూర్‌లో వైభవ్ సూర్యవంశీ(96) విధ్వసంతో 214 రన్స్ కొట్టినా.. బౌలర్ల వైఫల్యంతో ఆ జట్టును ముంచింది. భారీ ఛేదనలో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన శుభ్మన్ గిల్ శతకంతో రెచ్చిపోగా మూడో ఫైనల్ ఆడాలనుకున్న రాజస్థాన్ కల చెదిరింది. రాజస్థాన్ నిర్దేశించిన 215 పరుగుల భారీ ఛేదనను గుజరాత్ ఓపెనర్లు శుభ్మన్ గిల్ (104), సాయి సుదర్శన్(58)లు దూకుడుగా మొదలెట్టారు. ఆర్చర్ వేసిన తొలి ఓవర్లోనే నాలుగు ఫోర్లతో 19 రన్స్ రాబట్టారు. అయితే..14 పరుగుల వద్ద ఫెరీరా క్యాచ్ వదిలేయడంతో బతికిపోయిన సుదర్శన్ కెప్టెన్తో కలిసి రెచ్చిపోయాడు. ఇద్దరూ బౌండరీలతో చెలరేగగా గుజరాత్ పవర్ ప్లేలో 69 పరుగులు చేసింది. క్రీజునంటుకున్న ఈ జోడీని విడదీసేందుకు పరాగ్ బౌలర్లను మార్చినా లాభం లేకపోయింది. 30 బంతుల్లో అర్ధ శతకం అందుకున్న గిల్ను అనుసరిస్తూ సుదర్శన్ యాభైతో స్కోర్ వేగం పెరిగింది. అయితే.. విజయానికి 48 పరుగులు అవసరమైన వేళ సుదర్శన్ హిట్ వికెట్గా వెనుదిరిగాడు. బ్రిజేశ్ ఓవర్లో బౌండరీకి పంపిన సుదర్శన్ అనూహ్యంగా బ్యాట్ జారిపోయి వికెట్లకు తాకడంతో ఔటయ్యాడు. జద్దూ ఓవర్లో బౌండరీతో ఈ సీజన్లో శతకం సాధించిన గిల్ను ఆర్చర్ ఎల్బీగా వెనక్కి పంపాడు. అప్పటికే గెలుపు వాకిట నిలిచిన గుజరాత్ సుందర్(16) వికెట్ కోల్పోయింది. బట్లర్(9 నాటౌట్), ఇంప్యాక్ట్ సబ్ రాహుల్ తెవాటియా(17 నాటౌట్)లు గెలిపించారు. దాంతో.. ఉసూరుమంటూ రాజస్థాన్ ఇంటిదారి పట్టగా.. ఆర్సీబీతో టైటిల్ పోరుకు సిద్ధమైంది గుజరాత్.

వైభవ్ విధ్వంసం

ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై తుఫాన్ ఇన్నింగ్స్ ఆడిన వైభవ్ సూర్యవంశీ(96) క్వాలిఫయర్ 2లో గర్జించాడు. తొలి రెండు ఓవర్లలో రెండు వికెట్లు పడినా ఒత్తిడికి లోనవ్వని ఈ చిచ్చరపిడుగు తన స్టయిల్ విధ్వంసంతో గుజరాత్ టైటాన్స్ బౌలర్లను బెంబేలెత్తించాడు. టెన్నిస్ ఫోర్ ఆర్మ్ షాట్లతో అలరించిన ఈ కుర్రాడు. రవీంద్ర జడేజా(45 నాటౌట్)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. నాలుగు పరుగుల తేడాతో శతకం చేజార్చుకున్నా భారీ స్కోర్కు పునాది వేశాడు. రషీద్ ఖాన్ వేసిన ఆఖరి ఓవర్లో ఫెరీరా(38 నాటౌట్) నాలుగు సిక్సర్లతో విరుచుకుపడగా రాజస్థాన్ ప్రత్యర్థి ముందు రెండొందలకుపైగా లక్ష్యాన్ని నిలిపింది.

ఎల్ఐసి నుంచి మరో రెండు ‘కొత్త పాలసీలు

దేశంలో ఉన్న అనేక బీమా సంస్థలు తన కస్టమర్ల కోసం వివిధ రకాల పాలసీలను ప్రవేశపెడుతుంటాయి. అందులో భాగంగానే ప్రముఖ బీమా రంగ సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసి) కూడా సామాన్యులను దృష్టిలో పెట్టుకుని ఎప్పటికప్పుడు కొత్త కొత్త పథకాలను తీసుకొస్తుంది. ప్రజల నమ్మకాన్ని చూరగొన్న ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి తాజాగా మరో రెండు కొత్త పాలసీలను తీసుకొచ్చింది. భార్యాభర్తలిద్దరికీ బీమా అందించేలా వీటిని అందుబాటులోకి తెచ్చింది. ఒకప్పుడు ఇంట్లో పురుషులకు మాత్రమే బీమా పాలసీ తీసుకునేవారు. అయితే, ప్రస్తుతం చాలా ఫ్యామిలీల్లో మహిళలూ కుటుంబ బాధ్యతలు చూసుకుంటున్నారు. అలాంటి సందర్భాల్లో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ భార్యాభర్తలిద్దరూ కలిపి ఒకే పాలసీ తీసుకోవాలని అనుకునే వారి కోసం రెండు సరికొత్త జాయింట్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్స్‌ను డిజైన్ చేసింది జీవిత బీమా సంస్థ ఎల్ఐసి. అవే, ‘న్యూ జీవన్ సాథీ సింగిల్ ప్రీమియం’, ‘న్యూ జీవన్ సాథీ లిమిటెడ్ ప్రీమియం’. బీమా + పొదుపు మిళితంగా ఎల్ఐసి ఆవిష్కరించిన ఈ పాలసీలు జూన్ 1 నుంచి కొనుగోలుకు అందుబాటులోకి రానున్నాయి. ఈ పాలసీలు తీసుకున్నవారికి బీమా హామీతో పాటు కట్టిన డబ్బుకు గ్యారెంటీడ్ అడిషన్ (జిఎ) కింద కొంత మొత్తం అదనంగా చెల్లిస్తారు. అలాగే, వీటిల్లో మెచ్యూరిటీ బెనిఫిట్ కూడా పొందవచ్చు.

సుకన్య సమృద్ధి స్కీమ్ ద్వారా రూ.50 లక్షలు ఎలా పొందాలి?

కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో పథకాలను తీసుకొచ్చింది. అందులో ‘సుకన్య సమృద్ధి యోజన‘ ఒకటి. అత్యధిక వడ్డీ, ఎలాంటి పన్ను లేని ఈ పథకం ఆడపిల్లల భవిష్యత్ అవసరాల కోసం పెద్ద మొత్తంలో నిధి కూడబెట్టాలనుకునే తల్లిదండ్రులకు ఓ వరం అని చెప్పొచ్చు.

చక్రవడ్డీ ప్రయోజనమే దీనికి కారణం. ఆడపిల్లల సంక్షేమం కోసం 2015లో కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ‘బేటీ బచావో.. బేటీ పడావో‘ ఇనిషియేటివ్‌లో భాగంగా దీనిని ప్రవేశపెట్టింది. ఆడపిల్లలపై చదువులు, వివాహానికి అయ్యే ఖర్చులు తీర్చే ఉద్దేశంతో.. వారి తల్లిదండ్రులు పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించడమే ఈ స్కీమ్ లక్ష్యం. అప్పుడే పుట్టిన శిశువు నుంచి 10 సంవత్సరాల లోపు వయసు గల బాలికల పేరు మీద ఎప్పుడైనా ఈ స్కీమ్ కింద అకౌంట్ ఓపెన్ చేయవచ్చు. ఒక కుటుంబంలోని ఇద్దరు బాలికలకు ఈ పథకం వర్తిస్తుంది. అయితే ఓకే కాన్పులో ఇద్దరూ లేదా ముగ్గురు పిల్లలు పుట్టినప్పుడు మినహాయింపు లభిస్తుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.250 నుంచి రూ.లక్షన్నర వరకు పెట్టుబడి పెట్టొచ్చు. అకౌంట్ ఓపెన్ చేసినప్పటి నుంచీ 15 ఏళ్ల వరకు డబ్బులు చెల్లించాలి. ఆ తర్వాత ఆరేళ్లపాటు ఎలాంటి డబ్బులు కట్టనవసరం లేదు. కానీ మీరు పెట్టిన పెట్టుబడిపై వడ్డీ వస్తుంది. బాలిక వయసు 18 పూర్తైన తర్వాత ఉన్నత చదువుల కోసం 50 శాతం విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఈ స్కీమ్‌లో పెట్టుబడులు పెట్టి 21 సంవత్సరాలు పూర్తయిన తర్వాత అసలు+ వడ్డీ మొత్తాన్ని తీసుకోవచ్చు. ఎంత పెట్టుబడి పెడితే ఎంత లభిస్తుంది: ఈ పథకంపై ప్రస్తుతం 8.2 శాతం వడ్డీని ప్రభుత్వం చెల్లిస్తోంది. ఎఫ్‌డీ, ఇతర ప్రభుత్వ స్కీమ్స్‌తో పోలిస్తే ఇందులోనే అత్యధిక వడ్డీ లభిస్తోంది. పథకంలో చేరినప్పటి నుంచే ప్రతి సంవత్సరం గరిష్ఠ పరిమితి ప్రకారం రూ.1.50 లక్షలు చొప్పున 15 ఏళ్ల పాటు ఇన్వెస్ట్ చేస్తే 21 సంవత్సరాలకు రూ.70 లక్షలు అవుతుంది. ఇందులో కట్టేది కేవలం రూ.22.5 లక్షలు మాత్రమే. మిగిలిన రూ.40 లక్షలు వడ్డీ రూపంలోనే లభిస్తుంది.

మీ లక్ష్యానికి అనుగుణంగా

ప్రతి సంవత్సరం రూ.లక్షన్నర చెల్లించలేని వారు వీలును బట్టి పెట్టుబడులు చేసుకుంటూ వెళ్లడం మంచిది. నెల లేదా ఏడాదికోసారి ఈ అమౌంట్‌ను అకౌంట్‌లో జమ చేయాల్సి ఉంటుంది. భవిష్యత్ అవసరాలకు ఎంత నిధి కావాలో అందుకు అనుగుణంగా పెట్టుబడులు పెట్టాలి. ఉదాహరణకు మీ పాప పేరు మీద రూ.10 లక్షల నిధి కూడబెట్టాలనుకుంటే మొదటి నుంచే నెలకు రూ.1800 లేదా ఏడాదికి రూ.20వేల చొప్పున ఇన్వెస్ట్ చేయాలి. ఒకవేళ రూ.25 లక్షలు కావాలనుకుంటే నెలకు రూ.4,500 లేదా ఏడాదికి రూ.52 వేలు జమ చేయాలి.

రూ.50 లక్షలు పొందడం ఎలా

రూ.50 లక్షలు రావాలంటే ప్రస్తుతం ఉన్న 8.2% వడ్డీ రేటు ప్రకారం ప్రతి సంవత్సరం సుమారు రూ.1 లక్షా 10 వేల వరకు చెల్లించాలి. అంటే నెలకు రూ.9,200చొప్పున డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అయితే ఈ స్కీమ్‌లో వడ్డీ రేట్లు అనేవి ప్రతి 3 నెలలకు ఓసారి మారుతుంటాయి. పైన చెప్పిన లెక్కలు మొత్తం ప్రస్తుత వడ్డీ రేటును అనుసరించి లెక్కించినవే. వడ్డీ రేట్లలో మార్పులుంటే లెక్కల్లో మార్పు వస్తుందనే విషయం గమనించాలి.

కావాల్సిన డాక్యుమెంట్స్

అమ్మాయి బర్త్ సర్టిఫికెట్
తల్లిదండ్రులు/సంరక్షకుల గుర్తింపు కార్డు, పాన్ కార్డు
బాలిక, తల్లిదండ్రుల పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు

అకౌంట్ ఎలా ఓపెన్ చేయాలి?

ఈ ఖాతాను సమీపంలోని పోస్టాఫీసు లేదా ప్రభుత్వ/ ప్రైవేటు బ్యాంకుల్లో ఓపెన్ చేయవచ్చు. అప్లికేషన్‌తో పాటు కనీస డిపాజిట్ రూ.250 చెల్లించాలి. ఈ పథకంలో పొదుపు చేయడం ద్వారా ప్రతి సంవత్సరం రూ. లక్షన్నర వరకు పన్ను మినహాయింపు పొందొచ్చు.

మైనింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారానికి ఎఐటియుసి కృషి

యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

ప్రజాపక్షం/పెద్దపల్లి : సింగరేణిలో మైనింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారం కోసం జూన్‌లో యాజమాన్యంతో జరిగే స్ట్రక్చర్ సమావేశాల్లో మైనింగ్ స్టాఫ్ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పరిష్కారానికి ఎఐటియుసి కృషి చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య వెల్లడించారు. శుక్రవారం రాత్రి గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన రామగుండం రీజియన్ మైనింగ్ స్టాఫ్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో 2016–2017 బ్యాచ్‌కు చెందిన మైనింగ్ స్టాఫ్ ప్రమోషన్ల అంశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు, సింగరేణి వ్యాప్తంగా మైనింగ్ స్టాఫ్ జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను సేకరించిన అనంతరం, జూన్‌లో యాజమాన్యంతో జరిగే స్ట్రక్చర్ సమావేశాల్లో అగ్రిమెంట్ చేసుకుంటామని ఆయన తెలిపారు.గత పదేళ్లుగా మైనింగ్ స్టాఫ్‌కు ప్రమోషన్లు రాకపోవడంతో చాలా మంది ఆందోళనలో ఉన్నారని, జూన్ సమావేశాల్లో ప్రమోషన్ల విధానం,క్రమశిక్షణ చర్యల వల్ల ఇంక్రిమెంట్లు, పని భారం వంటి అంశాలపై యాజమాన్యంతో చర్చించి పరిష్కారం చేస్తామని సీతారామయ్య అన్నారు. మైనింగ్ స్టాఫ్ నాయకులు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, వై.వి. రావు, నాయకులు రంగు శ్రీను,గందం సాంబశివరావు, పల్లె క్రాంతి కుమార్, ఎస్. వెంకట్ రెడ్డి,వినయ్,పెర్క మహేందర్, పి. రవితో పాటు రామగుండం రీజియన్‌కు చెందిన మైనింగ్ స్టాఫ్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదు

ప్రజాపక్షం / కుత్బుల్లాపూర్ : మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచి, పెండింగ్ సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతామని తెలంగాణ మున్సిపల్ స్టాఫ్, కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం కుత్బుల్లాపూర్ జోన్ కార్యాలయం ముందు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మున్సిపల్ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఏసురత్నం, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. హై స్కిల్డ్ కార్మికులకు రూ.39వేలు వేతనం చెల్లించాలని కోరారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విలీనం అయిన మున్సిపాలిటీల కార్మికులకు జిహెచ్ఎంసి కార్మికులతో సమాన వేతనాలు, ఒకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2016లో ఇచ్చిన హామీ మేరకు క్యాజువల్ లీవులు, జాతీయ పండుగ సెలవులు అమలు చేయాలని కోరారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య సిబ్బందిని పెంచాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్‌గ్రెసియా, కుటుంబలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో జిల్లా మున్సిపల్ సంఘం గౌరవ అధ్యక్షుడు డి.రాములు, హరినాథ్‌రావు, బాబు, యాదయ్య, దస్తగిరి, ప్రకాష్, కమలమ్మ, నీలమ్మ, హసీనాబేగం తదితరులు పాల్గొన్నారు.

జూన్ 2న డిపెండెంట్ ఉద్యోగం పొందిన

కార్మికులకు నియామక పత్రాలు అందజేయాలి

- కార్మిక సమస్యలు పరిష్కరించకుంటే జూన్ 2వ వారంలో సమ్మెకు పిలుపు
- కారుణ్య నియామకాలలో పాత విధానాన్ని కొనసాగించాలి
- రూ.56 వేల కోట్ల బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి
- 3న అన్ని జిఎం కార్యాలయాల ముందు ధర్నా
- ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

ప్రజాపక్షం/భూపాలపల్లి : జూన్ 2న జరిగే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున మెడికల్ అన్ ఫిట్ పొందిన 400 మంది కార్మికుల పిల్లలకు ఉద్యోగ పత్రాలు అందజేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎఐటియుసి కొమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ఈ నెల 25న కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలతో డిప్యూటీ సిఎంతో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు రకాల డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచడం జరిగిందని, అందులో ముఖ్యంగా జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో గతంలో డిపెండెంట్ ద్వార ఉద్యోగం పొందిన పిల్లలకు నియామక పత్రాలు అందజేయాలని కోరడం జరిగిందన్నారు. లేదంటే జూన్ 3న అన్ని జిఎం కార్యాలయాల ముందు డిపెండెంట్ కార్మికులతో ధర్నా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే జూన్ రెండవ వారంలో సమ్మెకు పిలుపునివ్వడం జరుగుతుందని చెప్పారు.అట్లాగే కారుణ్య నియామకాలను పాత విధానంలో కొనసాగించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. కార్మికుల సొంతింటి పథకం అమలు, మారుపేరు సమస్యను ఉపముఖ్యమంత్రికి వివరించడం జరిగిందని, 1982–83లో కొంతమంది ఉద్యోగులను ఎంప్లాయ్మెంట్ కార్డు మీద మారుపేరలతో ఉద్యోగం పొందడం జరిగిందని ప్రస్తుతం వారి యొక్క మారుపేరు సమస్యను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కోరడం జరిగిందని అయన స్పష్టం చేశారు. పెరుక్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని, సింగరేణికి ప్రభుత్వం చెల్లించవలసిన రూ.56 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. గతంలో గోల్డెన్ స్కీమ్ ద్వారా రిటైర్మెంట్ పొందిన కార్మికులకు వెయ్యి రూపాయలు మాత్రమే పింఛన్ వస్తుందని వారికి ప్రభుత్వం ఆసరా పింఛన్, ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలని యాజమాన్యాన్ని కోరడం జరిగిందన్నారు.
అనేకసార్లు గుర్తింపు సంఘంగా కార్మిక సమస్యలపై ప్రభుత్వం, యాజమాన్యానికి వివరించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం జాప్యం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని లేదంటే దశల వారి ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రాజ్ కుమార్ హెచ్చరించారు. జూన్ 3న జరిగే జిఎం కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి డిపెండెంట్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల ని ఈ సందర్భంగా ఆయన కార్మికులకు పిలుపునిచ్చా రు. ఈ సమావేశంలో ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గురుజేపెల్లి సుధాకర్ రెడ్డి, ఆసిఫ్ పాషా, తోట రామ్ చందర్, రవి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎంజి నరేగా పునరుద్ధరణ కోసం దేశ వ్యాప్త పోరాట కార్యాచరణ

బికెఎంయు జాతీయ సమితి సమావేశాలలో వెంకట్రాములు పిలుపు

ఒంగోలు: దేశ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని కోట్లాది మంది శ్రమజీవులైన వ్యవసాయ కార్మికులకు ఉపాధి కలిగించేందుకు యుపిఎ ప్రభుత్వ హయాంలో వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో విబిజి రామ్ జి తెచ్చి పేదల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని, వెంటనే దాన్ని రద్దుచేసి ఎం జి నరేగాను పునరుద్ధరించాలని దేశ వ్యాప్తంగా పోరాటాలు నిర్వహించేందుకు తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని బికెఎంయు జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలులో మూడు రోజులపాటు జరుగుతున్న ఈ సమావేశాలకు భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ సమితి సమావేశాలకు జాతీయ అధ్యక్షుడు పెరిన్ స్వామి అధ్యక్షత వహించగా శనివారం వెంకట్రాములు ప్రసంగిస్తూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరించి అమలు జరపాలని, సంవత్సరంలో 200 రోజులు పనులు కలిగించి రోజుకు రూ.700లు ఇవ్వాలని, పని ప్రదేశంలో కనీసం మౌలిక సదుపాయాలు కలిగించాలని, భూమి సమస్య, సాంఘిక సమానత్వం తదితర సమస్యల పరిష్కారానికి పోరాడాలన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి బడుగు బలహీన వర్గాలపై, మహిళలపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు వ్యవసా య కార్మికులకు చేసిన వాగ్దానాలను రెండున్నర సంవత్సరాలైనా అమలుకు నోచుకోలేదన్నారు. ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి సంవత్సరానికి రూ.12000 ఇస్తామని, ప్రతి మహిళకు నెలకు రూ.2500, సామాజిక ఫ్లి నెలకు రూ.4000, వికలాంగులకు రూ.6000 పెన్షన్, చేతి వృత్తి దారులకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామన్న వాగ్ధానాలు అమలు జరపాలని, అర్హులైన వారందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి పక్కా గృహాల నిర్మాణం కోసం, కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం తెలంగాణ వ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాలు నిర్వహిస్తున్నదని, వాటన్నింటినీ సాధించే వరకు అంకితభావంతో పోరాటాలు నిర్వహిస్తామని వెంకట్రాములు తెలియజేశారు. ఈ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్ గోరియా, జాతీయ నాయకులు వీ.ఎస్.నిర్మల్ ,జానకి పాశ్వాన్, ఆవుల శేఖర్, తెలంగాణ నుండి జాతీయ సమితి సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, అక్కపెల్లి బాపు, తోటపల్లి శంకర్, సిలువేరు విజయ, దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన సమితి సభ్యులు,ఆహ్వానితులు పాల్గొన్నారు.

కళ్లాల్లోని ధాన్యాన్ని వెంటనే కొనుగోలుచేసి గోదాంలకు తరలించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి

ప్రజాపక్షం/ జనగామ : జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి గోదాంలకు తరలించాలని సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో కావటి యాదగిరి అధ్యక్షతన జిల్లా సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ నేటికి ధాన్యం కొనుగోళ్లు పూర్తి కాలేదని, పెద్ద ఎత్తున కల్లాల్లో ధాన్యం నిల్వలు ఉన్నాయన్నారు. పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి గోదాంలకు తరలించి రైతులకు ఊరట కల్పించాలని, వారు దుక్కులు దున్ని వానా కాలం పంటకు సిద్ధం అయ్యే వెసులుబాటు కల్పించాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం మూలంగానే భారీగా ధాన్యం నిల్వలు పేరుకుపోయాయని, ప్రభుత్వం ఐకెపి, పిఏసిఎస్ ద్వారా కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. గోనెసంచులు అందించే విషయంలో, తూకం వేసే విషయంలో సరుకు తరలించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. సకాలంలో గోనె సంచులు అందించి కొనుగోలు చేస్తే సమస్య ఉండేది కాదన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్న పంటకు ఇప్పటికి డబ్బులు ఇవ్వడం లేదన్నారు. జనగామ కలెక్టర్ వెంటనే స్పందించి, అధికారులతో సమీక్షించి కళ్లాల్లో ఉన్న సరుకు పూర్తి స్థాయిలో ఖాళీ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, రైతులు తమ వ్యవసాయ పనుల్లో నిమగ్నం అయ్యే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అన్ని విషయాలు సమీక్షించి వెంటనే రైతు బరోసా డబ్బులు విడుదల చేసి వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శులు ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, జిల్లా నాయకులు చొప్పరి సోమయ్య, జువారి రమేష్, రావుల సదానందం, మోటే శ్రీశైలం, చామకూర యాకుబ్, తోట రమేష్, ఎండి యూనస్, పండగ నిర్మల, విజయ, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి : ఎఐఎస్ఎఫ్

ప్రజాపక్షం/మోత్కూర్ : మోత్కూరు మండలంలో పలు గ్రామాల్లో హెచ్చరిక బోర్డులను వేయించాలని ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావుకి వినతి పత్రం అందజేశారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావుకి అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిల్ పక్షాన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ మాట్లాడుతూ వలిగొండ నుండి తిరుమలగిరి ప్రధాన హైవే రోడ్డులో మోత్కూరు మండలానికి సంబంధించిన పలు గ్రామాలు అంటే పాలడుగు, దత్తప్పగూడెం, అనాజిపురం, పాటిమట్ల మెయిన్ రోడ్‌లో ట్రాన్స్పోర్ట్ మరియు గూడ్స్ లారీలు మరియు హెవీ వెహికల్స్ రావడం వలన గ్రామాల్లో ఉన్నటువంటి వ్యక్తులు రోడ్డు క్రాస్ చేసే క్రమంలో హైవే రోడ్డు కావడం వలన వచ్చేటువంటి వెహికల్స్ స్పీడ్‌లో రావడం జరుగుతుంది. అటువంటి గ్రామంలో ప్రజలు మరియు గ్రామస్తులు యాక్సిడెంట్లకు గురవుతూ ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. కావున పాలడుగు, దత్తప్పగూడెం, అనాజిపురం, పాటిమట్ల గ్రామాల్లో హెచ్చరిక బోర్డులు నాటి ప్రజలను అప్రమత్తం చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నామని అదేవిధంగా మోత్కూర్ నుండి రాయగిరి రోడ్లో రాజన్న గూడెం గ్రామంలో రోడ్డు రిపేర్ ఉన్నందున వచ్చేటువంటి వెహికల్స్ బైక్ పై నుండి కింద పడడం జరుగుతుంది. కావున ఇట్టి విషయాలపై అతి తొందర్లో స్పందించి సంబంధిత అధికారులకు పంపి ప్రజలకు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జిట్టా గౌతమ్, కర్ణాకర్, రమేష్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం నిల్వకు బయో డీజిల్ గోదాం

అదనపు కలెక్టర్ వెంకారెడ్డి ఆదేశాలు

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : రైతులు విక్రయించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ ఉంచేందుకు ఏర్పాటుచేసిన బయో డీజిల్ గోదామును అదనపు కలెక్టర్ వెంకారెడ్డి పరిశీలించారు. ధాన్యం నిల్వ సామర్థ్యం, గోదాంలో ఉన్న మౌలిక సదుపాయాలు, భద్రత చర్యలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాంలో నిల్వ చేస్తున్న ధాన్యం తేమకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి గోదాములకు తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ప్రతి గింజను సక్రమంగా నిలువ చేసి నాణ్యతను కాపాడాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గోదాంలో అవసరమైన సౌకర్యాలు కల్పనతో పాటు భద్రత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. ధాన్యం నిల్వలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహసిల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ జుబేరుద్దీన్, జిపిఓ వెంకన్న, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

జూన్ 3న నకిరేకల్‌లో టియుడబ్ల్యుజె మహాసభ

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్(టియుడబ్ల్యుజె) ఐజేయు అనుబంధ సంఘం జూన్ 3న నకిరేకల్‌లో నిర్వహించే నల్లగొండ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమెల నాగయ్యలు అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్ఎస్పీ అతిథిగృహంలో సంఘం సమావేశం నిర్వహించగా వారు మాట్లాడుతూ జిల్లా మహాసభకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, టియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.ప్రభాకర్‌లు హాజరు కానున్నట్లు తెలిపారు. మహాసభకు జిల్లాలోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలోని ప్రతి జర్నలిస్టు హక్కుల కోసం టియుడబ్ల్యుజె కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టులకు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు అందిస్తామని ఇందుకోసం టియుడబ్ల్యుజె యూనియన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. జిల్లా మాజీ కార్యదర్శి ఎండి.అస్లాం, సీనియర్ నాయకులు పుప్పాల యాదగిరి, రంగా శ్రీనివాస్, నాగాచారి, బాలాజీ రావు, శ్రీనివాస్, నాగచారి, వెంకన్న, రమేష్, సునీల్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

దూళిపాళ ధనుంజయనాయుడు

ప్రజాపక్షం/నేరేడుచర్ల: కేంద్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. శనివారం మండల పరిధిలోని బోడల్‌దిన్నె గ్రామంలో కేంద్ర ప్రభుత్వం వరికి మద్దతు ధర కేవలం 72 రూపాయలు మాత్రమే పెంచడాన్ని నిరసిస్తూ వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో జీవో కాపీలను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2026/27 వరి పంటలకు కనీస మద్దతు ధరలను నామమాత్రంగా పెంచి, రైతులకు అవసరమైన అడుగు మందుల రేట్లు, బస్తా ఒక్కింటికి వేయి రూపాయలు పెంచి రైతులను మోసం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల ఎకరాలలో వరి పండకుండా చేసేందుకు కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఎరువులు, పరుగు మందులు, పెట్రోల్, డీజిల్, విద్యుత్, నీరు వరిసాగు పెట్టుబడి ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో తక్షణమే క్వింటా వరి ధాన్యానికి 3500 మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కత్తి శ్రీనివాసరెడ్డి, చిలకరాజు శ్రీను, కొమ్రరాజు వెంకట్, పరికె భరత్‌కుమార్‌రెడ్డి, రాజసింహరెడ్డి, దుర్గం, కళింగం, రాములు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జూన్ 2 కల్లా కళ్ళాల్లో ధాన్యం ఖాళీ

ధాన్యం కొనుగోలు పనుల్లో మరింత వేగం పెంచాలి

సైకిల్ యాత్రలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధికారుకుల హెచ్చరిక

ప్రజాపక్షం/తుర్కపల్లి : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం నుండి తుర్కపల్లి మండల కేంద్రం వరకు సైకిల్ యాత్ర చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా సైకిల్ యాత్ర చేపట్టి తుర్కపల్లి మండలంలో ధాన్యం కేంద్రాలను సందర్శించి, జూన్ రెండు వరకు పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను హెచ్చరించారు.జూన్ రెండు తర్వాత ఏ ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు ఉన్న సంబంధిత అధికారులపై వేటు తప్పదని, వెంటనే కొనుగోలు పనులు స్పీడప్ చేయాలని సూచించారు. సైకిల్ యాత్ర చేపట్టిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలపై పెరుగుతున్న ఇంధన భారం తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ సైకిల్ యాత్ర చేపడుతున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండలం పరిధిలోని మల్లాపూర్, దత్తాయిపల్లి, వెంకటాపురం గ్రామాల మీదుగా తుర్కపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సందర్శించారు. విషయాన్ని పరిశీలించారు. కేంద్రాల్లో వెంటనే లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని గోదాములకు తరలించే చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే హమాలీ కార్మికులను ఇతర ప్రాంతాల నుండి తుర్కపల్లి మండలానికి తరలించి ధాన్యం లోడింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. వెంకటాపురం గ్రామంలో మిషన్ భగీరథ ప్రధాన పైప్లైన్కు నాలుగు నుండి ఐదు చోట్ల లీకేజీలు ఉన్న విషయాన్ని గుర్తించారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కతో ఫోన్లో మాట్లాడి సమస్య తీవ్రతను వివరించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా, వృధా అవుతున్న నీటిని అరికట్టేందుకు, వెంటనే మరమ్మతుల పనులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి సీతక్క తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా పర్యటన సందర్భంగా ప్రజలు తమ గ్రామాలలో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

వరి కొయ్యలను కాల్చొద్దు

పర్యావరణాన్ని పాడు చేయకండి

జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్ : రైతులు వరి పంట కోసిన తర్వాత పొలంపై ఉన్న వరి కొయ్యలను కాల్చడం వల్ల అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయని, అందువల్ల ఎవరు వరి కొయ్యలను తగలబెట్టవద్దని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన సూర్యాపేట మండలం కాసారబాద్ గ్రామంలో వరి కొయ్యలను తగలబెట్టవద్దని రైతులకు అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పి కె.నర్సింహాతో కలిసి పాల్గొన్నారు. వరి కొయ్యలు తగలబెడితే భూమి సారవంతం కోల్పోతుందని, అనంతరం దుక్కి దున్నినప్పటికీ గుల్లగా మారదని, దీనివల్ల పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. సాంద్రత పెంచుకునేందుకు అధిక ఎరువులు వాడాల్సి వస్తుందని ఆ భారం కూడా రైతుల పైన పడుతుందని తెలిపారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యంతో పాటు, రహదారులపై వెళ్లే వాహనదారులకు కూడా ఇబ్బందులు ఏర్పడతాయని, వరి కొయ్యల వల్ల పక్కన ఉన్న చెట్లు, ఇతర విలువైన వస్తువులు, పరికరాలు తగలబడే అవకాశం ఉందని, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని రైతులు ఎట్టి పరిస్థితుల్లో వరి కొయ్యలను తగలబెట్ట వద్దన్నారు. రైతులు వరి కొయ్యలను తగలబెట్టకుండా ఉండేందుకు గానూ వ్యవసాయశాఖ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పి కె.నర్సింహా మాట్లాడుతూ వరి కొయ్యలను పొలంపైన తగలబెట్టడం వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతినడమేకాకుండా, భూములు సారవంతం కోల్పోతాయని, అందువల్ల ఎవరు తగలబెట్టవద్దని చెప్పారు. ఎవరైనా ఇలా వరి కొయ్యలు తగలబెట్టడం వల్ల ప్రమాదాలు సంభవిస్తే అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, డిఎస్‌పి ప్రసన్నకుమార్, తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ బాలకృష్ణ, ఎడిఎ జ్ఞానేశ్వరి, ఎఒ కృష్ణ, సందిప్ పాల్గొన్నారు.

సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తాం : కలెక్టర్

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: జిల్లాలో వయోవృద్ధులు,దివ్యాంగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రతి నెలా చివరి శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ వారి నుంచి సమస్యల పరిష్కారానికి సమర్పించిన దరఖాస్తులను స్వీకరించారు.ఈ ప్రత్యేక ప్రజావాణికి 64 మంది వయోవృద్ధులు, దివ్యాంగులు హాజరై దరఖాస్తులు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఒక్కో ఫిర్యాదుదారు సమర్పించిన దరఖాస్తులను చదివి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ వారి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేశారు.పెన్షన్లు, సదరం సర్టిఫికెట్లు, పిల్లలు తల్లిదండ్రులను చూడని కేసులు, భూములు తదితర సమస్యలపై దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్,జిల్లా ఉపాధి కల్పన అధికారి పద్మ,మునుగోడు సీడీపీవో లావణ్య తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలు సామాజిక బాధ్యతతో సహకారం అందించాలి

పరిశ్రమలు సామాజిక బాధ్యతగా ప్రజల సంక్షేమానికి తమవంతు సహకారం అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు.శనివారం వియాష్ సైంటిఫిక్ లిమిటెడ్ ఫార్మా కంపెనీ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతకార్యక్రమంలో భాగంగా జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో నీటి శుద్ధి ప్లాంట్ల ఏర్పాటు కోసం రూ.30 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించింది.ఈ సందర్భంగా వియాష్ సైంటిఫిక్ లిమిటెడ్ తరపున హెచ్‌ఆర్ హెడ్ మోహన్, ప్లాంట్ హెడ్ కొడాలి అచ్యుత, భాస్కర్ రావు, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి,జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సతీష్ కలిసి, ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు సంబంధించిన సిఎస్ఆర్ చెక్కును జిల్లా కలెక్టర్‌కు అధికారికంగా అందజేశారు.

మూడవ డిస్కం ఏర్పాటు రైతు మెడకు ఉరితాడు

మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల

ప్రజాపక్షం/సూర్యాపేట: తెలంగాణ రైతాంగం పాలిట ఉరితాడుగా మారనున్న మూడవ డిస్కం ఏర్పాటును బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఈ విషయంలో రైతుల పక్షాన బిఆర్ఎస్ ముందుండి పోరాడుతుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్టంలో కెసిఆర్ చేసిన రైతు అనుకూల కార్యక్రమాలు రైతు బంధు, ఉచిత విద్యుత్, ధాన్యానికి ధర ఇవ్వకుండా నిర్వీర్యం చేస్తుందన్నారు. మూడవ డిస్కం తీసుకొస్తామని ఎలక్ట్రిసిటి రెగ్యులేటరి కమిషన్ ముందు రైతుల మోటార్లకు మీటర్లు పెట్టక తప్పదనడం రైతులను నిలువున మోసం చేసే ప్రయత్నమే అన్నారు. రైతుల కరెంట్ ఎంత వాడుతున్నారో తెలియడం లేదని, రైతుల మోటార్లకు మీటర్లు పెట్టడం తప్పదని, మూడవ డిస్కం పెడతామనడం సిగ్గుచేటు అన్నారు. పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కెసిఆర్ 24 గంటల రైతుకు ఉచిత కరెంట్ అందజేశారని, రైతుల మోటార్లు మీటర్లు పెడితే నాటి బిజెపి ప్రభుత్వం 30వేల కోట్ల సబ్సిడీ ఇస్తామన్న లొంగలేదన్నారు. నిన్న జరిగిన ఎలక్ట్రిసిటి రెగ్యులేటరి కమిషన్ సమావేశంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదని మూడు గంటలు ఉంటే చాలని మాట్లాడటం రైతులను ఆగ్రహానికి గురి చేస్తుందన్నారు. ఇప్పటికే ఉన్న రెండు డిస్కంలకు 54వేల కోట్లరుణం ఉందని అవే కష్ట కష్టంగా నడుస్తున్నాయని అది చాలదు అన్నట్లు కొత్త డిస్కం ఏర్పాటుతో ఉచిత విద్యుత్‌ను రద్దు చేసే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయానికి వస్తే 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉండగా 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి వారంలో కొనుగోలు కేంద్రాలను మూసివేస్తామని అంటున్నారని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు,మాజీ జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాసగౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఉప్పుల ఆనంద్ పాల్గొన్నారు.

గరిడేపల్లిలో ప్రభుత్వ ఉద్యోగులు డిష్యూం... డిష్యూం!

సీనియర్ అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శి మధ్య వివాదం

సీనియర్ అసిస్టెంట్‌ను వెల్లనివ్వకుండా అడ్డుకున్న కార్యదర్శి

కార్యదర్శిపై చేయిచేసుకున్న సీనియర్ అసిస్టెంట్

ప్రజాపక్షం/గరిడేపల్లి: మండల కేంద్రమైన గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఇద్దరు ఉద్యోగస్తుల మధ్య వివాదం చోటు చేసుకుంది. మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఉద్యోగిని తన పని చేయకుండా వెళ్లవద్దు అంటూ కారును మండలంలోని గిరిజనతండాలో పనిచేస్తున్న కార్యదర్శి అడ్డుకోవడంతో సదరు కార్యదర్శిని సీనియర్ అసిస్టెంట్ చేయి చేసుకున్నాడు. దీంతో ఇద్దరి మధ్య గొడవ తీవ్రంగా జరిగింది. అక్కడ ఉన్న సహ ఉద్యోగులు కొంతమంది గొడవను అడ్డుకున్నారు. ఇదంత మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అందరూ చూస్తుండగానే జరిగింది. మండలంలోని ఒక గిరిజన తండాలో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శి తన సర్వీస్ బుక్‌లో మండలంలో తాళ్లమల్కాపురం గ్రామ పంచాయతీకి సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆర్డర్‌ను, ఎంపిడివో ఇచ్చిన జాయినింగ్ అర్డర్‌ను లక్షతండా జాయినింగ్ అర్డర్‌ను ఎంట్రీ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గత మూడు సంవత్సరాల నుంచి నా సర్వీస్ బుక్‌లో ఎంట్రి చేయకుండా వేధింపులకు గురి చేస్తున్నారని పంచాయతీ కార్యదర్శి ఆరోపించారు. సర్వీస్ బుక్‌లో నమోదు చేసేందుకు లంచం అడిగాడని, ఆ డబ్బులు కూడా ఇస్తానని ఒప్పందం చేసుకున్నానని అయినా నా సర్వీస్ బుక్‌లో వివరాలు నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం సీనియర్ అసిస్టెంట్‌గా గరిడేపల్లి నుంచి జిల్లా పరిషత్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. దీంతో నా సర్వీస్ బుక్ లో వివరాలు నమోదు చేసి వెళ్లాలని సీనియర్ అసిస్టెంట్ వెళ్తున్న కారును మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కార్యదర్శి అడ్డుకున్నాడు. సర్వీస్ బుక్‌లో వివరాలను నమోదు చేయకుండా ఉంటే భవిష్యత్‌లో ప్రమోషన్లు సీనియారిటి రాదని కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు.

గిన్నిస్ వరల్డ్ రికార్డు పోటీల్లో ప్రతిభ చాటిన తల్లీ కూతురు



ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: 22దేశాల నుండి 2వేల మంది కీబోర్డు కళాకారుల ఆధ్వర్యంలో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనలో జిల్లా కేంద్రానికి చెందిన తల్లి కూతుర్లు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో గల విక్టరీ ఆడిటోరియంలో గిన్నిస్ అచీవర్స్ మీట్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డులో పోటీలు ప్రతిభ కనబర్చిన పట్టణానికి చెందిన ఆదిముల్ల సంధ్య ఆమె చిన్న కూతురు జెస్సికాకు ఆ సంస్థ వ్యవస్థాపకులు ఆగస్టిన్ దండండి చేతుల మీదుగా ప్రశాంస పత్రాలు, సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా జెస్సికా, సంధ్యలను పట్టణ ప్రముఖులు, ప్రతి ఒక్కరూ అభినందనలు తెలిపారు.

వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలి : ఎమ్మెల్సీ

ప్రజాపక్షం/మునుగోడు : మండలంలోని కోతులారం గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలి వీరమల్ల సాలమ్మ ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడిన ఘటన అత్యంత బాధాకరమని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు.ప్రస్తుతం హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న సాలమ్మను శనివారం ఆయన పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా వైద్యులతో మాట్లాడిన ఎమ్మెల్సీ బాధితురాలికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని సూచించారు.ప్రమాదంలో గాయపడిన సాలమ్మ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో చికిత్సకు అయ్యే మొత్తం ఖర్చును ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో పని చేసే కార్మికుల భద్రత విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పని సమయంలో ప్రమాదాలకు గురైన కార్మికులకు తక్షణ వైద్య సహాయం,నష్టపరిహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు.

పెట్రో ధరల పెంపును ఉపసంహరించుకోవాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి డిమాండ్

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :కేంద్ర ప్రభుత్వం రోజు రోజుకు పెంచుతున్న పెట్రోల్,డీజిల్ ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి డిమాండ్ చేశారు. సిపిఐ నల్లగొండ పట్టణ సమావేశం జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించగా, సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరల వల్ల సామాన్య ప్రజలపై మోయలేని భారం పడుతోందన్నారు. అదేవిధంగా నల్లగొండ పట్టణంలో జీవనోపాధి కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చి నివసిస్తున్న అర్హులైన నిరుపేదలు ఇళ్ల స్థలాల కోసం గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి వినతిపత్రాలు, ధర్నాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద గృహాలు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే,జూన్ 2 నుంచి ప్రభుత్వం అందిస్తామన్న ఆసరా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి,సహాయ కార్యదర్శి విశ్వనాథుల లెనిన్,సీనియర్ నాయకులు ముండ్ల ముత్యాలు, ఎం.నందం, బాసాని వెంకటయ్య, విరయ్య ఎల్లయ్య, కౌసల్య, జె.విజయ,చిత్రం రజిత,సైదమ్మపాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్రం విఫలం

మునుగోడులో వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన

ప్రజాపక్షం/మునుగోడు: కేంద్ర ప్రభుత్వం రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందని సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజ రామచంద్రం,సిపిఎం రైతు సంఘం నాయకుడు బండ శ్రీశైలం అన్నారు.శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం) పిలుపు మేరకు దేశవ్యాప్త నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జీవో కాపీలను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించకుండా తప్పుడు జీవోను తీసుకువచ్చారని విమర్శించారు. పార్లమెంటులో రైతులు పండించిన పంటకు మద్దతు ధరలపై చట్టం చేయాలని,స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి,చలిమెడ సర్పంచ్ బండమీది యాదయ్య,సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేశం, దుబ్బ వెంకన్న,బండారు శంకర్,కురుమర్తి ముత్తయ్య,యాట యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నామ బ్రదర్స్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్

ప్రజాపక్షం/నల్లగొండటౌన్: మిర్యాలగూడకు చెందిన నామ జాషువ, వసంత కుమారులు నామ క్లేమెంట్, నామ క్లేమ్మి గిన్నిస్ వరల్ రికార్డులో చోటు సంపాదించారు. శుక్రవారం గచ్చిబౌలి, హైదరాబాద్ లో విక్టరీ ఆడిటోరియం ప్రాంగణం లో గిన్నిస్ 'అచీవర్స్ మీట్' నిర్వహించారు. ఈ సందర్భంగా హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టిన్ దండింగి నామ క్లేమెంట్, నామ క్లేమ్మి లకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఏడాది ఫిబ్రవరి 2న గిన్నిస్ వరల్ రికార్డ్స్ ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో 22 దేశాల నుండి 2,000 మంది విద్యార్థులు గంటపాటు కీబోర్డ్ ఆగకుండా వాయించారు. ఇందులో 777 మంది విద్యార్థులు ప్రతిభ చూపారు. ఇందులో క్లేమెంట్, నామ క్లేమ్మి ఉండడం పట్ల తల్లిదండ్రులు, బంధుమిత్రులు సంతోషం వ్యక్తం చేశారు.

భూవివాదంలో తాగునీటి పైప్‌లైన్ ధ్వంసం

ప్రజాపక్షం/వేలేరు : వేలేరు మండలంలోని గుండ్లసాగర్ గ్రామంలో శుక్రవారం గ్రామానికి చెందిన ఓవ్యక్తి భూవివాదం కారణంగా తాగునీటి పైప్‌లైన్ ధ్వంసం చేశారని గ్రామస్తులు తెలుపగా స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు మేరకు పోలీస్‌లు వెళ్లి సంఘటనా స్థలాన్ని పరిశీలించి స్థానికుల వివరాల మేరకు కేసు నమోదు చేయడం జరుగుతోందని పోలీసులు తెలుపగా గ్రామసర్పంచ్ టేగామసర్పంచ్ మానసశివ వివరాల ప్రకారం గ్రామంలో భూవివాద కారణంగా గ్రామానికి చెందిన ఓవ్యక్తి గ్రామపంచాయితీ అనుమతులు లేకుండా పైప్‌లైన్ ధ్వంసం చేశారని ప్రజల సౌకర్యార్థం తాగు నీటిని పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు.

వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠా అరెస్టు..

ప్రజాపక్షం/ వరంగల్ : వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు గీసుగొండ సిఐ విశ్వేశ్వర్ తెలిపారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో దొంగల అరెస్టును చూపించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ గురువారం నర్సంపేట వరంగల్ ప్రధాన రహదారి గీసుగొండ మండలం కోనాయమాకుల ఎస్సారెస్పీ కెనాల్ కాలువ వద్ద ఎస్ఐఅనిల్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న వీరిని అదుపులోకి తీసుకున్నారని, విచారించగా వారి వద్ద నుండి రూ. 35వేల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రాంపూర్, ఎలుకుర్తి, శాయంపేట, గొర్రెకుంట ప్రాంతాలలో వ్యవసాయ మోటార్లు, ఇనుప సామాగ్రి, బైక్‌చోరీ చేసినట్లు నింధితులు ఒప్పుకున్నట్లు సిఐతెలిపారు. నింధితులు కరీంనగర్‌లోనివడ్డెరకాలనీకి చెందిన సూర రవి గతంలో ఇతనిపై 24 దొంగతనాలకు సంబంధించిన కేసులు, మహబూబాబాద్‌లోని సుక్కమ్మ బజార్‌కు చెందిన ఎండి ఇమ్రాన్‌పై 9కేసులు ఉన్నాయని తెలిపారు. వీరి వద్ద నుండి ఒక ద్విచక్రవాహనం, 2వ్యవసాయ మోటార్లు, రూ. 9వేల నగదు, 8ఐరన్ పైపులు, బకెట్లు, రాడ్లు, బిందెలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసిన సిబ్బందిని సిఐ అభినందించారు.

ములుగు జిల్లాలో స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై రాజీ లేదు

ప్రజాపక్షం/ములుగు: పాఠశాల విద్యాశాఖ కఠిన పర్యవేక్షణలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల బస్సుల ఫిట్‌నెస్‌పై విద్యాశాఖ కఠినంగా పర్యవేక్షణ చేపట్టనుంది. విద్యార్థుల భద్రతను అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుంటు, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేకుండా బస్సులు నడపడం పూర్తిగా నిషేధమని జిల్లా విద్యాశాఖ అధికారి అల్లం సిద్దార్థ రెడ్డి తెలిపారు. పాఠశాల బస్సులు రోడ్లపై నడవాలంటే, వాటికి మోటార్ వెహికిల్ డిపార్ట్‌మెంట్ నుండి సరైన ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఉండాలని, డ్రైవర్లు చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కలిగి ఉండాలని, బస్సుల్లో ఫైర్ ఎక్స్టింగిషర్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఎమర్జెన్సీ ఎగ్జిట్, స్టాప్ బోర్డు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. విద్యార్థుల ప్రాణ భద్రతను నిర్లక్ష్యం చేసే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి పాఠశాల బస్సు ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, డ్రైవర్ రికార్డులు సమర్పించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థుల భద్రత విషయంలో రాజీ లేదని, ప్రతి బస్సు సురక్షితంగా ఉండేలా పాఠశాలలు బాధ్యత వహించాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ప్రయాణించే బస్సుల స్థితి గురించి తెలుసుకోవాలన్నారు.

ప్రేమ విఫలం.. యువతి ఆత్మహత్యా యత్నం

ప్రజాపక్షం/నర్సింహులపేట: మండలంలోని ఓ తండాకు చెందిన యువతి తాను ప్రేమించిన యువకుడు మోసం చేశాడని ఆత్మహత్య యత్నానికి పాల్పడింది.యువతి కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం..మండలంలోని మూడు తండాకు చెందిన యువతి అదే తండాకు చెందిన యువకుడిని ప్రేమించింది.కొంత కాలం యువకుడు యువతితో భాగానే ఉన్నాడు.యువతి తనను పెళ్లి చేసుకోవాలని చెప్పండంతో అప్పటి నుండి యువకుడు యువతిని దూరం పెట్టాసాగాడు.పలుమార్లు పెళ్లి గురించి ప్రస్తావించగా భారీగా కట్నా కానుకలు కావాలని లేకపోతే పెళ్లి చేసుకోనని తేల్చిచెప్పాడు.దీంతో తనకు నాయ్యం చేయాలని పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించగా కట్నం ఇచ్చి వివాహం చేసుకోవాలని ఎస్ఐచెప్పారని భాదిత కుటుంబ సభ్యులు ఆరోపించారు.తనకు న్యాయం జరగదని భావించిన యువతి ఇంట్లో ఉన్న చీమల మందు తాగాడంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.దీనిపై స్థానిక ఎస్ఐ వెంకన్నను వివరణ కోరగా గత ఐదు రోజుల క్రితం పోలీసు స్టేషన్‌కు యువతి వచ్చిందని తనను ప్రేమించిన యువకుడు మోసం చేశాడని చెప్పడంతో పిటిషన్ ఇవ్వాలని చెప్పగా ఇవ్వకుండా వెళ్లిపోయారని , కట్న కానుకల గురించి తాను మాట్లాడలేదని ఎస్ఐ చెప్పారు.

ప్రాణాపాయ స్థితి నుంచి రోగిని కాపాడిన మెడికవర్ వైద్యులు



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : పాత క్షయవ్యాధి (ట్యూబర్‌కులోసిస్), క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సిఒపిడి), గతంలో స్ట్రోక్ (సివిఎ) చరిత్ర ఉన్న ఓ వృద్ధ రోగి తీవ్ర ప్రాణాపాయ పరిస్థితిలో మెడికవర్ హాస్పిటల్, వరంగల్‌ను ఆశ్రయించారు. రోగికి ఒక్కసారిగా సుమారు 200 మిల్లీలీటర్ల తాజా రక్తంతో కూడిన తీవ్రమైన దగ్గు (మాసివ్ హీమోప్టెసిస్) రావడం తో పరిస్థితి విషమంగా మారింది.రోగిని వెంటనే స్థిరపరిచి ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసియు)కు తరలించి చికిత్స ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కాంట్రాస్ట్ సీటీ స్కాన్‌లో పాత క్షయవ్యాధి కారణంగా ఊపిరితిత్తుల్లో ఏర్పడిన మార్పులతో పాటు రైట్ ఇంటర్‌కోస్టోబ్రోంకియల్ ట్రంక్, రైట్ ఇంటర్నల్ మ్యామరీ ఆర్టరీ, రెండు దిగువ ఊపిరితిత్తుల బ్రోంకియల్ ఆర్టరీలు అసాధారణంగా విస్తరించి, వంకరలుగా మారినట్లు వైద్యులు గుర్తించారు.ఇంటర్వెన్షనల్ రేడియాలజీ, ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ విభాగాల నిపుణులు కలిసి రోగికి బ్రోంకియల్ ఆర్టరీ ఎంబోలైజేషన్ అనే అత్యాధునిక చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రక్రియలో రక్తస్రావానికి కారణమైన అసాధారణ రక్తనాళాలను ప్రత్యేక పద్ధతిలో మూసివేయడంతో రక్తస్రావం పూర్తిగా నియంత్రణలోకి వచ్చింది.తదుపరి నిర్వహించిన దయాగ్నస్టిక్ బ్రోంకోస్కోపీ పరీక్షలో ఇతర సమస్యలు ఏవీ కనిపించకపోవడంతో, పాత క్షయవ్యాధి వల్ల ఏర్పడిన బ్రోంకియెక్టాటిక్ మార్పులు, అసాధారణ రక్తనాళాలే రక్తస్రావానికి కారణమని నిర్ధారించారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యంగా కోలుకుంటూ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు.ఈ క్లిష్టమైన కేసును మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లోని ఇంటరెవ్వెన్షనల్ పల్మనాలజీ విభాగానికి చెందిన డాక్టర్ అభిజాన్ ఎస్ ఇంటర్వెనషనల్ రేడియాలజీ బృందం విజయవంతంగా నిర్వహించారు.

ఓటర్ల జాబితాలతో బిజెపి ప్రమాదకర రాజకీయాలు

ఓటర్ల జాబితానే ఎన్నికల్లో విజయానికి తొలి అడుగు*బిజెపి కుట్రలను క్షేత్ర స్థాయిలో తిప్పికొట్టాలి
వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య

ప్రజాపక్షం/హనుమకొండ : ఇతర రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులుగా పనిచేసిన నాయకులే తమ సొంత నియోజకవర్గాల్లో గెలవలేని ప్రమాదకర పరిస్థితులను బిజెపి తీసుకొచ్చిందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆరోపించారు. ఓటర్ల జాబితాల నిర్వహణలో నిర్లక్ష్యం, ఓటు చోరీ వంటి అంశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని, ప్రతి ఓటును కాపాడుకునే బాధ్యత బూత్ స్థాయి నాయకులపై ఉందని ఎంపి పేర్కొన్నారు.పరకాల ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన సదస్సుకు శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,మహ్మద్ అయూబ్‌తో కలిసి వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటర్ల జాబితా నిర్వహణ, బూత్ స్థాయి బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రతి బూత్ ఏజెంట్ పార్టీకి సైనికుడిలా పనిచేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు, ఓటర్ల వివరాలు, ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజలు తరచూ నివాస ప్రాంతాలు మార్చడం, అద్దె ఇళ్లలో నివసించడం, ఉద్యోగాల కారణంగా చిరునామాలు మారడం వల్ల ఓటర్ల జాబితాలో ఖచ్చితత్వం నిలుపుకోవడం సవాల్‌గా మారుతోందని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ అత్యంత కీలకమని పేర్కొన్నారు.గతంలో 2002లో నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రక్రియ మళ్లీ 2026లో చేపడుతున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, బూత్ ఏజెంట్లు దీన్ని అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబాన్ని మ్యాపింగ్ చేయడం, కొత్త ఓటర్ల గుర్తింపు, మారిన ఓటర్ల వివరాల సవరణ, అనుమానాస్పద నమోదుల పరిశీలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల జాబితాల్లో జరుగుతున్న మార్పులను గమనించాలని, తెలంగాణలో ఇలాంటి పరిస్థితులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఓటు చోరీ అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాడుతున్నారని పేర్కొన్నారు. “మన ఓటును మనమే కాపాడుకోవాలి. ప్రతి బిఎల్ఏ ఒక సైనికుడిలా పనిచేయాలి” అని పిలుపునిచ్చారు.బూత్ లెవల్ ఏజెంట్లు, బిఎల్ఓలతో కలిసి వచ్చే మూడు నెలలు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని, ఓటర్ల జాబితానే ఎన్నికల్లో గెలుపుకు తొలి అడుగు అని అన్నారు. ఇప్పటికే డివిజన్‌ల వారీగా ఇన్‌చార్జిలను నియమించామని, రేపటి నుంచి బూత్ స్థాయి కన్వీనర్లు, ఏజెంట్లు, ముఖ్య నాయకులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు.అనంతరం వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య రూపొందించిన “బూత్ లెవల్ ఏజెంట్స్ సంక్షిప్త సమాచారం హ్యాండ్‌బుక్”ను ఆవిష్కరించి బీఎల్ఏలు, డివిజన్ ఇన్‌చార్జ్‌లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన నారి.. నవసమాజానికి బాటసారి

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ప్రజాపక్షం/నల్లబెల్లి : ఆర్థిక సాధికారత ,సమగ్ర ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తు క్షేత్రస్థాయిలో స్వయం సహాయక సంఘాలు ,అంగన్‌వాడి కేంద్రాలు విప్లవాత్మక మార్పులు తెస్తున్నాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు . శనివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని ముచ్చింపుల ,రేలకుంట ,కొండాపూర్ గ్రామాల్లో మహిళ భవనాలు ,బోల్లోనిపల్లి ,బుచ్చిరెడ్డిపల్లి ,ఓల్లెనర్స య్యపల్లి గ్రామాల్లో అంగన్‌వాడి కేంద్రాలకు భవనాల నిర్మాణ పనుల కోసం శంకుస్థాపనలు చేశారు . ఈ సందర్భంగా నర్సంపేటఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఒక దేశ ప్రగతి ఆదేశ మహిళల అభివృద్ధిపైనే ఆధారపడి ఉంటుందని చెప్పారు . మహిళలకు ఆర్థిక స్వేచ్ఛకు చేయూత వ్యాపార వేత్తలుగా మహిళలను గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు . స్వయం సహాయక సంఘాలకు భ్యాంకు లింకేజీ రుణాలను తక్కువ వడ్డీకే అందించి వ్యాపార వేత్తలుగా తయారు చేస్తుందని తెలిపారు . ఈ సందర్భంగా 60 లక్షల నిధులతో మహిళ ,అంగన్‌వాడి భవనాల నిర్మాణాల పనుల కోసం పనులు ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్‌సింగ్ ,జిల్లా కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి , గ్రామాల సర్పంచ్‌లు ఇస్తారి శేఖర్‌గౌడ్ ,రేలకుంట సర్పంచ్ వాంకుడోతు హేమలతశ్రీధర్ ,కొండాపూర్ సర్పంచ్ అబ్బరబోయిన లలితసురేష్ ,అర్షనపల్లి సర్పంచు సిద్ధసంతోష్ ,బుచ్చిరెడ్డిపల్లి సర్పంచ్ భూక్య భద్రమ్మభవ్‌సింగ్ ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోతు రమేష్ ,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ ,బత్తిని మల్లయ్య ,వైనాల వీరస్వామి ,బత్తిని మహేష్ ,మాసంపెల్లి అఖిల్ ,జిల్లా మునీందర్ ,మాలోతు మోహన్ తదితరులు పాల్గొన్నారు .

అక్రమ మట్టి తవ్వకాలపై రైతుల ఆందోళన

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

ప్రజాపక్షం/గూడూరు; గూడూరు మండలంలోని కొత్తకుంట చెరువులో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవాలని కోరుతూ ఆయకట్టు రైతులు శనివారం ఆందోళన చేపట్టారు.ఎంపిడిఒ కార్యాలయం నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన రైతులు అనంతరం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.చెరువులో జెసిబిలతో భారీ స్థాయిలో మట్టి తవ్వకాలు జరుతూ ఆమట్టిని సమీపంలోని విద్యా సంస్థలకు విక్రయిస్తున్నారని రైతులు ఆరోపించారు. ఈ విషయంపై గత ఏప్రిల్ 27 న తహసీల్దార్ నాగభవన్‌కు వినతిపత్రం అందజేసి చర్యలు తీసుకోవాలని కోరినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ మట్టి తవ్వకాలపై ప్రశ్నించిన రైతులపై దాడులకు పాల్పడిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గూడూరు మండలంలోని చెరువులు ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేసి బాద్యులపై 1/70 చట్టం కింద కేసులు నమోదు చేయాలని కోరారు.కొంత మంది అధికారులు సంబంధిత శాఖల సిబ్బంది అక్రమ తవ్వకాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపించారు.వెంటనే చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ ఐటిడిఎ పిఒ కార్యాలయాల ఎదుట భారీ స్థాయిలో ధర్నా చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తకుంట ఆయకట్టు రైతులు మండలంలోని పలు గ్రామాల రైతులు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఒకే కాన్పులో ‘ముగ్గురు’ మగ శిశువులు!

ప్రజాపక్షం/జనగామ: జనగామ పట్టణంలోని లోటస్ హాస్పటల్‌లో ఓ అరుదైన ప్రసవం జరిగింది. ఒకే కాన్పులో ముగ్గురు మగ శిశువులకు ఓ తల్లి జన్మనివ్వగా వైద్య పరీక్షలు నిర్వహించి తనదైన శైలిలో ఆపరేషన్ చేసి ఆ మగ్గురు శిశువులతో పాటు తల్లి ఆరోగ్యంగా ఉండేలా చేసింది వైద్యురాలు. తొమ్మిది మాసాలు మగ్గురిని తన కడుపులో మోసిన ఆ తల్లి ధైర్యం ఒకటైతే ఆ ముగ్గురి శిశువులు ఆరోగ్యంగా ఉండడంతో పాటు ఏ ఒక్కరికి ప్రమాదం జరగకుండా వైద్య సేవలు అందించిన ఆ వైద్యురాలు ఇద్దరికీ హాట్సాఫ్‌చెప్పాల్సిందే. పూర్తి వివరాల్ని పరిశీలిస్తే భువనగిరి జిల్లా రాజపేట మండలం బొందుగుల గ్రామానికి చెందిన మార్ల మౌనిక గర్భిణిగా జనగామలోని లోటస్‌హాస్పిటల్ ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ స్వప్న వద్ద వైద్య పరీక్షలు చేయించుకుంది. ఈ నెల 21న కడుపునొప్పితో బాధపడుతుండడంతో డాక్టర్ స్వప్న తన సిబ్బందితో కలిసి ఆపరేషన్ చేశారు. మౌనిక ముగ్గురు మగ శిశువులకు జన్మనివ్వగా చిల్డ్రన్ స్పెషలిస్టు డాక్టర్ డి లింగమూర్తి చిన్నారులకు వైద్య సేవలు అందించారు. అరుదైన సంఘటన కావడంతో జనగామలో చర్చనీయాంశంగా మారింది. ఆపరేషన్ చేసిన ప్రసూతి వైద్యురాలు డాక్టర్ స్వప్న, బాల వైద్య నిపుణుడు డాక్టర్ లింగమూర్తిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

బిటి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



పజాపక్షం/హసన్‌పర్తి: మండలం పరిధిలోని పెంబర్తి గ్రామం నుండి అంబాల గ్రామం వరకు రూ.1 కోటి 50 లక్షల నిధులతో చేపట్టనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నాణ్యమైన రహదారుల నిర్మాణం ఎంతో అవసరమని అన్నారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,గ్రామాల మధ్య మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు ఆర్థిక కార్యకలాపాలు కూడా వేగవంతం అవుతాయని తెలిపారు.పెంబర్తి నుండి అంబాల వరకు నిర్మించనున్న ఈ బిటి రోడ్డు వల్ల రెండు గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు మరియు అత్యవసర సేవల వినియోగదారులకు ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపడుతోందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు.ప్రజల సంక్షేమం, గ్రామాల సమగ్రాభివృద్ధే తన ధ్యేయమని పేర్కొన్న ఎమ్మెల్యే, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డిస్థానిక సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్, మాజీ సర్పంచ్ జోరిక పులక్కా తో పాటు మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మక్కల కొనుగోలు నిలిపివేతపై రైతుల ఆగ్రహం

20 రోజులుగా పట్టించుకోని నిర్వాహకులు

ప్రజాపక్షం/తాడ్వాయి: తాడ్వాయి మండలంలోని బీరెల్లి గ్రామంలో 20 రోజులుగా మక్కల కొనుగోలు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రింబవళ్లు కష్టపడి, చెమటోడ్చి పండించిన మక్కలను అమ్ముకుందామని వస్తే సహకార సొసైటీ కేంద్రం అధికారుల నిర్లక్ష్యం వలన రైతులు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. గత 20 రోజులుగా కొనుగోలు చేస్తామని నమ్మిస్తూ రేపు మాపు అంటూ కాలయాపన చేసిన నిర్వాహ కులు తీరా గడువు ముగస్తుందనగా చేతులెత్తేయడంపై రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. 20 రోజుల నిరీక్షణ చేసిన చివరికి ఒక్క గింజ కూడా కొన్న పాపాన పోలేదు. ఈ రోజు కొంటాం, రేపు కొంటాం కాలయాపన చేశారన్నారు. ఇంతకాలం లారీల కొరత ఉందంటూ సాకులు చెప్పిన సహకార సొసైటీ కేంద్ర నిర్వాహకులు ఇప్పుడు మరింత బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారు. రవాణా సౌకర్యం కల్పించాల్సిన కనీస బాధ్యతను కూడా విస్మరించి, రైతులను లారీల కోసం తిరగమనడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇరవై రోజులుగా ఇక్కడే పడివున్నాం. లారీలు కూడా మేమే తెచ్చుకోవాలంటే అసలు ఈ కొనుగోలు కేంద్రం ఎందుకు ? రేపటి లోగా మా మక్కలన్నింటినీ మద్దతు ధరకు కొనుగోలు చేయకపోతే సహకార సొసైటీ కేంద్రం ముందు పెద్దయెత్తున రాస్తారోకో చేస్తామన్నారు. రైతులకు నష్టం జరిగితే పూర్తి బాధ్యత సొసైటీ నిర్వాహకులు వహించాలన్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి. ఈ కేంద్రంలో తక్షణమే మక్కల కొనుగోళ్లు జరిపించి, బాధ్యులైన సొసైటీ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

రైతులను మోసగిస్తున్న కేంద్రం

ప్రజాపక్షం/తొర్రూరు: కేంద్ర ప్ర భుత్వం రైతులను 12ఏళ్లుగా మోసం చేస్తుందని ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని కేంద్ర ప్రభుత్వ ఎంఎస్‌పి ఆదేశాల ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ఎంఎస్‌పీతో ఇరవై పంటలపై రైతులకు మూడు లక్షల రూపాయలు నష్టం జరుగుతుందని అన్నారు. కొనుగోలు వ్యవస్థ లేక వాస్తవ నష్టం మరింత అధికమవుతుందని అన్నారు. వ్యాపారులు, మధ్యవర్తులు రైతులను మరింతగా దోపిడి చేస్తున్నారని, ధరలు అధికమవుతున్నాయని అన్నారు. ఎరువుల కొరత ఇప్పటికే ప్రారంభమైందని, నిల్వదారులు బ్లాక్ మార్కెట్ ద్వారా భారీ లాభాలు పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఇలాంటి విధానాలను మానుకోకపోతే రైతుల పక్షాన దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి

నిర్ణీత గడువులోపు పూర్తి

ప్రజాపక్షం/జనగామ: ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వయిస్తూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో అదనపు కలెక్టర్ బెన్షాలోంతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ధాన్యం సరఫరాకు కావల్సిన మేరకు డాక్టర్లు, లారీలు సమకూర్చాలని, ధాన్యం రవాణా, కొనుగోళ్ల నిర్వాహణను ప్రణాళికబద్ధంగా నిర్వయించాలన్నారు. హమాలీలు అందుబాటులో ఉంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు ఆలస్యం కాకుండా వేగంతా అన్‌లోడ్ చేయాలన్నారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ భాస్కర్, డిఎంఒ రామకృష్ణ, అదనపు డిఆర్‌డిఒ నూరుద్దీన్, పౌరసరఫరాల సంస్థ డిఎం హతిరామ్, జిల్లా మార్కెటింగ్ అధికారి రామకృష్ణ, డిసిఎస్‌ఒ సురేష్‌రెడ్డి, రవాణాశాఖ అధికారి శ్రీనివాస్‌గౌడ్,వ్యవసాయ శాఖ అధికారి అంబికాసోని పాల్గొన్నారు.

పటేల్‌గూడెంలో ధాన్యం కొనుగోళ్ల పరిశీలన

జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం పటేల్‌గూడెం గ్రామంలో శనివారం ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రికార్డుల నిర్వాహణ తదితర అంశాలను ఆరాతీశారు. ధాన్యాన్ని తూకం వేయడాన్ని పరిశీలించి 41 కిలోల కంటే ఎక్కువ కాంటా వేయవద్దని హెచ్చరించారు. వర్షాకాలం ప్రారంభం అయి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి వెంటనే మిల్లులకు ధాన్యాన్ని తరలించాలన్నారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దని ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేస్తామన్నారు. హమాలీలు, వాహనాలు అందుబాటులో ఉంచుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు.

పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలి

పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వయించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వాహణపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5 నుండి 12వ తేదీ వరు పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయన్నారు. ఉదయం 9.30 గంటల నుండది మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. 151 మంది విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయనున్నారన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పారిశుధ్య నిర్వాహణ, తాగునీరు, మూత్రశాలల సౌకర్యం వంటివి కల్పించాన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండే విధంగా చూడాలన్నారు. ప్రశ్న పత్రాలు, ఒఎంఆర్ షీట్ నిర్వాహణను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఈ సమీక్షలో ఎసిపి భీమ్‌శర్మ,ఎసిజిఈ సత్యనారాయణ, జిసిడిఒ గౌసియా బేగం, డిఎంహెచ్ఒ మల్లికార్జున్‌రావు, ఎన్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

“హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా ‘కలర్ ఫొటో’, ‘బేబి’ వంటి మూవీస్ ప్రేక్షకులకు అందించిన మేకర్స్ ఎస్ కెఎన్, సాయి రాజేశ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా ‘చెన్నై లవ్ స్టోరీ’. ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు.”

రీల్

జూలై 31న వస్తున్న ‘సిగ్మా’

లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ నిర్మిస్తున్న ‘సిగ్మా’ చిత్రం ప్రపంచవ్యాప్తంగా జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో సందీప్ కిషన్ హీరోగా నటిస్తున్నారు. టీజర్ ఇప్పటికే 20 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి సినిమాపై అంచనాలను పెంచింది.లైకా ప్రొడక్షన్స్ హెడ్ జి.కె.ఎం తమిళ్ కుమరన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలై 31న ‘సిగ్మా’ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం ఆనందంగా ఉంది. ప్రేక్షకులకు ఇది ఒక కొత్త సినీ అనుభూతిని అందిస్తుందని నమ్ముతున్నాం. దర్శకుడిగా తొలి చిత్రానికే జేసన్ సంజయ్ మంచి స్పష్టత, అంకితభావం, నమ్మకంతో పనిచేశారు. ఈ విజన్‌ను సాకారం చేయడానికి నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ ఎంతో కష్టపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు ‘సిగ్మా’ను తీసుకురావడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అన్నారు.దర్శకుడు జేసన్ సంజయ్ మాట్లాడుతూ సిగ్మా నా జీవితంలో ఎంతో ప్రత్యేకమైన ప్రయాణం. నా విజన్‌ను నమ్మి, ప్రతి దశలోనూ అండగా నిలిచిన లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ చిత్రానికి పనిచేసిన ప్రతి నటుడు, సాంకేతిక నిపుణుడు ఎంతో నిబద్ధతతో పని చేశారు. వారందరికీ నా ధన్యవాదాలు. జూలై 31న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ఎంతో ఆసక్తిగా ఉన్నాం. త్వరలో మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్స్‌ను పంచుకోబోతున్నాం అన్నారు.ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే రాజు సుందరం, సంపత్ రాజ్, శివ్ పండిట్, అంబు దాసన్, యోగ్ జాపీ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.ఈ చిత్రానికి ఎస్. థమన్ సంగీతం అందిస్తుండగా, కృష్ణన్ వసంత్ సినిమాటోగ్రఫీ, ప్రవీణ్ కేఎల్ ఎడిటింగ్ నిర్వహిస్తున్నారు. హరిహరసుతన్ వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్‌గా వ్యవహరిస్తున్నారు. చిత్ర ఆడియో హక్కులను సరేగమా సొంతం చేసుకోగా, డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. త్వరలో ఆడియో లాంచ్, ట్రైలర్ లాంచ్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించనున్నారు.

‘హేయ్ రే’ పాటను ఆవిష్కరించిన నాని

డైరెక్టర్ వెంకీ కుడుముల తన సొంత నిర్మాణ సంస్థ వాట్ నెక్స్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న తొలి చిత్రం ‘ఇట్లు అర్జున’. అనీష్ హీరోగా పరిచయం అవుతుండగా, మహేష్ ఉప్పల దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. అనస్వర రాజన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌తోనే మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలోని హాయ్ రే అనే పాటను హీరో నాని ఆవిష్కరించారు. థమన్ ఈ పాటను స్ట్రాంగ్ బీట్స్‌తో రిథమ్ నంబర్‌గా కంపోజ్ చేశారు. ట్రెండీ రిథమ్స్‌తో పాటు క్లాసికల్ టచ్, బ్రైట్ ఇన్‌స్ట్రుమెంటేషన్ పాటకు మోడ్రన్ ఫీల్ తీసుకొచ్చాయి.అనిరుధ్ రవిచందర్ తన ఎనర్జిటిక్ వోకల్స్‌తో పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంజన ఆలపించిన కర్ణాటిక్ టచ్ నోట్స్, హర్ష వర్ధన్ ర్యాప్ సెగ్మెంట్ పాటకు కొత్త లేయర్స్‌ను జోడించాయి. కళ్యాణ్ చక్రవర్తి రాసిన సాహిత్యం సింపుల్‌గా, హార్ట్‌ఫుల్‌గా ఉండి హీరోయిన్‌ను దూరం నుంచి ప్రేమించే హీరో భావాలను అందంగా వ్యక్తపరిచింది.

‘రోమాంచకం’ టైటిల్ పోస్టర్ రిలీజ్

అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ వంటి పాన్ ఇండియా సినిమాలు రూపొందించిన డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ పై తన సోదరుడు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన ప్రతి చిత్రాన్ని నిర్మిస్తున్నారు ప్యాషనేట్ ప్రొడ్యూసర్ ప్రణయ్ రెడ్డి వంగా. తాజాగా ‘రోమాంచకం’ సినిమాను నిర్మిస్తున్నారు. సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ ద్వారా నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రూపొందిస్తున్నారు.‘రోమాంచకం’ సినిమా టైటిల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ మనసుకు హత్తుకునే ఫీల్‌తో యూత్ ఫుల్ వైబ్స్ తో ఆకట్టుకుంటోంది. ఈ సినిమా లవ్, ఫన్, బ్యూటిఫుల్ ఎమోషన్స్ ఉన్న ఒక ఫ్రెష్ ఎంటర్‌టైనర్ అనే ఇంప్రెషన్ టైటిల్ పోస్టర్‌తో కలుగుతోంది. ఈ చిత్రానికి పెట్టిన ప్రేమ, హాస్యం, ఉత్కంఠ అనే ట్యాగ్ లైన్ ఆసక్తి కలిగిస్తోంది. ఈ సరికొత్త కథకు సుమంత్ ప్రభాస్, అనంతిక జంట మరింత ఫ్రెష్‌నెస్ తీసుకొస్తున్నారు. ఎంతోమంది యంగ్ టాలెంటెడ్ టెక్నీషియన్స్ వర్క్ చేస్తున్న ‘రోమాంచకం’ సినిమా ఒక ఇంట్రెస్టింగ్ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. త్వరలో ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్‌డేట్స్ మేకర్స్ వెల్లడించనున్నారు. ఈ చిత్రానికి డిఒపి పవన్ పప్పుల, మ్యూజిక్ వాసుకి వైభవ్.

క్రైమ్ థ్రిల్లర్‌గా ‘హిట్ అండ్ రన్’

సంజయ్ రావ్, నటాషా సింగ్ ప్రధాన పాత్రల్లో త్వరలో రానున్న చిత్రం ‘హిట్ అండ్ రన్’. శ్రీ ఉరుకుంద ఈరణ్ణ స్వామి సమర్పణలో సతీష్ రెడ్డి అల్లం ఎంటర్‌టైన్‌మెంట్, శ్రీలక్ష్మీ నరసింహస్వామి క్రియేషన్స్ బ్యానర్‌ల మీద సతీష్ రెడ్డి అల్లం, కె. శేఖర్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి సాయి కృష్ణ సాగర్ దర్శకత్వం వహిస్తున్నారు.ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్‌ను ఫినిష్ చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ‘హిట్ అండ్ రన్’ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. త్వరలోనే ‘హిట్ అండ రన్’ టీజర్‌ను విడుదల చేయబోతోన్నారు. ఈ సినిమాకి ప్రిన్స్ హెన్రీ సంగీతాన్ని అందిస్తున్నారు. డి. వెంకట్ ప్రభు ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. సంజయ్ రావ్, నటాషా సింగ్, కిరీటి, మురళీధర్ గౌడ్ లిరీషా కునపరెడ్డి, రవి ప్రకాష్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా మెన్ : విజయ్ భాస్కర్ సద్దాల, ఎల్ గంగాధర్.

‘చెన్నై లవ్ స్టోరీ’ పాటలకు విశేష ఆదరణ

హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా ‘కలర్ ఫొటో’, ‘బేబి’ వంటి మూవీస్ ప్రేక్షకులకు అందించిన మేకర్స్ ఎస్ కెఎన్, సాయి రాజేశ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా ‘చెన్నై లవ్ స్టోరీ’. ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. మణిశర్మ ‘చెన్నై లవ్ స్టోరీ’ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన సాంగ్స్ మ్యూజిక్ లవర్స్ ఆదరణతో ఛాట్ బస్టర్స్‌గా మారుతున్నాయి. ఫస్ట్ సింగిల్ ‘తొలి ప్రేమం తోపు కాదే..’ ఇప్పటికే హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకోగా, రీసెంట్‌గా రిలీజ్ చేసిన సెకండ్ సింగిల్ ‘వదలనే..’ పాట కూడా సక్సెస్ అయ్యింది. ఇలా రిలీజ్ చేసిన ప్రతి పాట ప్రేక్షకుల ఆదరణ పొందుతూ ‘చెన్నై లవ్ స్టోరీ’ సినిమా మ్యూజికల్‌గా బ్లాక్ బస్టర్ జర్నీ చేస్తోంది. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. జూలైలో ఈ చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు.ఈచిత్రానికి ఆర్ట్ భాస్కర్ ముదావత్, ఎడిటర్ సంతోష్ నాయుడు, డిఒపి విశ్వాస్ డేనియల్, లిరిక్స్ అనంత్ శ్రీరామ్, మ్యూజిక్ డైరెక్టర్ మణిశర్మ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ విశాల దాట్ల, లైన్ ప్రొడ్యూసర్ శ్యామ్ ప్రసాద్ మేక, కో ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని.

జూన్ 21న ‘టిఎఫ్‌సిసి షార్ట్ ఫిలిం ఫెస్టివల్ 2026 అవార్డ్స్’

జూన్ 13 వరకు ఉచితంగా ఎంట్రీలు
చైర్మన్ డా. ప్రతాని రామకృష్ణ గౌడ్

చిత్ర పరిశ్రమలో కొత్త ప్రతిభను ప్రోత్సహించేందుకు తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టిఎఫ్‌సిసి) ముందుకొచ్చింది. తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ‘టిఎఫ్‌సిసి షార్ట్ ఫిలిం ఫెస్టివల్ అవార్డ్స్ – 2026’ ను టిఎఫ్‌సిసి ఛైర్మన్ డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ ప్రకటించారు. ఈ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదు. 5 నిమిషాల నుంచి 25 నిమిషాల నిడివి గల షార్ట్ ఫిలింలను ఔత్సాహిక దర్శకులు, నటీనటులు, సాంకేతిక నిపుణులు పంపవచ్చు. ఎంట్రీలను జూన్ 13వ తేదీ వరకు స్వీకరిస్తారు. జ్యూరీ ఎంపిక చేసిన విజేతలకు జూన్ 21న హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో అవార్డులు ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో తెలంగాణ ఫిలిం ఛాంబర్ చైర్మన్ డా. పతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్నామని, ఇకపై ప్రతి ఏడాది దీన్ని నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం సినీ పరిశ్రమలో గుర్తింపు పొందిన పలువురు హీరోలు, దర్శకులు షార్ట్ ఫిలిమ్‌ల నుంచే తమ ప్రయాణాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ ఫెస్టివల్‌లో ఉత్తమ కథ , ఉత్తమ దర్శకుడు , ఉత్తమ నటుడు , ఉత్తమ నటి , ఉత్తమ సహాయ నటుడు, ఉత్తమ స్క్రీన్‌ప్లే, ఉత్తమ సినిమాటోగ్రాఫర్, ఉత్తమ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, ఉత్తమ సహాయ నటి, ఉత్తమ నిర్మాత, జ్యూరీ అవార్డు లతో పాటు ఉత్తమ జర్నలిస్ట్ (ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా),ఉత్తమ ఫోటో జర్నలిస్ట్, ఉత్తమ కెమెరామెన్ తదితర దాదాపు 20 విభాగాల్లో అవార్డులు అందజేస్తామని తెలిపారు. ఎలాంటి ఎంట్రీ ఫీజు లేకుండా ఫెస్టివల్ నిర్వహించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. టిఎఫ్‌సిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్స్రాఖాన్ మాట్లాడుతూ, షార్ట్ ఫిలిం ఫెస్టివల్ ద్వారా ఎంతోమందికి తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం లభిస్తోందని చెప్పారు. ఇప్పటికే ఎంట్రీలు రావడం ప్రారంభమైందని, జూన్ 13లోపు తమ చిత్రాలను పంపాలని కోరారు.ఈ ప్రెస్ మీట్‌లో టిఎఫ్‌సిసి వైస్ ఛైర్మన్ అల్లా భక్షు, టిఎఫ్‌సిసి కోఆర్డినేషన్ కమిటీ సెక్రటరీ ప్రకాశ్ గౌడ్ పాల్గొన్నారు.

గోధుమల సేకరణ గడువును పొడిగించాలని

రోడ్డెక్కిన రైతులు

రైల్వే ట్రాక్‌పై బైఠాయింపు, రాకపోకలకు అంతరాయం
గోధుమల సేకరణ లక్ష్యాన్ని పెంచాలని డిమాండ్

జైపూర్ : రాజస్థాన్‌లో జైపూర్‌లో రైతులు రోడ్డెక్కారు. గోధుమల సేకరణ గడువును పొడిగించాలని, సేకరణ లక్ష్యాన్ని పెంచాలని డిమాండ్ చేస్తూ వంద లాది మంది రైతులు శనివారం హనుమాన్‌గఢ్ జిల్లాలోని పిలిబంగా పట్టణంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు రైల్వే ట్రాక్‌ను కొద్దిసేపు దిగ్బంధించారని అధికారులు తెలిపారు. నిరసనకారులు బికనీర్–హనుమాన్‌గఢ్ రైలు పట్టాలపై దాదాపు గంటసేపు బైఠాయించి రాకపోకలకు అంతరాయం కలిగించారని, అయితే ట్రాక్‌ను ఖాళీ చేసి నిరసన ప్రదేశానికి తిరిగి వెళ్లాలని అధికా రులు వారిని ఒప్పించారని వారు చెప్పారు. ఉదయం సమావేశమైన రైతులు, తమ నాయకుల విజ్ఞప్తి మేరకు రోడ్డు దాటి సుమారు 50 మీటర్ల దూరంలో ఉన్న రైల్వే ట్రాక్ వద్దకు చేరుకుని, అక్కడ బైఠాయింపు చేపట్టారు. గోధుమల సేకరణ గడువును పొడిగించాలని, సేకరణ లక్ష్యాన్ని పెంచాలని డిమాండ్ చేస్తూ రైతులు గత రెండు రోజులుగా ఎస్‌డిఎం కార్యాలయం వెలుపల నిరసన తెలుపుతున్నారు. అధికారులతో చర్చలు కొనసాగుతున్నాయని, అయితే కొను గోలు తేదీల పొడిగింపు, లక్ష్యాల సవరణకు సంబంధించిన నిర్ణయాలు ప్రభుత్వ స్థాయిలో మాత్రమే తీసుకోగలమని రైతు నాయకుడు రఘువీర్ వర్మ అన్నారు. స్థానిక అధికారులు కేవలం హామీలు మాత్రమే ఇస్తున్నారు, కానీ రైతులకు తక్షణ నిర్ణయం కావాలని ఆయన అన్నారు. పంట మొత్తం కొనుగోలు జరిగేలా చూడటానికి, కొనుగోలు కాలాన్ని జూన్ 30 వరకు పొడిగించాలని రైతు సంఘాలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. గోనె సంచుల కొరత, గోధుమల తరలింపులో జాప్యం, కొనుగోలు కేంద్రాల్లో స్లాట్ బుకింగ్‌లో సమస్యలు వంటి అంశాలు పరిస్థితిని మరింత దిగజార్చాయని నిరసనకారులు పేర్కొన్నారు.

కిశోర బాలికల సాధికారతే సమాజాభివృద్ధికి పునాది

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

ప్రజాపక్షం/రంగారెడ్డి: కిశోర బాలికల సాధికారతే సమాజాభివృద్ధికి పునాది విద్య, ఆరోగ్యం,సంస్కారం జీవితాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతాయని రాష్ట్ర పంచాయతీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క)అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగ ంగా మహిళా వారోత్సవాల సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బాలల మాక్ పార్లమెంట్ స్నేహ కౌమార బాలికలతో బాలల హక్కుల సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా అమ్మ మాఅంగన్వాడీ బాటా కార్యక్రమంలో అంగన్వాడీ పిల్లలకు యునిఫామ్ లు విధ్యారాంబ సర్టిఫికేట్ లను మంత్రి చిన్నారులకు అందజేశారు. మహిళా వారోత్సవాల సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బాలల మాక్ పార్లమెంట్ స్నేహ కౌమార బాలికలతో బాలల హక్కుల సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మంత్రి మాట్లాడుతూ కిశోర బాలికల సాధికారత,విద్యా ప్రగతి,వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల పెంపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల బాలికలను చిన్న వయస్సు నుంచే గుర్తించి వారికి సరైన దిశానిర్దేశం చేయడం ద్వారా భవిష్యత్తులో వారు ఎమ్మెల్యేలు, ఎంపి లు, కలెక్టర్లు, ఎస్‌పి లు వంటి ఉన్నత స్థానాలను అధిరోహించే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. విద్య జీవితాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధమని నెల్సన్ మండేలా చెప్పిన మాటలను గుర్తు చేస్తూ,బాలికలు విద్యతో పాటు సంస్కారం,క్రమశిక్షణ,పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు.

కలెక్టర్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘా లు గత రెండు దశాబ్దాలుగా గ్రామీణాభివృద్ధి ,ఆర్థిక స్వావలంబనలో విశేష సేవలందిస్తున్నాయని తెలిపారు.స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు బ్యాంకు రుణాలు పొంది వివి ధ జీవనోపాధి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. సమాజంలో పెరుగుతున్న సోషల్ మీడియా ప్రభావం,మారుతున్న జీవనశైలుల నేపథ్యంలో కిశోర బాలికలకు సరైన మార్గనిర్దేశం అవసరమని,స్నేహ గ్రూపులు మంచి పౌరులుగా ఎదగడానికి వేదికగా నిలుస్తాయని చెప్పారు. స్నేహ గ్రూపుల ద్వారా మంచి అలవాట్లు, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలని, రంగారెడ్డి జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపే విధంగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య,మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్,సెర్ప్ సిఇఒ దివ్యదేవరాజన్,మహిళా సంక్షే మ శాఖ డైరెక్టర్ శృతి ఓజా,జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి,విమెన్ కమిషన్ మెం బర్ సదాలక్ష్మి,డిఆర్‌డిఎ పిడి ఎల్ శ్రీలత,జెడ్‌పి సిఇఒ కృష్ణారెడ్డి, డిపిఓ వి సురేశ్ మోహన్, అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ అనిత, తదితరులు పాల్గొన్నారు.

ఇ–వేలంతో రూ.202 కోట్ల అదనపు ఆదాయం...

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన కొత్త ఈవేలం విధానం మొక్కజొన్న విక్రయంలో భారీ లాభాలను తెచ్చిపెట్టింది. సరళమైన నిబంధనలు, దేశవ్యాప్తంగా బిడ్డర్ల భాగస్వామ్యంతో నిర్వహించిన తాజా ఈవేలంలో రాష్ట్ర ప్రభుత్వానికి గతంతో పోలిస్తే రూ.202.56 కోట్ల అదనపు విలువ లభించినట్లు వ్యవసాయ శాఖ వెల్లడించింది. వానాకాలం 202526 సీజన్‌లో తెలంగాణ మార్క్‌ఫెడ్ ద్వారా 78,916 మంది రైతుల నుంచి కొనుగోలు చేసిన 3,80,187 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న విక్రయానికి ప్రభుత్వం వినూత్న ఈవేలం విధానాన్ని అమలు చేసింది. గతంలో గోదాం వారీగా ఈవేలం, అనంతరం టూ బిడ్ సిస్టమ్ ద్వారా ఈటెండర్లు నిర్వహించే విధానం అమల్లో ఉండేది. అయితే ఏప్రిల్‌లో నిర్వహించిన టెండర్లలో మెట్రిక్ టన్నుకు రూ.14,010 నుంచి రూ.14,355 మాత్రమే ధర లభించింది.
దీంతో సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాల మేరకు పాత టెండర్‌ను రద్దు చేసి, రాష్ట్రంలోని గోదాములను భౌగోళిక ప్రాతిపదికన 25 లాట్లుగా విభజించి, నిబంధనలను సరళీకరించి కొత్త ఈవేలం నిర్వహించారు. ఈ నెల 29న జరిగిన తాజా ఈవేలంలో మెట్రిక్ టన్నుకు సగటున రూ.19,337 ధర లభించింది. ఇది గత టెండర్‌తో పోలిస్తే టన్నుకు రూ.5,327 అధికం. గత టెండర్‌ను కొనసాగించి ఉంటే మొత్తం నిల్వలకు రూ.532.64 కోట్ల విలువ మాత్రమే వచ్చేదని, తాజా ఈవేలం ద్వారా రూ.735.20 కోట్ల ఆదాయం సమకూరనుండటంతో ప్రభుత్వానికి అదనంగా రూ.202.56 కోట్ల లాభం దక్కిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా బిడ్డర్ల మధ్య పోటీ పెరగేలా తీసుకున్న నిర్ణయాల వల్లే రైతుల పంటకు మెరుగైన ధర లభించింది. ప్రజాధనాన్ని పరిరక్షిస్తూ ప్రభుత్వానికి గరిష్ట ఆదాయం తీసుకురావడం మా ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు.

అడుగంటుతున్నాయ్

(మొదటి పేజీ తరువాయి)

12.39 మీటర్ల కు వాటర్ లెవల్స్ పడిపోయాయి. పర్వతగిరి మండలం అన్నారంలో 12.02 మీటర్లు, పర్వతగిరిలో 10.84 మీటర్లు, సంగెం మండలం లోహితలో 9.32 మీటర్లు లోతులోకి పడిపో యాయి. హనుమకొండ జిల్లాలో సగటున 6.17మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉండగా, ఈ ఏడాది ఫిబ్రవరితో(4.41 మీటర్లు) పోల్చితే 1.76మీటర్లు భూగర్భ జలాలు తగ్గాయి. హనుమకొండ జిల్లా నడికూడలో 11.60 మీటర్లు, భీమదేవరపల్లి మండలం జగన్నాథపూర్ లో 10.10 మీటర్లు, కొత్తపల్లిలో 9.40మీటర్లు, ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాలలో 7.93మీటర్లు, వేలేరు మండలం పీచరలో 8మీటర్లు లోతుకు భూగర్భ జలాలు పడిపోయాయి.

భూపాలపల్లి జిల్లాలో 12.38 మీటర్ల లోతులో..

భూపాలపల్లి జిల్లాలో గత నెల సగటున 12.38 మీటర్ల లోతు లో భూగర్భ జలాలు ఉండగా గతేడాది ఏప్రిల్ (11.52మీటర్లు)తో పోల్చితే 0.86మీటర్లు లోతుకు వెళ్లాయి. ములుగు జిల్లాలో గత నెల సగటున 9.60మీటర్లు ఉండగా గతేడాది ఏప్రిల్ 8.98మీటర్లు) తో పోల్చితే 0.62 మీటర్లు లోతుకు పడిపోయాయి. మహబూబాబాద్ జిల్లాలో గత నెల 6.83 మీటర్లు ఉండగా గతేడాది ఏప్రిల్ లో 7.10మీటర్లు ఉన్నాయి. జనగాం జిల్లాలో గత నెల 7.37 మీటర్లు ఉండగా గతేడాది ఏప్రిల్ లో 10.21మీటర్లు ఉన్నాయి. ఈ నెల లో మరింత లోతుకు పడిపోయే అవకాశముండటం గమనార్హం.

వ్యవసాయ అవసరాలు..

యాసంగి వ్యవసాయ అవసరాలు, దినసరి వినియోగం కారణంగా భూగర్భ జలాలు లోతుకు వెళుతున్నాయి. మండే ఎండలు కారణంగా కూడా భూగర్భ జలాలు అడగంటుతున్నట్లు భూగర్భ జల శాఖ నిపుణులు చెబుతున్నారు. కాగా ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ లో నమోదైన గణాంకాలు ప్రమాదకర స్థితి ఏమీ కాదని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని వర్షం నీటిని ఒడిసిపట్టే ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు.

కర్నాటక సిఎల్‌పి నేతగా డికె

(మొదటి పేజీ తరువాయి)

సిఎల్‌పి సమావేశానికి ముందే డికె ఆయనతో భేటీ అయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

మంత్రివర్గంలో సిద్ధరామయ్య కొడుకు?

శివకుమార్ సిఎం అయ్యాక, కొత్త మంత్రి వర్గంలో సిద్ధరామయ్య కుమారుడికి చోటు దక్కే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఎందకంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన అనంతరం ఢిల్లీ వెళ్లిన సిద్ధరామయ్య, కొత్త క్యాబినెట్‌లో తన తరఫున మంత్రుల జాబితాను పార్టీ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ పరిశీలన కోసం అందించారు. అందులోనూ తన కుమారుడు, ఎమ్మెల్సీ డాక్టర్ యతీంద్రకు ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు, కీలక శాఖలు కేటాయించాలని ప్రత్యేకంగా కోరినట్లు తెలుస్తోంది.

భారీ ఉగ్రకుట్ర భగ్నం

(మొదటి పేజీ తరువాయి)

(మాడ్యూల్)ను చాలా కాలంగా అత్యంత పకడ్బందీగా పెంచి పోషించింది. కాగా ఈ నెట్‌వర్క్‌లో భాగమైన ముష్కరుల్లో నేపాల్‌కు చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. ప్రాథమిక దర్యాప్తులో అరెస్టు అయిన ఉగ్రవాదులకు పాకిస్థాన్ మద్దతున్న హ్యాండర్లతో, అలాగే ముంబయి అండర్‌వరల్డ్ డాన్‌గా పేరొందిన దావూద్ ఇబ్రహీంతో సంబంధాలు ఉన్నట్లు తేలింది. ఢిల్లీలోని అత్యంత కీలకమైన భద్రతా స్థావరాలు, రక్షణ సిబ్బంది, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని దాడి చేయాలని వీరికి నిర్దేశించినట్లు తెలిసింది. అయితే నిఘా వర్గాలు ఇచ్చిన సమాచారంతో ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ పకడ్బందీగా ఆపరేషన్ నిర్వహించి ఉగ్రవాదుల మాడ్యూల్ నుంచి అత్యాధునిక ఆయుధాలు, పేలుడు పదార్థాలు, తుపాకులు, హ్యాండ గ్రెనేడ్లను స్వాధీనం చేసుకుంది. దేశ రాజధానికి ఉన్న తక్షణ ముప్పును విజయవంతంగా నివారించగలిగింది. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ ఈ ఉగ్రముఠాకు నిధులు (ఫండింగ్ ఛానల్స్) ఎలా వస్తున్నాయ్? వాళ్ల రిక్రూట్‌మెంట్ పద్ధతులు, వాళ్లకు అందిన రవాణాసహాయక నెట్‌వర్క్‌పై దర్యాప్తు ప్రారంభించింది. అంతేకాదు ఈ ఉగ్రకుట్రలో పాల్గొన్న హ్యాండ్లర్లు ఎవరు? స్థానికుల సహకారం ఏమైనా ఉందా? అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు.

దావూతద్ అనుచరుడి అరెస్టు

ఇదిలా ఉండగా, సరిగ్గా నెల రోజుల క్రితం పరారీలో ఉన్న అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం ప్రధాన అనుచరుడు మహ్మద్ సలీం దోలాను తుర్కియే నుంచి భారతదేశానికి తీసుకురావడం జరిగింది. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఈ విధంగా డికంపెనీ నెట్‌వర్క్‌పై ఒక పెద్ద విజయాన్ని సాధించింది.

ట్రంప్ ఊగిసలాట

(మొదటి పేజీ తరువాయి)

నాలుగోవంతు డబ్బుమార్పిడి జరగదని ట్రంప్ చెప్పారు. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ మరోచోట మాట్లాడుతూ, అమెరికా–ఇరాన్ ఒక ఒప్పందానికి చేరువలో ఉన్నాయిగానీ ఒప్పందం కుదరలేదన్నారు. ఒప్పందం కుదరకపోతే మళ్ళీ ఇరాన్‌పై దాడులకు సిద్ధంగా ఉన్నామని అమెరికా సెంట్‌కామ్ అధిపతి అడ్మిరల్ బ్రాడ్ కూపర్ చెప్పగా, ఇరాన్‌పై దాడుల పునరుద్ధరణకు అవకాశం ఉందని అమెరికా యుద్ధమంత్రి(రక్షణమంత్రి)పెట్ హెగ్సెత్ చెప్పారు. మరోవైపు ఇరాన్ విదేశీ వ్యవహారాల అధికార ప్రతినిధి ఇస్మాయెల్ ఘాలిబాఫ్ ఎక్స్‌వేదికగా శనివారం ఒక ప్రకటన చేస్తూ, హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ ఓడరేవులపై అమెరికా దిగ్బంధనాన్ని తొలగించిన తర్వాతే జలసంధిని నౌకల రాకపోకలకు తెరుస్తామని స్పష్టం చేశారు. యుద్ధం ముగించడంపైనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరించామని, శుద్ధి చేసిన యురేనియం,అణ్వాయుధ అంశంపై చర్చలు జరగలేదని చెప్పారు. ఇరాన్ అణు కార్యక్రమం గురించి ఎంఓయు ముసాయిదాలో ఎలాంటి నిబంధనలనూ చేర్చలేదని చెప్పారు. ఇరాన్ అణు కార్యక్రమం పౌర ప్రయోజనాలను ఉద్దేశించినదే, దీనిపై చర్చలకు తావు లేదు, తమ అణు కార్యక్రమం శాంతియుత ప్రయోజనాలను ఉద్దేశించినదేగానీ, అణ్వాయుధాన్ని అభివృద్ధి చేయడం కోసమని అమెరికా చెబుతున్న మాటలన్నీ అబద్ధాలని ఘాలిబాఫ్ విమర్శించారు. ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు నిజాలు–అబద్ధాల సమ్మేళనం(సత్యాసత్యాల సమ్మేళనం) అని విమర్శించారని ఇరాన్ ఫార్స్ వార్తా సంస్థ విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పేర్కొంది. ఏ ఒప్పందంలోనైనా మరునాడు కూడా యుద్ధానికి సిద్ధంగా ఉన్నవారే నిజమైన యుద్ధవిజేతలు,నిజమైన కథానాయకులవుతారని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా మాటలపై తమకు ఎలాంటి విశ్వసనీయత లేదని, కేవలం ఆ దేశం అనుసరించే కార్యాచరణ మాత్రమే తమకు విశ్వాసం కలిగిస్తుందని చెప్పారు. ‘‘మేం సంభాషణల ద్వారా రాయితీలు సంపాదించుకోం, క్షిపణి దాడుల ద్వారా సంపాదించుకుంటాం’’ అన్నారు. అణు సమస్య ఇంకా అపరిష్కృతంగానే ఉందని పేర్కొన్నారు. అమెరికా నుండి నిత్యం పరస్పర విరుద్ధ ప్రకటనలు వస్తున్నాయని ఘాలిబాఫ్ విమర్శించారు. ఇరుపక్షాలు ఒక ఒప్పందానికి వచ్చాయని, 60 రోజుల కాల్పుల విరమణ అమలు చేస్తారని, ఇదే సమయంలో టెహ్రాన్ అణు కార్యక్రమంపై చర్చ జరుగుతుందని వైట్‌హౌస్ వర్గాలు మే 28వ తేదీన ధృవీకరించినట్లు ఆక్సియోస్ నివేదిక పేర్కొంది. కానీ అణు పదార్థంపై ఎలాంటి చర్చా జరగడంలేదని, ఎంఓయులో ఆ అంశం లేదని ఘాలిబాఫ్ చెప్పారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com